# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

సెప్టెంబర్ - 2014

సంపుటి- 40 సంచిక : 09



## సంపాదక వర్గం

సిహెచ్. రవి, ప్రధాన సంపాదకులు
ఎన్.నారాయణ
ఎం. సంయుక్త
కె.సురేష్‌కుమార్
జి.ఉషాదేవి
ఎన్.కుమార్ రాజా


## ఈ సంచికలో...


| | |
|---|---|
| విశ్వంలో విద్య | - 4 |
| విద్యావ్యవస్థ ప్రక్షాళన | - 5 |
| శిలను చెక్కిన ఉలి | - 6 |
| బోధనా వృత్తిపై తగ్గని మక్కువ | - 7 |
| అందరికీ విద్య - అందరి బాధ్యత | - 9 |
| విద్యారంగం - ఉపాధ్యాయుని పాత్ర | -11 |
| ఆదాయపు పన్ను - తెలుసుకోవలసిన విషయాలు | -12 |
| ప్రశ్నోత్తరాలు | -18 |
| విద్యాహక్కు చట్టం అమలు కోసం... | - 21 |
| ఉద్యమవార్తలు | - 22 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1000-00 |
| 5 సం॥ చందా | : | ₹ 550-00 |
| సం॥ చందా | : | ₹ 120-00 |
| విడిప్రతి | : | ₹ 10-00 |

SBI Online
A/c No. 30206957939



**ఐక్య ఉపాధ్యాయ**
గగన్‌మహల్ రోడ్ నం. 7
దోమల్‌గూడ, హైదరాబాద్-29
Ph.No. : 040-27636840
Fax. No. : 040-27650366
MobileNo. : 9490300573
Website : www.aputf.org.
E-mail : ikyopadhyaya@gmail.com


# పని సంస్కృతిని పెంపొందించుకుందాం

ఉపాధ్యాయ దినోత్సవం విభిన్నంగా జరగడం దేశ చరిత్రలో బహుశా ఇదే మొదటిసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉపాధ్యాయుడి పాత్ర పోషించారు. టెలీ కాన్ఫరెన్స్ ద్వారా నేరుగా దేశం నలుమూలల్లోని పాఠశాలల విద్యార్థులతో మాట్లాడారు. గురుపూజోత్సవం నాడు గురువులతో నిమిత్తం లేకుండా పిల్లలతో జరిపిన ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం మోడీగారి వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకోవటానికి, తనదైన రాజకీయ ముద్రను పసిపిల్లల మనస్సులలో నిక్షిప్తం చేయడానికి ఉపయో పడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. మోడీ ప్రసంగానికి దేశ వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఏర్పాట్లు చేయాలని కేంద్ర మానవ వనరుల శాఖ ఆదేశాలు జారీ చేయడంతోనే వివాదం రేగింది. ప్రతిపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు విరుచుకుపడడంతో నిర్బంధం కాదు స్వచ్ఛందమేనంటూ కేంద్రం గొంతు సవరించుకుంది. బీజేపీ పాలిత రాష్ట్రాలు కార్యక్రమం విజయవంతం చేయడానికి శతథా కృషి చేశాయి. ఏర్పాట్లలో తేడా వస్తే తీవ్రంగా పరిగణిస్తామంటూ ఢిల్లీ ప్రభుత్వం స్కూళ్లకు నోటీసులు ఇచ్చింది. నోయిడాలో ఓ స్కూల్ మరో అడుగు ముందుకువేసి మోడీ కార్యక్రమం మీద పరీక్షల్లో ప్రశ్నలుంటాయనీ మార్కులు తగ్గితే ఊరుకునేది లేదని నేతకు నచ్చిన చొరవ ప్రదర్శించింది.

గురువును దీపపు కాంతిగా అభివర్ణించారు ప్రధాని. ఈ యేడాది ఆ దీపపు కాంతిని ప్రధానితో ముఖాముఖి కార్యక్రమం కమ్మేసినట్లు కన్పించింది. మీడియా చర్చంతా మోడీ ఏం చెబుతారో, పిల్లలు ఏం అడుగుతారన్న అంశం చుట్టూ తిరిగి, దానితోనే ముగిసింది. బాలల దినోత్సవం నాడు ఈ కార్యక్రమం పెట్టుకొని వుంటే ఎవరికీ అభ్యంతరం ఉండేది కాదు. ప్రధాని ప్రసంగంలోనూ, ప్రశ్నోత్తరాల్లోనూ గురువుల ప్రస్తావనలే తప్ప వారి కష్టసుఖాలు మాట్లాడిందేమీ లేదు. ఏ సందర్భంలోనైనా విద్యారంగంలో ప్రమాణాలూ, పిల్లల్లో విలువలూ ఇత్యాది అంశాలే చర్చకు వస్తాయి. కనీసం ఉపాధ్యాయ దినోత్సవం రోజైనా ఉపాధ్యాయుల సాధకబాధకాల గురించి, సంక్షేమం గురించి ప్రస్తావించి ఉంటే సమంజసంగా ఉండేది. ఉపాధ్యాయ దినోత్సవం అనగానే తాము ఉత్తముల మంటూ దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరిని ఎంపిక చేసి సన్మానించి చేతులు దులుపుకోవటం పాలకులకు మొక్కుబడి తంతుగా మారింది.

ఉపాధ్యాయ వృత్తి చాలా ఒత్తిడితో, అలసటతో కూడుకున్నది. పై పెచ్చు వారికి శిఖర సమానమైన ఓరిమి ఉండాలి. గంటల తరబడి నిల్చోవడంతోనూ, మాట్లాడటంతోనూ, అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. పిల్లల్లో నైపుణ్యం, మేథస్సు పెరగాలని కాంక్షిస్తూ, జాతికి ప్రయోజనం కలిగించే అంశాల్లో విమర్శనాత్మకంగా ఆలోచించడం వారికి నేర్పమంటూ సూచించిన నరేంద్రమోడీ ఆ బాధ్యతను అన్ని విధాల సంతృప్తికరమైన, ఉత్తమ దశలో ఉన్న ఉపాధ్యాయులే నిర్వర్తించగలరని కూడా గుర్తిస్తే బాగుండేది. ప్రతిభ ఉన్న విద్యార్థులు ఎందుకు ఉపాధ్యాయ వృత్తిని చేపట్టడం లేదో ఆత్మ విమర్శ చేసుకోమని మోడీ ఉపాధ్యాయులను కోరారు. దేశంలో నైపుణ్యంగల ఉపాధ్యాయులు లేరన్నారు. ఉపాధ్యాయులను ఎగుమతి చేయలేమా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయ వృత్తికి విలువ లేకుండా పోతోందన్నారు. గౌరవాన్నీ, ప్రాధాన్యాన్నీ పున:ప్రతిష్టించాలన్నారు. ఇవన్నీ చేయవలసింది పాలకులేనన్న విషయం మోడీ విస్మరించారు. ప్రధాని అయ్యాక ప్రతిమాట జాగ్రత్తగా మాట్లాడవలసి వస్తోందంటూనే మోడీ కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు కూడా చేశారు. గతంలో విద్యార్థులే స్వయంగా మరుగుదొడ్లను శుభ్రం చేస్తున్న ఒక సందర్భంలో మీడియా ప్రత్యక్షప్రసారాలు చేసి హడావుడి చేసిందనీ, జపాన్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మరుగుదొడ్లను శుభ్రం చేస్తారనీ, అక్కడ అమలు జరుగుతున్నది ఇక్కడ ఎందుకు సాధ్యం కాదంటూ ప్రశ్నించడం సమంజసంగా లేదు. 'వాతావరణం మారలేదు, మనం మార్చాం. కానీ తనంతటతానుగా సరిదిద్దుకొనే విధంగా భగవంతుడు దానికి రూపకల్పన చేశాడు' అంటూ చేసిన వ్యాఖ్య ఆయన మార్పును ఆమోదించడం లేదనే అనుమానం కలిగిస్తోంది.

మోడీ మాటలెలా ఉన్నా, విద్యార్థుల్లో అంతర్నిహితంగా ఉన్న ప్రతిభా సామర్థ్యాలను వెలికితీసి ఉన్నతంగా తీర్చిదిద్దాలంటే ఉపాధ్యాయులకు ముందు తాము చెబుతున్న విషయంపట్ల చక్కటి అవగాహన, ఆసక్తికరంగా బోధించగల నేర్పు, ఎప్పటికప్పుడు కొత్త విషయాలను ఆకళింపు చేసుకోగల తపన అత్యవసరం. గర్వం అంటని జ్ఞానం వారి సొంతం కావాలి. ప్రశ్నలు వేయడాన్ని నేర్పి విద్యార్థుల్లో విచక్షణ శక్తిని, తార్కిక జ్ఞానాన్ని శాస్త్రీయ అవగాహనను పెంపొందించడం ఉపాధ్యాయుల జీవన లక్షణంగా మారాలి. విద్యావ్యవస్థ పట్ల అమెరికా, చైనా, ఫిన్లాండ్‌తోపాటు ఐరోపా దేశాలు ఆదర్శప్రాయమైన శ్రద్ధ కనబరుస్తున్నాయి. ఆ దేశాల్లో ప్రైవేట్ విద్యాలయాల సంఖ్య నామమాత్రం. అక్కడి విద్యార్థులంతా అత్యంత నాణ్యమైన సర్కారీ స్కూళ్లలోనే చదువుతారు. డెబ్బై లక్షలకు పైగా ఉపాధ్యాయులతో ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద దేశంగా కొనసాగుతున్న భారత్ పక్కా ప్రణాళికలతో బోధనా ప్రమాణాలపై దృష్టి పెట్టకపోతే దేశ ప్రగతి పెనుప్రమాదంలోకి పోతుంది.

ఉపాధ్యాయులు కూడా వృత్తిపట్ల నిబద్ధతను, అంకితభావాన్ని పెంపొందించుకోవాలి. వారి పని విధానాన్ని స్వీయ పరిశీలన చేసుకోవాలి. పని సంస్కృతిని పెంపొందించుకోవాలి. ప్రభుత్వ పాఠశాలలే ఆధారంగా గల దళిత, గిరిజన, వెనుకబడిన తరగతుల పేద విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్యనందించేందుకు ఉపాధ్యాయులు పునరంకితం కావాలి. విద్యార్థులలో జ్ఞాన తృష్ణను రగిలించటమే తమ పరమావధి అన్నట్లు, విద్యా బోధన కోసమే తమ జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయిపూలే, రవీంద్రనాథ్ ఠాగూర్, మరియా మాంటిస్సోరి వంటి మహోపాధ్యాయులు మనకాదర్శంకావాలి.

## ఆస్ట్రేలియాలో ఉపయోగంలేని ఇండిపెండెంట్ పబ్లిక్ స్కూల్స్

రెండు అంచెల పబ్లిక్ స్కూల్ విధానాన్ని ప్రవేశ పెట్టాలనే అబ్బోట్ ప్రభుత్వ ఆలోచనను టాస్మానియా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించక పోవటాన్ని ఆస్ట్రేలియన్ ఎడ్యుకేషన్ యూనియన్ తప్పు పట్టింది. టాస్మానియా రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖకు, పాఠశాల విద్యా వ్యవస్థ స్వయంపాలక స్థితిలో ఉన్న విషయంలో స్పష్టత ఉండి, నిరుపయోగమైన ఇండిపెండెంట్ పబ్లిక్ స్కూల్స్ (IPS) విధానం వైపు దృష్టి సారిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలు వసతులకు సంబంధించిన సమస్యలు ఎదుర్కొంటుండగా విద్యాపరంగా ఉపయోగంలేని IPS విధానాన్ని ప్రోత్సహించడాన్ని AEU వ్యతిరేకించింది.

విద్యాశాఖ మంత్రికి ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచాలనే దృష్టి లేదని, కేవలం గోన్స్కి ఒప్పందాన్ని ఉల్లంఘించి నిధుల కోత విధించాలనే కోరికతో ఉన్నారని, కాని అన్ని పాఠశాలలకు కనీస నిధులతో వసతులు కల్పించడం ద్వారా విద్యార్థులను ప్రోత్సహించడం చాలా అవసరమని AEU నాయకులు తెలిపారు. అవసరాల ఆధారిత గోన్స్కీ నిధులు లేకుండా పేద, ఉన్నత వర్గాల విద్యార్థుల విద్యా సాధన విషయంలో అంతరాలు తగ్గవని, వనరులు కల్పించిన ప్రభుత్వ పాఠశాలల ద్వారానే నాణ్యమైన విద్య అందుతుందనే విద్యార్థులకు నమ్మకం కలుగుతుందని, బుడగలా వచ్చే ఆలోచనల నుండి వచ్చిన IPS వంటి విధానాల వలన నాణ్యమైన విద్య అందించడం సాధ్యం కాదని AEUనాయకులు తెలిపారు.

## చిలీలో సార్వత్రిక విద్యకై ప్రదర్శన

చిలీ దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు సార్వత్రిక విద్య కొరకు ప్రదర్శన జరిగింది. చిలీ విద్యా విధానంలో మరియు ఉపాధ్యాయ వృత్తిలో మౌలిక మార్పులను కోరుతూ ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. చిలీ ఉపాధ్యాయ సంఘం 2014 ఆగస్ట్ 4 నుండి ఆగస్ట్ 9 వరకు ఉద్యమాన్ని నిర్వహించింది. సార్వత్రిక విద్యను మెరుగు పరచాలనే ఆలోచనతో విద్యా వ్యవస్థలో ఉద్యోగులు నిర్వహించే పనికి గల ప్రాముఖ్యతను తెలియచెప్పే ఉద్దేశంతో ఈ ఉద్యమం చేపట్టారు. "మన దేశ భవిష్యత్తుకు మరియు ప్రజల కొరకు మన ఉపాధ్యాయులు చేసే పని ఎంత అవసరమో ఎంత అనివార్యమో మన ప్రభుత్వాలు మరియు సమాజం మరచిపోయాయని'' ప్రెన్ వ్యాఖ్యానించింది.

## యూరప్ కొత్త ప్రణాళికలోని లోపాలను ఎత్తి చూపిన ఉపాధ్యాయ సంఘాలు

యూరోపియన్ కమీషన్ పని ప్రాంతంలో ఆరోగ్యం మరియు రక్షణకు సంబంధించి 2014-2020 కాలంలో చేపట్టే చర్యల ప్రణాళికను ఇటీవల వెలువరించింది. ఈ ప్రణాళికను యూరోపియన్ ట్రేడ్ యూనియన్ కమిటీ ఫర్ ఎడ్యుకేషన్ (ETUCE) స్వాగతిస్తూ ప్రణాళికలోని లోపాలను పేర్కొంటూ వ్యూహ అమలుకు సహకరించడంలో అన్ని సామాజిక వర్గాలను చేర్చలేదని మరియు వృత్తి సంబంధ ఒత్తిడిని నివారించాలని, మానసికంగా ఆరోగ్యంగా ఉండే విధంగా సహకరించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని, అప్పుడు మాత్రమే పూర్తి ఆరోగ్య భద్రత కల్పించినట్లు అవుతుందని ETUCE తెలిపింది. మహిళలు వృత్తిపరంగా ఎదుర్కొనే ఆరోగ్య సమస్యల నివారణ చర్యలకు ప్రాధాన్యత ఇవ్వవలసి ఉన్నదని ట్రేడ్ యూనియన్ తెలిపింది.

## బ్రిటన్‌లో పేదలకు ఉపయోగపడని ఉచిత పాఠశాలలు

ప్రభుత్వం అననుకూల ప్రాంతాలలో పేద విద్యార్థుల కొరకు నిర్వహిస్తున్న ఉచిత పాఠశాల వ్యవస్థ పేద విద్యార్థులకు ఉపయోగపడడం లేదని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ (IOE) చేసిన అధ్యయనాల్లో తేలింది. అత్యధిక నిధులతో పేద విద్యార్థుల సహాయార్థం ఏర్పాటు చేయబడిన ఈ పాఠశాలల్లో ఇతర ప్రాంతీయ పాఠశాలలకంటే తక్కువ మంది పేద విద్యార్థులను అనుమతించారు. అధికారులు విద్యార్థులను ఎంపికచేసి ప్రవేశము కల్పించే విధానం చేపట్టడం వలన మధ్యాహ్న భోజనం అవసరం ఉన్న విద్యార్థులకన్నా అవసరం లేని ఎగువ మధ్య తరగతి విద్యార్థులు ఎంపిక చేయబడుతున్నారు.

నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్కూల్ మాస్టర్స్ యూనియన్ ఆఫ్ ఉమెన్ టీచర్స్ (NASUWT) మరియు నేషనల్ యూనియన్ ఆఫ్ టీచర్స్ (NUT) ఉచిత పాఠశాల కార్యక్రమంపై ఆవరించిన అసమానతా నీలి నీడలకు సంబంధించి విచారం వ్యక్తం చేశాయి.

## కామెరూన్‌లో ట్రేడ్ యూనియన్ హక్కులపై దాడి

కామెరూన్‌లో పనివాళ్ళు సాధించుకున్న ట్రేడ్ యూనియన్ హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రజాప్రతినిధులు ఆంక్షలు విధించడాన్ని కామెరూన్ ఉపాధ్యాయ సంఘాలు ఖండించాయి. ట్రేడ్ యూనియన్ హక్కులకు ఆంక్షలు విధించడం, తొలుత జులై 17 నుండి ఆరంభించారని, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని 1990-2000 మధ్య కాలంలో ఏర్పరచుకున్న బలమైన ట్రేడ్ యూనియన్లకు ఇప్పుడు రక్షణ కరువవుతోందని సంఘ నాయకులు తెలిపారు.

ఐఎల్ 87వ సభలో కామెరూన్ ఆమోదించిన అంశాలకు భిన్నంగా, ప్రభుత్వ అనుమతి పొందిన ట్రేడ్ యూనియన్లకు మాత్రమే శాశ్వత నిధి ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బలంగా స్పందించవలసిన అవసరం ఉందని ఉపాధ్యాయ సంఘాలు తెలిపాయి.

కవిత

## అక్షర శిల్పి

**- మేకిరి దామోదర్, వరంగల్**

ఓ ఉపాధ్యాయ !
మీ విజ్ఞానం నిరుపమానం
మీకున్యాయ నిర్ణేతలు మీ విద్యార్థులే
ఇలలో ఏ వెల లేదు
కొలువ కొలత లేదు
సాటిలేని విధంగా మన సమాజాన్ని
మేటిగా నిలిపిన
సర్వేపల్లి "గురు" వారసత్వాన్ని
నిక్కముగ చేబూనిన చక్కనయ్యగా
ఉగ్గుపాల పిల్లవానికి
అక్షర జ్ఞానం పంచి
సంస్కార వన్నెలద్ది
వాసికెక్కిస్తివి, వన్నె తెస్తివి
సిరులెల్ల వేళల చిరునమస్కారాలే!
సకల దేవుళ్ళు నీకు సాటిరారయ్యా!!



డా॥ చుక్కారామయ్య

# విద్యావ్యవస్థ ప్రక్షాళనతోనే ఉపాధ్యాయ దినోత్సవానికి సార్థకత

ప్రపంచ విద్యారంగంలో వస్తున్న మార్పులను వర్ణించడానికి నాకే ఉపమానమూ కన్పించడం లేదు. ఒకనాడు విద్యారంగంలో మార్పు గంగా ప్రవాహం మాదిరిగా వుండేది. కానీ నేడా ప్రవాహం ఉరకలెత్తి పరవళ్లు తొక్కుతోంది. ముఖ్యంగా ఐటీ, డిజిటల్ రంగాల్లో చోటు చేసుకుంటున్న కాలాతీతమైన మార్పులు ప్రపంచ హద్దులనే మార్చి వేస్తున్నాయి. దీంతో ఆయా దేశాలు ప్రతిక్షణం విద్యారంగంలో మార్పులు చేసుకుంటూ తమ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరుచుకొనేందుకు ప్రయత్నిస్తున్నాయి. దీనిలో అలసత్వం ప్రదర్శిస్తున్న దేశాలు మాత్రం వెనుకబాటుకు గురవుతున్నాయి. ఆర్థికంగా వెనుకంజలో ఉన్న ఫిన్‌లాండ్ విద్యారంగంలో అగ్రపథాన దూసుకెళ్తోంది. చితికిపోయిన ఆర్థిక వ్యవస్థ గల జర్మనీ, పోలెండ్‌లు విద్యారంగంలో ఎన్నో దేశాలకు ఆదర్శనీయమయ్యాయి.



జననం : 1888 సెప్టెంబర్ 5
మరణం : 1975 ఏప్రిల్ 17
భారత దేశపు రెండవ రాష్ట్రపతి
భారత దేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతి

ఆర్థికంగా వెనుకబడిన దేశమని అనుకున్న దక్షిణ కొరియా సైతం బలమైన దేశాలైన జపాన్, చైనాలకు ధీటుగా నిలబడింది. విద్యా రంగంలో అగ్రపీఠాన నిలిచిన దేశాలన్నీ తమ విద్యావ్యవస్థను కంటికి రెప్పలా కాపాడుకుంటూ కాలానుగుణమైన మార్పులతో ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకుంటున్నాయి. చదువంటే సమాచార మార్పిడేనని చాలా కాలం పెట్టుబడిదారీ సమాజం ప్రచారం చేసింది. తద్వారా సమాచార గుళికలను రూపొందించి మార్కెట్ చేసుకుంది. ఆ గుళికలకు కాలం చెల్లిందని గమనించి సిలబస్ మారిస్తే విద్యారంగంలో మార్పులు సాధ్యమని నమ్మబలికింది. అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జిబుష్ అప్పట్లో చేసిన ఈ ప్రయత్నం నిరర్థకమని అమెరికాలో ఉన్న ప్రస్తుత విద్యావ్యవస్థ అద్దంపడుతోంది. ఈనాడు ఒబామా కూడా దేశం ప్రమాద స్థితిలో వుందని గ్రహించాడు. దానికి కారణం విద్యారంగంలో వెనుకబాటేనని గుర్తించి దిద్దుబాటు చర్యలకు దిగారు. దేశానికి కామన్ సిలబస్‌ను ప్రవేశపెడితే సరిపోతుందనే ప్రచారం అక్కడ జోరుగా సాగుతోంది. అదికూడా కాలం చెల్లిన పరిష్కారమేనని పీసా నివేదికలో అగ్రస్థానంలో ఉన్న దేశాలు బుజువు చేస్తున్నాయి. చిన్నచిన్న దేశాలు తమకు సరైన వనరులు లేకపోయినా, తమ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా లేకున్నా విద్య ప్రాశస్త్యాన్ని గుర్తించాయి. విద్యావ్యవస్థను బలోపేతం చేసుకొనేందుకు శ్రీకారం చుట్టి సఫలీకృతమయ్యాయి. విద్యారంగంలో ఉత్తమ ప్రగతి సాధించాలంటే ఉపాధ్యాయుడి నాణ్యతే ప్రధానమని గుర్తించి, వారి నియామకాలపైనే ప్రధానంగా దృష్టి పెట్టాయి. దీనిలో అపూర్వమైన ప్రగతిని సాధించి పీసా నివేదికలో అగ్రస్థానం సంపాదించి ఉపాధ్యాయ నియామకాలు ఎంత పకడ్బందీగా అమలుచేస్తే విద్యారంగంలో ప్రగతి అంతగా సాధ్యమని నిరూపించాయి.

విద్యారంగంలో ఫిన్‌లాండ్ ఇంతగొప్ప ప్రగతి సాధించడానికి అక్కడి ఉపాధ్యాయుల నాణ్యతే ప్రధాన కారణం. గతంలో అక్కడ కూడా టీచర్ ఎడ్యుకేషన్ కళాశాలలు ప్రైవేట్ యాజమాన్యాల చేతుల్లోనే ఉండేవి. ఫలితం లేకపోవడంతో విద్యావ్యవస్థను సంస్కరించారు. ఉపాధ్యాయుడి నాణ్యతే విద్యారంగంలో సమూలమార్పులు తెస్తుందని గుర్తించి వాటిని ప్రభుత్వం ఆధీనంలోకి తెచ్చారు. ఈ క్రమంలో ఎన్నో విమర్శలు, ఒత్తిళ్లు వచ్చాయి. వేటినీ లెక్కచేయని అక్కడి ప్రభుత్వం టీచర్ ఎడ్యుకేషన్ సంస్కరించుకొనేందుకు శ్రీకారం చుట్టి పదేళ్లలో అత్యున్నతమైన ప్రమాణాలుగల ఉపాధ్యాయులను నియమించుకున్నారు. ప్రాథమిక స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ఉన్నత ప్రమాణాలు గల ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టారు. ఇదంత సులభమేం కాదు.

జీతాలు ఇచ్చినంత మాత్రాన ఉత్తమ ఉపాధ్యాయులు ఆకర్షించ బడతారనుకోవడం సరికాదని గ్రహించి ప్రాథమిక స్థాయినుంచే వారి కోసం అక్కడ వెతుకులాట మొదలైంది. పాఠశాల స్థాయిలోనే బోధనపై ఆసక్తిగల విద్యార్థులను గుర్తించి వారికి ప్రోత్సాహకాలు ఇచ్చి విద్యా రంగంలోకి ఆహ్వానించారు. ఇదో గొప్ప ప్రయోగం. సర్వీస్ కండిషన్స్ ఎంత బాగుంటే ఉపాధ్యాయులు అంత అంకిత భావంతో పనిచేస్తారని, శిక్షలు, బర్తరఫ్‌లతో ప్రమాణాలను పెంచలేమని గుర్తించారు. అభిరుచి గల వ్యక్తులను ఉపాధ్యాయులుగా నియమిస్తేనే విద్యార్థులకు, సమాజానికి మేలు చేకూరుతుందని భావించారు. ఈనాడు అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తే అక్కడ గౌరవప్రదమైంది. కేవలం అర్హతే కాదు... స్వభావం, పరిశోధనాతత్వం వుంటేనే విద్యార్థుల్లో తమకు ఉన్న గుణాన్ని రగిలించగల్గుతారని ఫిన్‌లాండ్ విద్యావ్యవస్థ నిరూపిస్తోంది. అక్కడ ఉపాధ్యాయుడు రెండు పద్ధతులను విధిగా ఆచరిస్తాడు.

(1) బాధ్యతగల స్వేచ్ఛ (అటానమీ)

(2) జవాబుదారీతనం (అకౌంటబులిటీ)

అటానమీ అంటే బాధ్యతగల స్వేచ్ఛ. బాధ్యతగల స్వేచ్ఛ అంటే సిలబస్, బోధనా పద్ధతులు, విద్యా ప్రమాణాలు నిర్ణయించడంలో అక్కడ పూర్తిగా ఉపాధ్యాయుడికే స్వేచ్ఛనిచ్చారు. అతని నిర్ణయమే

# శిలను చెక్కిన ఉలి

డి.కృష్ణయ్య

పరవళ్ళు తొక్కుతూ ప్రవహిస్తున్న నదీ తీరాన ఉన్న గుడికి జనం తండోపతండాలుగా వస్తూపోతున్నారు. మొక్కులు తీర్చుకుంటున్నారు. అల్లంత దూరాన ఉన్న శిలకు ఆశ్చర్యం వేసింది. అర్థం కాలేదు. గుడి దగ్గరికెళ్ళింది. గుడిలో ఉన్న శిల్పాన్ని "ఏమిటి నీ గొప్పదన మని ప్రశ్నించింది"? దైవంగా భావించి కొలిచే ఆ శిల్పం "ఇందులో తన గొప్పదనమేమి లేదు, హోరుగా ప్రవహిస్తున్న వరదకు, పర వళ్ళు తొక్కుతున్న సుడుల, అలల తాకిడి నన్ను ఇంత అందంగా మార్చింది. అది చూసి జనం నాకు గుడి కట్టి దైవంగా కొలుస్తున్నారు" అంది.

రాయిని ఉలితో చెక్కుతూ అందమైన శిల్పాలుగా తీర్చిదిద్దుతాడు శిల్పి. అలాగే విద్యార్థి ప్రయోజనం, ప్రతిభ వెనుక ఉపాధ్యాయుడే కీలకం. సమాజం పరిఢవిల్లడానికి, సంస్కృతి, విజ్ఞాన భండాగారం విలసిల్లడానికి, సంపూర్ణ మూర్తిమత్వం నెలకొనడానికి, లక్ష్యం సిద్ధించ డానికి, మానవీయ, పరిమళాలు వెదజల్లడానికి గురువే మూలం. సరియైన శిష్యుడు సరియైన గురువు ద్వారానే విద్య నేర్చుకుంటాడు. పాఠశాల దేవాలయంగాను, గురువును దైవంగా భావించినప్పుడు నాగరిక సమాజం సుసంపన్నం అవుతుంది. పాఠశాల ఒక జీవితం. ఇందులో విద్య, విజ్ఞానం మానవునిలో పరిపూర్ణ మూర్తి మత్వాన్ని పెంచి, పోషించి, వృద్ధి పరుచుటకు దోహదపడాలి, పడుతుంది. వినయం, క్రమశిక్షణ, సౌశీల్యం, నీతి, ధర్మం, న్యాయం, మంచి ప్రవర్తనలు ఆదర్శ గురువు ద్వారానే ఒనగూడుతాయి. ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి విద్యార్థి ఎదగాలంటే పటిష్టమైన పునాదికి గురువే కీలకం.

దేశ భవిష్యత్తు తరగతి నాల్గుగోడల మధ్య నిర్మితమవుతుందని డాక్టర్ కొఠారి భావించాడు. ఆధునిక విద్యా విధానంలో మేధస్సు పెరిగింది కాని పవిత్ర హృదయం పెంపొందించే అవకాశం లేదు. హృదయం లేని చదువు మనుషుల్ని స్వార్థపరులుగా, దురాశపరులుగా తయారు చేస్తుందని వివేకానందుడు అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడు ఉత్తమ పౌరులను తయారు చేస్తాడు. చేయాలి. నావకు చుక్కాని ఎంత అవసరమో, సమాజాన్ని సన్మార్గంలో తీసుకెళ్లడానికి గురువే దిక్సూచి. బలహీనమవుతున్న వ్యవస్థను పటిష్ఠ పరచడానికి, మంటగల్సుతున్న మానవీయ విలువల్ని రక్షించడంలో ఉపాధ్యాయుని కృషి ఎల్లలు లేనిది. వెలకట్టలేనివి. నాడు బతుకలేక బడిపంతులు అనే వారు కాని నేటి ఆధునిక సమాజానికి బతుకు నేర్పే బడిపంతులు అని సగర్వంగా చెప్పుకోవచ్చు.

ఒక స్వచ్ఛంద సంస్థ తన నివేదికలో 20 వృత్తులను పవిత్రమైన సేవా వృత్తులుగా గుర్తించింది. వాటిలో రెండవదిగా ఉపాధ్యాయ వృత్తి ఉంది. ఇతిహాసాలలో పరిశీలిస్తే గురువు బాధ్యత పవిత్రమైందిగా చూడవచ్చు. శ్రీకృష్ణుని గురువు శ్రీ సాందీపని మహర్షి, పాండవుల గురువు ద్రోణాచార్యుడు. వీరి సన్నిధిలో వారు నిపుణులయినారు. ఆధునిక సమాజంలో సంఘ సంస్కర్తలు, రాజకీయ నాయకులు, త్యాగశీలురుగా కందుకూరి, రాజారామ్మోహన్‌రాయ్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం, పూలే, సావిత్రిబాయి తదితరులు ఆదర్శప్రాయులయ్యారు. కాగా ఇటీవలనే ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మట్టిబిడ్డలు మాలావత్ పూర్ణ, ఆనంద్‌ల లక్ష్యసిద్ధి వెనుక ఉన్నది ఉపాధ్యాయులేనని మరువరాదు.

ప్రస్తుత ప్రపంచీకరణ యుగంలో కార్పోరేటీకరణ ఫలితంగా గురు శిష్యుల మధ్య అనుబంధం తరిగింది. కార్పోరేట్, పాశ్చాత్య సంస్కృతి ప్రవేశించడంలో నైతిక విలువలు పతనమవుతున్నాయి. స్వార్థ చింతన పెరిగింది. అవినీతి వేళ్లూనుకుంది. గౌరవ మర్యాదలు, దేశభక్తి కొరవడ్డాయి. మానవీయ విలువలు నీరుగారుతున్నాయి.

పడిలేచిన కెరటంలా నేడు కొద్దిఆనైనా సమాజంలో విలువలు మిగిలి ఉన్నాయంటే కొంతమంది గురువుల కృషి, నిబద్ధత మాత్రమే. తన చుట్టూ ఉన్న సమాజం అల్లకల్లోలంగా ఉన్నప్పుడు మేధావులైన గురువులు మౌనంగా ఉండటం కూడా నేరమేనని అంటాడు ఓ మహాకవి. ఆర్థిక అసమానతలతో, పేదరికం, నిరక్షరాస్యత, కుల వివక్ష, దోపిడీ, దురంహకారం, దురాగతాలు పెల్లుబుకుతుంటే అవినీతి పీడన పెరిగిపోతుంటే చూస్తూ మౌనంగా ఉండటం గురువులకు, మేధావులకు తగదు.

ఉపాధ్యాయుడనే గురువు ఉష్ట్రపక్షిలా ఉండకూడదు. నిజమైన గురువుకు సంతృప్తి ఎప్పుడు? గురువు మార్గదర్శకత్వంలో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాన్ని అధిరోహించి, ప్రశంసలు అందు కుంటున్న శిష్యుణ్ణి చూసిన గురువుతో మీ చలువతోనే నేనీనాడు ఇంత ప్రయోజకుడినైనా నంటూ రెండు చేతులెత్తి నమస్కరించినప్పుడు ఆ గురువు కళ్లలో ఆనందానికి వెలగట్టగలమా?

"సముద్రం అంచుచూసి సంతోషించక, సముద్రం లోతుల్ని చూసి, అనేక ఆణిముత్యాలను వెలికితీయగలిగిన ఉపాధ్యాయుడు నిరంతర అధ్యయన శీలిగా, విజ్ఞాన భాండాగారంగా, తోటమాలిగా, స్నేహశీలిగా మానవీయతకు ప్రతీకగా ఉండాలి.

అంతిమం. తాను మరో సమాజ నిర్మాతననే భావనను అక్కడి ఉ పాధ్యాయుల్లో కల్గించారు. దీంతో విద్యా ప్రమాణాలు పెరిగాయి. అదే విధంగా ఉపాధ్యాయుడు తన పనిని ప్రతి ఘడియలో ఆత్మపరిశీలన చేసుకొని సంస్కరించుకుంటాడు.

జవాబుదారీతనం అంటే పెత్తందారీతనం కాదు. సమాజానికి జవాబుదారీతనం. తాను చేసిన పనిని ఆత్మపరిశీలన చేసుకోవడం, విద్యారంగంలో ఆశించిన ఫలితాలు వచ్చాయా? రాలేదా? రాకపోతే కారణాలేమిటి? వస్తే వాటిని మరింత మెరుగుపరిచే అవకాశాలు ఉన్నాయా? ఉత్తమ ఫలితాలు సాధించేందుకు వేటిని ఆధారంగా తీసుకోవాలి అనేవి అక్కడ అకౌంటబులిటీకి ప్రమాణాలు. కాబట్టి అక్కడ వారు పదాలకే అర్థాలను మార్చివేశారు. పెట్టుబడిదారీ సమాజం ఉపాధ్యాయులను నమ్మదు. వారిపై పెత్తనానికి మరో పర్యవేక్షణ వ్యవస్థను రూపొందిస్తుంది. కానీ ఈనాడు పీసా నివేదికలో అగ్రస్థానంలో ఉన్న దేశాల్లో ఎక్కడా ఉపాధ్యాయుణ్ణి విశ్వసించకపోయే పరిస్థితులేవ్వు. పాలనా యంత్రాంగం ఉపాధ్యాయుణ్ణి నమ్మితేనే వారు మనస్ఫూర్తిగా పనిచేస్తారు. లేకపోతే భయంతో పనిచేస్తారు. ఉపాధ్యాయ వృత్తికి అత్యవసరమైనది విద్యార్థులను ప్రేమించేతత్వం. అలాంటివారే విద్యార్థులను ప్రేరేపించగల్గుతారు. ప్రేరణే బోధనా రహస్యం.

కాబట్టి ఈనాడు మారిన పరిస్థితులకనుగుణంగా ఇతర దేశాల అనుభవాలను దృష్టిలో వుంచుకొని విద్యావ్యవస్థను సంస్కరించుకోవడం ద్వారానే ఉపాధ్యాయ దినోత్సవానికి సార్థకత వుంటుందని మనవి చేస్తున్నాను. అప్పుడే దేశంలో ఒక్క రాధాకృష్ణన్ కాదు వేలాది... లక్షలాది రాధాకృష్ణన్‌లు పుట్టుకొస్తారు. ఎంతోమంది రాధాకృష్ణన్‌ల జన్మ దినోత్సవానికి ఈ రోజు పునాది కావాలన్నదే నా ఆకాంక్ష.

## గుర్తింపు లేకున్నా

# బోధనా వృత్తిపై తగ్గని మక్కువ

బతకలేక బడిపంతులని ఒకనాడు బోధనా వృత్తిని చులకనగా చూసిన విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇప్పుడు అలాంటి భావం లేకపోయినా దాని ప్రభావం మాత్రం ఇంకా పోలేదు. దాని కొనసాగింపుగా టీచర్ల గురించి మీడియా, సినిమాలలో చిత్రీకరిస్తున్న తీరుతో అనేక మంది ఇప్పటికీ చులకన భావం ఏర్పరుచుకొనే అవకాశం ఉంది. అనేక దేశాలలో టీచర్లు పెద్ద పెద్ద తరగతులతో తమలోకం తమదిగా, ఎప్పుడూ బెత్తాలు పట్టుకొని ఉంటారని, కొన్ని చోట్ల ఏ ఉద్యోగం దొరకని వారు చివరకు టీచర్లుగా వస్తారని, ఇతర ఉద్యోగుల కంటే వారికి పని తక్కువ, సెలవులు ఎక్కువని భావించే వారు ఇప్పటికీ ఉన్నారు. ప్రస్తుతం మారిన సిలబస్‌తో టీచర్ల కుస్తీని చూస్తే అలాంటి భావం కొంతమేరకైనా తొలగటం ఖాయం.

తలిదండ్రుల తరువాత అంతటి వారు గురువులని పొగడటం అందరికీ తెలిసిందే. ఈ ఏడాది ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టీచర్లందరూ ఇలాంటి పొగడ్తలు వినే ఉంటారు. కొందరు సన్మానాలు పొందే ఉంటారు. అయితే ఇందుగల దందు లేడను సందేహము వలదు ఎందెందు వెదికిన అందందె గలడు చక్రి అన్నట్లుగా ప్రపంచంలో ప్రతి చోటా టీచర్ల కృషికి తగిన గుర్తింపు, విలువ, మద్దతు ఉండటం లేదని తాజాగా మరొక అధ్యయనం సైతం నిర్ధారించింది. అయినప్పటికీ టీచర్లు తమ వృత్తిని ప్రేమిస్తూనే ఉన్నారని, సవాళ్ల స్వీకరణకు సంసిద్ధులుగా కూడా ఉన్నట్లు వెల్లడించింది.



ఎం.కోటేశ్వరరావు
ప్రముఖ పాత్రికేయులు

ఆర్థిక సహకారం మరియు అభివృద్ధి సంస్థ(ఓయిసిడి) సభ్య దేశాలలో జరిపిన టీచింగ్ అండ్ లెర్నింగ్ ఇంటర్నేషనల్ సర్వే(టాలీస్)లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. సమాజంలో పాతుకుపోయిన కొన్ని కల్పిత కథలకు తెరదించింది. వాటి సారాంశం ఇలా ఉంది. ప్రతి పదిమందిలో తొమ్మిది మంది తమ ఉద్యోగాల పట్ల సంతృప్తి చెందారు, ఎనిమిది మంది తిరిగి అదే వృత్తిని కోరుకుంటామని చెప్పారు. అయితే సమాజంలో బోధన విలువైన వృత్తిగా ఉందని ప్రతి ముగ్గురిలో ఒకరు మాత్రమే భావిస్తున్నారు. ఎక్కడైతే తాము ఎంతో విలువైన వృత్తిలో ఉన్నట్లు టీచర్లు భావిస్తున్నారో అక్కడ 'పీసా'(ప్రోగ్రామ్ ఫర్ ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ అసెస్‌మెంట్)లో మంచి ప్రతిభ కనిపిస్తోంది.

ఓయిసిడి దేశాలన్నీ ప్రపంచంలో ధనిక, అభివృద్ధి చెందినవే. ఈ సంస్థలోని 34 దేశాలకు చెందిన లక్ష మందికిపైగా టీచర్లు, 11-16 సంవత్సరాల వయస్సున్న విద్యార్థుల నుంచి సేకరించిన అభిప్రాయాలతో ఈ సర్వే నిర్వహించారు. టీచర్లు ఎవరు, ఎలా పనిచేస్తున్నారు అన్న విషయాలను అవగతం చేసుకోవటం ద్వారా ఉన్నత విద్యా బోధనకు ఈ సర్వేను ఉద్దేశించారు.

'ఉత్తములు, చురుకైన వారిని బోధనా వృత్తిలోకి ఆకర్షించాల్సి ఉంది. నేటి జ్ఞాన ఆర్థిక వ్యవస్థకు టీచర్లే కీలకం, ప్రతి బిడ్డకు బాల్యంలో అవసరమైన పునాదులు వేయటానికి మంచి విద్య అవసరమని' ఓయిసిడి విద్య, ప్రతిభాపాటవాల విభాగపు డైరెక్టర్ ఆండ్రెస్ షెలెచెర్ టోక్యోలో నివేదికను విడుదల చేసిన సందర్భంగా చెప్పారు. అయితే మన దేశంతో సహా అనేక ఓయిసిడి దేశాలలో కూడా మంచి విద్య పేరుతో ప్రయివేటీకరణకు బాట వేయటం ఆందోళన కలిగించే అంశం. తామర తంపరగా పుట్టుకు వస్తున్న ప్రయివేటు విద్యా సంస్థలకు గుర్తింపు ఇస్తున్న ప్రభుత్వాలు వాటిలో కనీస అర్హతలు ఉన్న టీచర్లెందరో, వారికి ఇస్తున్న వేతనాలెంతో పట్టించుకోవటం లేదు. ప్రభుత్వంపై భారం తగ్గించుకొనేందుకు ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహిస్తున్నారు తప్ప ప్రమాణాలను పట్టించుకోవటం లేదు. ఈ జాడ్యం ఇప్పుడు అమెరికా వంటి ధనిక దేశాలకు సైతం సోకింది. ప్రభుత్వాలు పాలన చేయాలి తప్ప సేవలు అందించరాదనే ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థల తత్వాన్ని తలకెక్కించుకున్న ఫలితమే ఇది. ప్రతిదాని నుంచీ లాభాలను పిండుకోవాలనే పెట్టుబడిదారీ వ్యవస్థ రూపొందించిన విధానాలలో భాగమే ఇది. చివరికి ఈ విధానాలు విద్య కొనుగోలుకు, తద్వారా వివక్షకు దారితీస్తున్నాయి.

ఒక బృందంగా బోధన ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నది తెలిసిందే. అయితే అత్యధికటీచర్లు ఎవరికి వారే బోధిస్తున్నారని, సగం మందికిపైగా తోటి టీచర్లతో కలిసి బోధన చేయటం లేదని మూడోవంతు మాత్రమే ఉమ్మడి బోధన చేస్తున్నట్లు సర్వే వెల్లడించింది. ఇద్దరు అంతకంటే ఎక్కువ మంది టీచర్లు తాము బోధించాల్సిన దాని గురించి ఉమ్మడి అధ్యయనం చేసిన సందర్భాలలో వారి ఉద్యోగ సంతృప్తి, సామర్థ్యంపై విశ్వాసం ఎక్కువగా ఉందని తేలింది. దీనితో పాటు స్కూలు విషయాలను నిర్ణయించటంలో టీచర్ల భాగస్వామ్యం కూడా ఉద్యోగ సంతృప్తితో పాటు సమాజంలో ఎంతో విలువ ఉంటుందని టీచర్లు భావిస్తున్నట్లు తేలింది. అంతేకాదు, తమ ఉద్యోగకాలమంతటా అవసరాలకు అనుగుణంగా మారేందుకు, అధ్యయనం, అభివృద్ధికి కూడా టీచర్లు సంసిద్ధులుగా ఉన్నట్లు ఈ సర్వే బలమైన సాక్ష్యంగా నిలిచింది. సహచరులతో కలసి పనిచేసేందుకు, తమ అభివృద్ధికి ప్రతి అవకాశాన్నీ తమకు అనుకూలంగా మలచుకోవాలని కోరుకుంటున్నారు.

తరగతి గదిలో ఎందరున్నారనేదాని కంటే తరగతిలో ప్రవర్తన టీచర్ల ఉద్యోగ సంతృప్తిపై ఎక్కువ ప్రభావం చూపుతోందని సర్వేలో వెల్లడైంది. తమ బోధనపై ప్రశంసలు, లోపాల గురించి నిర్మాణాత్మకంగా అభిప్రాయం వ్యక్తం అయినపుడు దానికనుగుణంగా తమ పద్ధతులను మార్చుకొనేందుకు, మెరుగు పరచుకొనేందుకు ఉపయోగపడుతుందని మొత్తంగా 62శాతం మంది టీచర్లు అభిప్రాయపడ్డారు. తాము పనిచేస్తున్న స్కూళ్ల నుంచి ఫీడ్‌బ్యాక్(ప్రతిపుష్టి) తమకు అందలేదని డెన్మార్క్, ఫిన్లాండ్, ఐస్‌లాండ్, ఇటలీ, స్పెయిన్, స్వీడన్‌కు చెందిన టీచర్లు 22 నుంచి 45శాతం వరకు వెల్లడించారు. తమకెలాంటి ప్రతిపుష్టి అందలేదని మొత్తంగా 13శాతం మంది పేర్కొన్నారు.

ఓయిసిడి దేశాలలో ఒక్క జపాన్ తప్ప మొత్తంగా చూసినపుడు 68శాతం మంది టీచర్లు మహిళలే ఉన్నారు. వారి సగటు వయస్సు 43 సంవత్సరాలు. సింగపూర్‌లో యువటీచర్లు ఎక్కువగా ఉండగా ఇటలీలో వయస్సుపైబడిన వారు అధికం. అక్కడ టీచర్ల కొరత ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. తొంభై ఒక్కశాతం విశ్వవిద్యాలయ డిగ్రీ, శిక్షణ కలిగి ఉన్నారు. సగటు బోధనా కాలం 16సంవత్సరాలు. శాశ్వత ఉద్యోగులుగా 83శాతం ఉన్నారు. మహిళాటీచర్లు అత్యధికంగా ఉన్నప్పటికీ ప్రధానోపాధ్యాయులుగా 51శాతం మంది పురుషులు ఉన్నారు. వారి సమయంలో 41శాతం యాజమాన్య కార్యకలాపాలకే వెచ్చిస్తున్నారు. స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు కూడా ఆ దేశాలలో శిక్షణ పొందవలసి ఉంది. అయితే 22శాతం అలాంటి

## యుటియఫ్ 40వ వార్షికోత్సవం సందర్భంగా ఐక్య ఉపాధ్యాయ కథలు - కవితల పోటీ - 2014

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ **'ఐక్య ఉపాధ్యాయ'** పత్రిక **కథలు - కవితల** పోటీని నిర్వహించింది. పత్రిక పిలుపునందుకున్న ఉద్యమ అభిమానులు, కవులు, కథకులు అనేకులు స్పందించి తమ రచనలను పంపించారు. రచయితలందరికీ ఐక్యఉపాధ్యాయ ధన్యవాదాలు తెలుపుతున్నది. పోటీకి అందిన రచనలన్నింటిని న్యాయ నిర్ణేతల కమిటీ పరిశీలించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కెటాయించింది. ఆ వివరాలను క్రింద పొందుపరుస్తున్నాం. మరికొన్ని సాధారణ ప్రచురణకు ఎంపికయ్యాయి. ఎంపికయిన కథలు, కవితలు ఐక్య ఉపాధ్యాయలో వరుసగా ప్రచురిస్తాం.

**కథలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. ప్రథమ బహుమతి | పరబ్రహ్మ స్వరూపం | రచన : | **శ్రీ కె.వి.సన్యాసిరావు,** ఎస్ఏ, విజయనగరం | ₹ **5000/-** |
| 2. ద్వితీయ బహుమతి | రాజీ ప(బ)డి | రచన : | **శ్రీమతి పురిమళ్ళ సునంద,** ఖమ్మం | ₹ **4000/-** |
| 3. తృతీయ బహుమతి | జ్యోతి | రచన : | **శ్రీ గన్నమని పుల్లయ్య,** పశ్చిమగోదావరి | ₹ **3000/-** |
| 4. కన్సోలేషన్ బహుమతి | వసంతం | రచన : | **శ్రీ డి.కృష్ణయ్య,** మహబూబ్‌నగర్ | ₹ **3000/-** |

**కవితలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. ప్రథమ బహుమతి | నిశ్శబ్ద విప్లవ మూర్తి | రచన : | **శ్రీ సంపటం దుర్గాప్రసాదరావు,** ఖమ్మం | ₹ **1500/-** |
| 2. ద్వితీయ బహుమతి | వృత్తి నిపుణుడు | రచన : | **శ్రీ బి.వి.వెంకట్రావు,** కృష్ణా | ₹ **1200/-** |
| 3. తృతీయ బహుమతి | ఆడపిల్ల | రచన : | **శ్రీ కొమ్మోజు శ్రీధర్,** ఆదిలాబాద్ | ₹ **1000/-** |
| 4. తృతీయ బహుమతి | ఏదో ఒకటి చేస్తాం | రచన : | **శ్రీ పి.మనోజ,** కృష్ణా | ₹ **1000/-** |

**- సంపాదకవర్గం**

శిక్షణ పొందలేదు. ఆ బాధ్యతల్లోకి వచ్చిన తరువాతే 31శాతం శిక్షణ పొందారు. (మన రాష్ట్రంలో డిపార్ట్‌మెంట్ టెస్టులు ఉన్నాయి)

ఓయిసిడి దేశాలలో తరగతి విద్యార్థులు 24 మంది కాగా,టీచర్లు వారానికి 19 గంటలు బోధిస్తారు. అయితే అన్ని దేశాలలో ఒకే విధంగా బోధనా సమయం, తరగతులు లేవు. నార్వేలో టీచర్లు 15, చిలీలో 27 గంటలు బోధిస్తున్నారు. బోధనా సమయంలో మూడోవంతును తరగతుల్లో జరిగే అల్లరి వంటి ఆటంకాలను అదుపు చేయటానికి, పాలనా పరమైన అవసరాలకు కేటాయించాల్సి వస్తున్నదని నాలుగింట ఒక వంతు టీచర్లు చెప్పారు. సగటున వారానికి 38 గంటల పని ఉంటే ఏడు గంటలు పాఠాలకు తయారు కావటానికి, ఐదుగంటలు మార్కులు వేయటానికి, రెండు గంటల పాఠశాల యాజమాన్యానికి, తలితండ్రులతో మాట్లాడటం, ఇతర కార్యకలాపాలకు వెచ్చించాల్సి వస్తున్నది.

అత్యధిక పాఠశాలలకు తగిన వనరులు ఉన్నందున మొత్తం మీద ఉన్నతాధికారులు, హెచ్ఎంలతో టీచర్లకు సత్సంబంధాలే ఉన్నాయి. ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు అవసరమైన అర్హతలు లేని టీచర్లు, సహాయక సిబ్బంది కొరత ఉన్నచోట పనిచేస్తున్నట్లు మూడోవంతు టీచర్లు చెప్పటం గమనించాల్సిన అంశం.

మూడింట రెండు వంతు స్కూళ్లలో నిర్ణీత బోధనా కార్యక్రమాలే జరుగుతున్నాయి. అయితే బ్రెజిల్, మెక్సికో, పోలండ్, పోర్చుగల్, స్పెయిన్‌లో 20-30శాతం మధ్య అలాంటి బోధన జరుగుతోంది. ఎనభైశాతం టీచర్లు తరగతుల పరిశీలనల ద్వారా పరిపుష్టి పొందుతుండగా మూడింట రెండు వంతులు విద్యార్థుల మార్కుల విశ్లేషణ ద్వారా పొందుతున్నారు. అయితే ఇవి వారి అర్హతలను మెరుగుపరుచుకోవటంపై లేదా ఆర్థిక లబ్ధిపై ఎలాంటి ప్రభావం చూపటం లేదు. వేతన పెంపుదల వాటితో నిమిత్తం లేకుండా ఉత్తమ బోధన ఐదింట నాలుగు స్కూళ్లలో జరుగుతోంది. వృత్తిపరమైన మెరుగుదల కార్యకలాపాలలో పాల్గొనేందుకు తమ షెడ్యూలు, ఎలాంటి ప్రోత్సాహకాలు లేకపోవటం ఆటంకాలుగా మారుతున్నాయని టీచర్లు చెప్పారు. ఆర్థిక ప్రోత్సాహకాలు ఉన్నచోట ఎక్కువగా బోధనా సామర్థ్యమెరుగుదలకు హాజరౌతున్నట్లు తేలింది. ఇలాంటి సర్వేల అనుభవాలను విధాన నిర్ణేతలతో పాటు టీచర్లు కూడా పరిగణనలోకి తీసుకొని అవసరమైన మార్పులకు, భవిష్యత్‌తరాలను తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేయాల్సి ఉంది. ☯

## అటెన్‌బరో మరణం



ప్రముఖ హాలీవుడ్ చిత్ర దర్శకుడు అటెన్‌బరో 2014 ఆగస్ట్‌లో మరణించారు. జాతిపిత మహాత్మా గాంధీ జీవిత చరిత్రను 'గాంధీ' పేరుతో విశిష్టమైన సినిమాను తీసి భారతీయుల కు కానుకగా అందించాడు అటెన్ బరో. గాంధీకి సంబంధించి మన దేశంలో అనేక రచనలు వచ్చాయి. ఈ రచనలన్నింటిలోనూ లేని, అనేకులకు గాంధీ గురించి తెలియని అనేక అంశాలను అటెన్‌బరో తన సినిమాలో చూపాడు.

## ప్రొ॥ విజేందర్ శర్మకు నివాళి



ఢిల్లీ యూనివర్శిటీ ఆచార్యులు విజేందర్ శర్మ 2014 ఆగస్ట్ 13న ఢిల్లీలో గుండెపోటుతో మరణించారు. ఢిల్లీ యూనివర్శిటీ అధ్యాపక సంఘానికి నేతృత్వం వహించి, ప్రజాస్వామ్య, వామపక్ష భావజాలంతో పనిచేసే విధంగా ఢిల్లీ యూనివర్శిటీ అధ్యాపకులను చైతన్యపరచిన ఘనత శర్మదే. అనేక ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల పటిష్టతకు ఆయన ఎంతో కృషి చేశారు. సిఐటియు ఇంగ్లీషు మేగజైన్ 'వర్కింగ్ క్లాస్' ప్రచురణ తయారీలో ఆయన సహకారం మరువలేనిది. వామపక్ష వాదిగా ఉంటూ నూతన ఆర్థిక విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థపై, కార్మిక వర్గంపై కల్గిస్తున్న దుష్ట ప్రభావాన్ని తన రచనల్లో, ఉపన్యాసాల్లో విశ్లేషించే వారు. విద్యారంగం పట్ల మంచి అవగాహన కలిగిన విజేందర్ శర్మ ఎస్‌టిఎఫ్ఐ సంఘ ప్రారంభానికి, ఎదుగుదలకు ఎంతో తోడ్పడ్డారు. విజేందర్ శర్మ మరణం పట్ల యుటియఫ్ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తున్నది.




# అందరికీ విద్య అందరి బాధ్యత



దేశ ప్రగతి విద్యతో ముడిపడి ఉంటుంది. విద్యారంగంలో వెనుక బడిన వేళ తిరోగమిస్తున్నదని నిపుణుల మాట. అందరికీ విద్య అన్నది నినాదానికే పరిమితమవుతున్నదని, విద్యావకాశాలు వ్యాపారమయమై, కార్పొరేట్ విద్య కలవారికేనని, దిగువ శ్రేణికి 'కలే'నని, విద్యాహక్కు చట్టం అమలులోనికి వచ్చినా నేటికీ బాలల దరిచేరని విద్యాహక్కు చట్టంంగా మిగిలిపోతున్నదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ విద్యకై చిత్తశుద్ధితో ప్రయత్నించటం లేదని, అందుకే అందరికీ విద్య నేటికీ దేశంలో అందనంత దూరంలో నిలిచి వుందని సామాజిక నిపుణులు ఆందోళన చెందుతున్నారు. నేటి అక్షరాస్యత దినోత్సవం (సెప్టెంబర్ 8 అంతర్జాతీయ అక్షరాస్యతాదినోత్సవం) సందర్భంగా మనమూ విద్యా రంగంలో వాస్తవ పరిస్థితులను పరిశీలిద్దాం....



జి.సి.మధుసూదనరావు

**విద్య అర్థం - నిర్వచనాలు :**

విద్య ఎడ్యుకేర్, ఎడ్యుసెర్, ఎడ్యుకో అనే శబ్దాల నుంచి ఉత్పన్నమైందని అంటారు. ఎడ్యుకేర్ అంటే వృద్ధికి తేవడం, లేదా పెంచడం. ఎడ్యుసెర్ అంటే దారి చూపటం. ఎడ్యుకో అంటే బహిర్గతపరచడం లేదా అభివృద్ధి పరచడం. విద్య అనేది (మానవుని) శిశువులోని అంతర్గత శక్తులను అభివృద్ధి పరచి బహిర్గతం చేస్తుంది. జాతిపిత గాంధీ మాటల్లో... విద్య అంటే మానవుడిలోని శారీరక మానసిక, అధ్యాత్మిక శక్తులన్నిం టినీ పూర్తిగా బహిర్గతపరచం. దేని ద్వారా శీలం ఏర్పడుతుందో మనశ్శాంతి పెంపొందుతుందో, బుద్ధి వికసిస్తుందో, మానవుడు స్వశక్తితో నిలబడగలుగుతాడో అదే విద్య అని స్వామి వివేకానందుడు అంటారు. ఇటువంటి విద్యను పూర్వం బోధనా ప్రక్రియగా భావించే వారు. ఉపాధ్యాయులు విద్యార్థికి విద్య బోధిస్తారు. ఇందులో ఉపాధ్యాయులు క్రియాత్మకంగానూ, విద్యార్థులు నిష్క్రియాత్మకంగానూ వుండేవారు. తరువాతి కాలంలో విద్యారంగంలో మనో విజ్ఞాన శాస్త్రం చేరడంతో బోధనా ప్రక్రియ కాస్తా బోధనాభ్యాసన ప్రక్రియగా మారింది. నేడు జాన్‌డ్యూయి విద్యలో పాఠ్యప్రణాళిక చేర్చడంతో విద్యా వ్యవస్థ శరవేగంతో సమాజాభివృద్ధికై కృషి చేయడం ప్రారంభించింది. అందుకే సమాజం పాఠశాలను నిర్మిస్తే పాఠశాల సమాజాన్ని జాగృతం చేస్తుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

**అందరికీ విద్య ఆవశ్యకత :**

ఒక దేశంలో విద్య సాంకేతిక స్థాయి ఎంత శీఘ్రగతిన పెరుగు తుందో ఆ దేశం అంత వేగంగా పురోగమిస్తుంది. గ్రామీణాభివృద్ధిలో విద్య కీలకమైన భూమిక పోషిస్తుంది. ఆదాయ అసమానతలు తగ్గించ డంలో విద్యయే కీలకం. ప్రజాస్వామ్య విజయానికి, సమగ్రతకు విద్యయే కీలకం. అందుకే అందరికీ విద్య అనేది మొదటిగా జొమ్టీన్, థాయ్ లాండ్‌లో తొంభైదశకంలో మొదలైంది. ప్రతి సమాజంలో ప్రతి ఒక్కరికీ విద్యా లాభాలు అందించాలన్నది ఈ పథకం యొక్క ఉద్దేశ్యం. 2015 నాటికి అందరికీ విద్యను అందించాలని ప్రపంచ దేశాలను యునెస్కో కోరింది. లక్ష్యాలను నిర్దేశించింది. అయితే ఇప్పటి వరకూ 50 దేశాలు మాత్రమే అందరికీ విద్యను అందించాయి. మన దేశంలో 2020 నాటికి అందరికీ విద్య అందే అవకాశం వుందని విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు. అది కూడా ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రణాళికలు, నిధులు కేటాయించిన నాడే సాధ్యమవుతుంది. అప్పటి వరకు రాజ్యాంగంలో ఎన్ని ప్రకరణాలలో విద్యకు చోటు కల్పించినా, విద్యాహక్కు లాంటి చట్టాలు ఎన్ని తెచ్చినా అన్నీ కాగితాలకే పరిమితమవుతాయని విద్యా వేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**విద్యాభివృద్ధికి ప్రభుత్వం నియమించిన కమిటీలు :**

1. విశ్వ విద్యాలయ కమీషన్ లేదా రాధాకృష్ణన్ కమీషన్ (1948-49)
2. సెకండరీ విద్య లేదా మొదలియార్ కమీషన్ (1952 - 53)
3. జాతీయ విద్యా కమీషన్ లేదా కొఠారి కమిటీ (1964- 66)
4. స్వరణ్‌సింగ్ కమిటీ (1976). దేశ సమైక్యత దృష్ట్యా విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చాలని సూచించింది.
5. ఈశ్వరీబాయి పటేల్ కమిటీ (1977)
6. ఆది శేషయ్య సమీక్ష కమిటీ (1977)
7. నూతన జాతీయ విద్యా విధానం (1986)
8. ఆచార్య రామమూర్తి కమిటీ (1990)
9. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి కమిటీ (1992)
10. ప్రొఫెసర్ యశ్‌పాల్ కమిటీ (1993)

**దేశంలో ప్రస్తుతం అమలులో వున్న విద్యా విధానం**

1. **నియత విద్య :** దేశంలోని బాలబాలికలందరు విధిగా విద్యను నేర్చుకోవలసిన విద్యను నియత విద్య అంటారు. దీనిలోని భాగాలు (ఎ) ప్రాథమిక విద్య (బి) సెకండరీ విద్య (సి) ఉన్నత విద్య
2. **అనియత విద్య :** ఇందులో దూరవిద్య, ఓపెన్ స్కూల్. సాక్షర భారత్ మొదలైనవి.

**అందరికీ విద్య సాధించిన ప్రగతి - సమస్యలు :**

దేశంలో అందరికీ విద్యకై ప్రభుత్వాలు పలు చర్యలు చేపట్టడం వల్ల అక్షరాస్యత విషయంలో 1951లో పురుషుల్లో 27.2%, స్త్రీలలో

## బాపుకు నివాళి



ప్రముఖ రేఖాచిత్రకారుడు, సినీ దర్శకుడు బాపు (సత్తిరాజు లక్ష్మీ నారాయణ) 2014 ఆగస్ట్ 31న చెన్నైలో మరణించారు. ముళ్ళపూడి వెంకటరమణ, బాపు ఇరువురూ అపూర్వ స్నేహితులు. వారి దేహాలు మాత్రమే వేరు, ఒకరు రాతగా, ఒకరు గీతగా అద్భుత చిత్రాలను, సినీ కళాఖండాలను ఆవిష్కరించారు. వీరిరువురూ సృష్టించిన "బుడుగు, సీగాన పెసూనాంబ"ను ఎవరైనా మరిచిపోగలరా. రమణీయమైన బాపూ చిత్రాలు కాస్తంత కళాపోషణ ఉన్న ప్రతివారికీ సుపరిచితం. బాపు బొమ్మంటే తెలిగింటి పడుచు ఎంత సహజ సుందరమో ఆమెలో అంతే ఆత్మ విశ్వాసం, సాహసం, సమయ స్ఫూర్తి వంటి ప్రత్యేకతల్ని చూపారు బాపు. పెళ్ళిపుస్తకం, మిస్టర్‌పెళ్ళాం, రాధాగోపాళం సినిమాల్లో హీరోయినే హీరో– రాముడన్నా, రామాయణ మన్నా అమితంగా యిష్టపడే బాపూ సంపూర్ణ రామాయణం, శ్రీరామరాజ్యం వంటి పౌరాణిక సినిమాలను అత్యద్భుతంగా మలచారు. తెలుగింటి చిరునామా అయిన బాపూ కోటానుకోట్ల తెలుగువారి గుండెల్లో గోరంత దీపంగా, తెలుగువారి ముంగిళ్ళలో ముత్యాలముగ్గులా చిరస్థాయిగా నిలిచిపోతారు.



## యు.ఆర్.అనంతమూర్తికి నివాళి

ప్రముఖ కన్నడ రచయిత, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత యు.ఆర్. అనంతమూర్తి 2014 ఆగస్ట్ 22న బెంగుళూరులో మరణించారు. ఆధునిక భారత సాహిత్యంలో అభ్యుదయ వాణిగా తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకున్న లబ్ధ ప్రతిష్ఠుడు అనంతమూర్తి. 1994లో జ్ఞానపీఠ్ అవార్డు పొందారు. 1998లో పద్మభూషణ అవార్డును అందుకున్నారు. కేంద్ర సాహిత్యకాడమీ ఛైర్మన్‌గా చేశారు. సంస్కారం, భావ, భారతీపురా, అవస్థే, దవ్య వంటి అనేక రచనలు జాతీయ, అంతర్జాతీయ భాషల్లోకి అనువదించబడటమేకాక సినిమాలుగానూ నిర్మితమైనాయి. లౌకికవాది అయిన మూర్తి నరేంద్రమోడీ ప్రధాని అయితే ఈ దేశం వదలి వెళ్ళిపోతానని ప్రకటించడం, బెదిరింపులు రావడంతో భావావేశంలో ఆ మాటలు అన్నానని తెలపాల్సి వచ్చింది. ప్రకటించారు. ఆయన మరణ వార్త తెలిసి హిందూమత శక్తులు స్వీట్లు పంచుకుని, టపాసులు పేల్చారట. ఈ దేశంలో వాక్స్వాతంత్ర్యానికి ప్రమాదం ఏర్పడిందనడానికి ఇదొక ఉదాహరణ కాదూ!

8.9% వుంటే మొత్తంగా అక్షరాస్యత 18.33%గా వున్నది. కాని నేడు పురుషుల్లో 80.90%, స్త్రీలలో 64.60%గా వుండి మొత్తం మీద 73%గా వుండటం పురోగమించడమే. కాని నియత విద్య విషయానికి వస్తే డ్రాప్ అవుట్స్ సంఖ్య ఆందోళన కల్గిస్తున్నది. పాఠశాల విద్య పూర్తి చేసిన ప్రతి తొమ్మిదిమందిలో ఇద్దరు మాత్రమే కళాశాలలో చేరుతున్నారని, దేశంలో ఉన్నత విద్యలోకి ప్రవేశించేవారు సుమారు 11% మాత్రమేనని సర్వేలు చెబుతున్నాయి.

ఇక ప్రమాణాల విషయానికి వస్తే దేశ వ్యాప్తంగా అన్ని తరగతుల్లో 'లెక్కల' సబ్జెక్ట్‌లో విద్యార్థుల సామర్థ్యం బాగా తగ్గిపోతున్నది. మిగిలిన వాటిలో కూడా ప్రమాణాలు అంతంత మాత్రమే. ఉదా: 5వ తరగతి విద్యార్థి రెండో తరగతికి చెందిన పుస్తకాన్ని చదవలేక పోతున్నాడు. ఇక సెకండరీ స్థాయి పాఠశాలలకు సంబంధించి ప్రపంచవ్యాప్తంగా 73 దేశాల్లో జరిగిన ప్రతిభాపాటవ పరీక్షలో మన దేశం 71వ ర్యాంకులో వుండటం మన విద్యా ప్రమాణాల దుస్థితిని తెలుపుతున్నది. ఇక ఉపాధ్యాయుల్లో 53% మంది ఉపాధ్యాయులే సకాలంలో పాఠశాలకు వెళ్ళి పాఠాలు చెబుతున్నట్లు, మిగిలిన వారు విద్యా బోధనకు సంబంధం లేని ఇతర వ్యాపకాల్లో వున్నట్లు ఓ సర్వే తెలిపింది.

**విద్యారంగంలో సంస్కరణలు రావాలి :**

విద్య అందరికీ అందాలన్నా, నాణ్యమైన, విలువలతో కూడిన విద్య పిల్లలకు అందాలన్నా ముందుగా ప్రభుత్వం చిత్తశుద్ధితో నిధులు పెంచాలి. ఉపాధ్యాయుల నియామకం చేపట్టాలి. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయాలి. ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ చేపట్టాలి. ముందుగా మారుమూల గ్రామాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించాలి. ఉపాధ్యాయుల 'సర్వీస్' వివాదాలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి. పాఠశాలల తనిఖీ అధికారుల సంఖ్యను పెంచాలి. ఉత్తమ బోధనతో, సమాజ భాగస్వామ్యంతో పాఠశాల అభివృద్ధికై శ్రమించే ఉపాధ్యాయులను గౌరవించాలి. రాష్ట్ర, జాతీయ అవార్డుగ్రహీతలైన ఉపాధ్యాయులకు రాయితీలు కల్పించాలి.

అలాగే ఉపాధ్యాయులకు నిర్వర్తించే శిక్షణా కార్యక్రమాల్లో, పద్ధతుల్లో సంస్కరణ చేపట్టాలి. విద్యాబోధన అన్నది కేవలం వృత్తి, ఉపాధి కల్పన కార్యక్రమం కాదని, తమపై అంతకంటే గురుతరమైన సామాజిక బాధ్యత ఉందని, ఉపాధ్యాయ వృత్తిలో వున్నవారు గ్రహించాలి. తమ బాధ్యత పాఠ్యాంశాలను బోధించడమే అని భావించక, పిల్లలకు విలువలు నేర్పించిననాడే సమాజం వృద్ధి చెందుతుందని ప్రతి ఉపాధ్యాయుడు గ్రహించాలి. సమయపాలన, నిజాయితీ, మంచి మాట, పిల్లల పట్ల మమకారం, వ్యక్తిగత శ్రద్ధ ఉపాధ్యాయులు చూపించడమే తమ వృత్తికి పరమార్థం. అలాగే ప్రజలు కూడా తమ బిడ్డలకు అందుబాటులో వున్న పాఠశాలలను పవిత్ర దేవాలయాలుగా భావించాలి. తమ గ్రామ, తమ బిడ్డల ప్రగతిని ఈ పాఠశాలలే శాసిస్తాయని గ్రహించాలి. పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు చేయూతనివ్వాలి. శ్రద్ధగా విధులు నిర్వర్తించే ఉపాధ్యాయుడిని ప్రోత్స హించాలి. సమయపాలన పాటించని, సరిగా బోధన చేయని ఉపాధ్యాయుడిని తల్లిదండ్రులు ప్రశ్నించాలి. ఇలా తల్లిదండ్రుల్లో చైతన్యం వచ్చిన నాడు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెరుగుతాయి. ఉపాధ్యాయుడు మరింత ఉత్సాహంగా బోధన చేయగలడు. ఇలా ప్రభుత్వం, సమాజం మరియు ఉపాధ్యాయులు నిజాయితీగా తమతమ బాధ్యతలను నిర్వ ర్తించిన నాడే అందరికీ విద్య అందుతుంది. విజ్ఞాన సమాజాన్ని భావి తరాలకు అందించిన వారమవుతాం.

# విద్యారంగం - ఉపాధ్యాయుని పాత్ర



ఎన్.కుమార్ రాజా

సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం. భారత మాజీ రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం. ఆ రోజున ఆయనను స్మరించుకోవడమే కాకుండా, ఆయన ఆశయాలను, విద్యారంగ లక్ష్యాలను సాధించడానికి సమాయత్తమైన రోజుగా ఉపాధ్యాయులు పరిగణించాలి. ఇందుకై ప్రస్తుత విద్యారంగం గురించి, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం గురించి, ఉపాధ్యాయుని పాత్ర గురించి ఉపాధ్యాయులు ఆలోచించాలి. తగిన విధంగా కార్యోన్ముఖులు కావాలి.

విద్యారంగం ముఖ్యంగా పాఠశాల విద్యారంగం ప్రభుత్వ విద్యారంగంలో ఉంటేనే అందరికీ సమానమైన విద్య అందుతుంది. కాని ప్రస్తుత పరిస్థితి భిన్నంగా ఉన్నది. ప్రభుత్వరంగంలోని పాఠశాలలు క్రమేపి క్షీణిస్తూ ప్రైవేట్ రంగంలో పెరుగుతున్నాయి. ప్రభుత్వ విధానాలు ఇందుకు దోహద పడుతున్నాయి. 86వ రాజ్యాంగ సవరణ ద్వారా భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 21-ఎ చేర్చబడినది. దీని ప్రకారం విద్య ప్రాథమిక హక్కుగా గుర్తించబడింది. 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికి ఉచిత, నిర్బంధ విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత అయ్యింది. దీనితో విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చింది. కాని అమలులో మాత్రం వెనుకబడింది. విద్యాహక్కు చట్టం ప్రకారం పాఠశాలల్లో ఎటువంటి ఫీజులు వసూలు చేయరాదు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజుల నిషేధం అమలులో ఉన్నా, ప్రైవేట్ పాఠశాలలు మాత్రం ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రభుత్వ ఉదాసీనత వలన తమ పిల్లలకు ఉచితంగా విద్యను పొందాల్సిన తల్లి దండ్రులు గత్యంతరం లేక ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తూనే ఉన్నారు. విద్య వ్యాపారమైన కాలంలో నాణ్యమైన పాఠశాలలు మాత్రమే మనుగడ సాగించే రోజులు ఇవి. మన రాష్ట్రంలో కేవలం 6% ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మాత్రమే ఐదుగురు ఉపాధ్యాయులున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. మిగిలినవన్నీ ఇద్దరు, ముగ్గురు ఉపాధ్యాయులతో నడుస్తున్నాయి. పాఠశాలలకు భౌతిక వసతులు తగినంత లేకపోవడం, తరగతికి కనీసం. ఒక ఉపాధ్యాయుడు కూడా లేకపోవడం, ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టక పోవడం వంటి కారణాలతో నానాటికి విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది. ఈ పరిస్థితులను చక్కదిద్దకపోగా, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య సరిపడా లేదనే నెపంతో ఉన్న ప్రాథమిక పాఠశాలలను క్రమంగా మూసివేస్తూ ఉన్నారు.

గత దశాబ్దకాలంగా రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పోస్టులు కుదించడం, ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్య శాశ్వత పరిష్కారానికి నోచుకోకపోవడం, వందలాది మండల విద్యాశాఖాధికారులు, ఉప విద్యాశాధికారుల పోస్టులు ఖాళీగా ఉండటం, ఉన్నత పాఠశాలల్లో భాషాపండితులు, వ్యాయామోపాధ్యాయ పోస్టులు అప్‌గ్రేడ్ కాకపోవడం వంటి సమస్యలు ప్రభుత్వ విద్యారంగాన్ని తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. ప్రభుత్వ వివక్షత కారణంగా ఎయిడెడ్ విద్యా సంస్థలు మూసివేత దిశగా పయనిస్తున్నాయి. దశాబ్దాలు గడుస్తున్నా మున్సిపల్ సర్వీస్ నిబంధనలు రూపొందించకపోవడం, పెరుగుతున్న పట్టణ జనాభాకనుగుణంగా మున్సిపల్ పాఠశాలల ఏర్పాటు లేకపోవడంతో ప్రైవేట్, కార్పొరేట్ రంగంలో పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఈ విద్యారంగ సమస్యలకు సత్వర, శాశ్వత పరిష్కారాలు చూపకుండా ప్రభుత్వాలు బడిబాట, బడి పిలుస్తోంది వంటి పేర్లతో మొక్కుబడి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ విద్యారంగ పతనానికి కారణం అవుతున్నాయి.

విద్యారంగంలో సంస్కరణల పేరుతో దేశవ్యాప్తంగా కరికులం సిలబస్‌లో మార్పులు వచ్చాయి. మన రాష్ట్రంలోనూ అన్ని తరగతులకూ నూతన పాఠ్య పుస్తకాలు తయారు చేయబడ్డాయి. పరీక్షా విధానంలోను సంస్కరణలపై ఉత్తర్వులు వెలువడ్డాయి. అయితే ప్రభుత్వ విద్యా శాఖాధికారులకు, ఎస్‌సిఇఆర్‌టి వారికి మధ్య సమన్వయ లోపం, నిర్ణయాలలో జాప్యం కారణండా పదవ తరగతి మూల్యాంకన విధానంలో గందరగోళ పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో అనుసరిస్తున్న నిరంతర సమగ్ర మూల్యాంకన విధానాలు, కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో అమలు జరగడం లేదు. విద్యా సంవత్సరం ప్రారంభమైన రెండు నెలల తర్వాత పాఠశాల పనివేళలు మార్చుతూ వచ్చిన ఉత్తర్వులు ఉపాధ్యాయుల్ని ఆందోళనకు గురి చేస్తున్నాయి. విద్యాహక్కు చట్టం అమలులో భాగంగా పాఠశాలల పనివేళలు మార్చుమని చెబుతున్న ప్రభుత్వానికి ఆ చట్టం ప్రకారం సహపాఠ్యాంశ బోధనకు ప్రత్యేక టీచర్లు నియమించడం, ఉపాధ్యాయ నియామకాలు, ఒక తరగతికి ఒక గది, ఒక టీచరు, ప్రహరీ గోడల నిర్మాణం, మంచి నీరు, టాయిలెట్ సౌకర్యం వంటి వసతుల రూపకల్పనలో శ్రద్ధ కనపరచడం లేదు.

ఈ పరిణామాలను ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. అందరికీ నాణ్యమైన విద్య అందించడం ఒక సామాజిక బాధ్యత. ఇందుకు విరుద్ధంగా డబ్బు వెచ్చించే వారికి నాణ్యమైన విద్య, పేద వర్గాలకు నాసిరకం విద్య అన్నచందంగా ఉన్న ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది కూడా. విద్యారంగ లక్ష్యాలను దెబ్బతీస్తూ, విద్యా ప్రైవేటీకరణను ప్రోత్సహించే విధానాలను త్రిప్పికొట్టడంలో ఉపాధ్యాయుల పాత్ర అనివార్యం అవుతున్నది. విద్యారంగ వికాసమే ఉపాధ్యాయుల సంక్షేమం అనే లక్ష్యంతో ఉపాధ్యాయులు పనిచేయాల్సి ఉన్నది. ఇందుకు ఉపాధ్యాయులు పాఠశాలల్లో తాము బోధిస్తున్న పాఠ్య పుస్తకాలను అధ్యయనం చేయడమే కాకుండా విద్యారంగంలో వస్తున్న పెను మార్పులూ అధ్యయనం చేయాలి. ఉపాధ్యాయ సంఘం పిలుపులకు స్పందించి సంఘ కార్యక్రమాలలో బాధ్యతగా పాల్గొనాలి. వృత్తిపరమైన మెరుగుదలకు దోహదపడే స్వతంత్ర విద్య, శిక్షణలు, సదస్సులూ, గోష్టులూ, మహాసభల్లో పాల్గొనాలి. తమ అభిప్రాయాలు వెల్లడించాలి. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తుల పట్ల మర్యాదపూర్వక సంబంధాలు ఏర్పరచుకోవాలి. ఇందుకై పాఠశాల విధులకు సకాలంలో హాజరవుతూ, సమగ్ర ప్రణాళికతో విద్యార్థుల పట్ల ప్రేమ, వాత్సల్యంతో బోధించాలి. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ ఉద్యమాలలో పాల్గొనాలి. ప్రజలనూ భాగస్వాములను చేయాలి. విద్యారంగ వికాసానికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి సంఘం చేస్తున్న కృషికి ఉపాధ్యాయులందరూ తోడ్పాటు అందించాలి. అప్పుడే ఈ ఉపాధ్యాయ దినోత్సవం సర్వేపల్లి ఆశయాలకు, విద్యారంగ లక్ష్య సాధనకు ప్రతీకగా నిలుస్తుంది.

# ఆదాయపు పన్ను మినహాయింపు గురించి తెలుసుకోవలసిన విషయాలు

జీతాల నుండి ఆదాయపన్ను మినహాయింపు చేయడమనేది జనవరి, ఫిబ్రవరి నెలల్లో చేసేదిగా అధిక సంఖ్యలో ఉద్యోగులు / ఉపాధ్యాయులు మరియు డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులు (డిడిఓ) కూడ భావిస్తున్నారు. ఫిబ్రవరి నెల జీతాల బిల్లులతోపాటు ఫారమ్ 16లో ఆదాయ వివరాలు తెలుపుతూ, చెల్లించవలసిన ఆదాయపు పన్నును జీతం బిల్లులో మినహాయింపు చేస్తున్నారు. ఎక్కువ ఆదాయపన్ను చెల్లించవలసిన వారు రెండు, మూడు నెలల్లో జీతాల బిల్లులో మినహాయింపు చేస్తున్నారు. కాని ప్రతి ఉద్యోగి / ఉపాధ్యాయుడు ఏప్రిల్ నెలలోనే తన ఆదాయాన్ని అంచనా వేసుకొని, తాను చెల్లించ వలసిన ఆదాయపన్నును నెలవారీగా జీతము బిల్లులో మినహాయింపు చేయించుకోవాలి. డిడిఓలు కూడ తన పరిధిలోని ఉద్యోగులు / ఉపాధ్యాయుల ఆదాయపన్ను మినహాయింపు ప్రతినెల జీతంలో మినహాయించాలి.

**అలుగుబెల్లి నర్సిరెడ్డి**

డిడిఓలు ప్రతి మూడు నెలలకొకసారి (క్వార్టర్లీ) తన పరిధిలోని ఉద్యోగుల / ఉపాధ్యాయుల జీతాల నుండి మినహాయించిన పన్నును ట్రెజరీ నుండి బిన్ నెంబర్ తీసుకొని, దాని ప్రకారము 24క్యూ ఫారమ్‌లో ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేయాలి. మొదటి క్వార్టర్ 15 జులై, రెండవ క్వార్టర్ 15 అక్టోబర్, మూడవ క్వార్టర్ 15 జనవరి, నాల్గవ క్వార్టర్ 15 మేలోగా అప్‌లోడ్ చేయాలి. ఇలా 24క్యూ ఫారమ్‌లో అప్‌లోడ్ చేయకపోతే జీతము బిల్లులో చేసిన ఆదాయపు పన్ను మినహాయింపులు 'ఆదాయపన్ను శాఖ' ఖాతాలోకి చేరవు. పన్ను చెల్లించే ఆదాయం 5 లక్షలకు మించిన వారు జులై 31లోగా ఆదాయపన్ను రిటర్న్‌లు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. డిడిఓలు 24క్యూ ద్వారా అప్‌లోడ్ చేసినప్పుడు మాత్రమే ఆదాయపన్ను జమవుతుంది. లేనట్లయితే సంబంధిత ఉద్యోగులకు / ఉపాధ్యాయులకు పన్ను చెల్లించలేదనే నోటీసులు వస్తాయి.

1961 ఆదాయపు పన్ను చట్టం ప్రకారము, ఆదాయపు పన్ను చెల్లించవలసిన బాధ్యత ఆదాయము పొందుతున్న వ్యక్తులపైనే ఉంటుంది. 24క్యూ ఫారమ్‌లో అప్‌లోడ్ చేసే బాధ్యత డిడిఓలపై ఉంటుంది. పాఠశాల విద్యలో మండల విద్యాధికారులు మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డిడిఓలుగా ఉన్నారు.

## చట్టంలోని కొన్ని అంశాలు

1. Tax has to be deducted from the salary paid as per sec.192 of income tax.
2. Tax has to be calculated on the estimated income, after giving credit to the TDS already made, the amount of tax to be divided by the number of months for which employee has rendered the service during the financial year (if whole year divide by 12). The resultant amount shall be the amount of TDS (Tax deduction at source) to be calculated each month.
3. All Computerization and tax information network is based on unique numbers TAN and PAN as links. Returns and tax payments are linked up using TAN and PAN. Hence it is necessary to quote TAN of deductor (DDO) on Returns and PAN of all deductees in all TDS statements.

ఆదాయపు పన్ను చెల్లించవలసిన ఉద్యోగులు / ఉపాధ్యాయుల జీతాల నుండి ఇప్పటి వరకు పన్ను మినహాయింపు చేయనట్లయితే ఈ సెప్టెంబర్ మాసం నుండైనా మినహాయింపు చేయాలి. ప్రతి మూడు నెలలకొకసారి 24క్యూ ఫారమ్‌లో ఆన్‌లైన్ అప్‌లోడింగ్ ఆదాయపు పన్ను ప్రాక్టిషనరు ద్వారా చేయించుకోవచ్చును. ఇట్టి ఖర్చును పాఠశాల నిధుల నుండి భరించవచ్చును.

## రేషనలైజేషన్‌లో పోస్టుల రద్దు తగదు

రాష్ట్ర ప్రభుత్వం "బడిపిలుస్తోంది" అనే కార్యక్రమంలో పిల్లల్ని చేర్పించమని ఒకవైపు చెబుతూ మరోవైపు 20లోపు విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలు రద్దు చేయడం, రేషనలైజేషన్ పేరుతో టీచర్ పోస్టులు రద్దు చేయడం సరైన చర్యకాదని వెంటనే ఈ ప్రక్రియ నిలుపుదల చేయాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి డిమాండ్ చేశారు. జిఓ 55 ప్రకారం రేషనలైషన్ ఉన్నత పాఠశాలలను దెబ్బతీస్తుందని, సదరు జిఓ రద్దు చేయాలన్నారు. ఉన్నత పాఠశాలలు తెలుగు, ఇంగ్లీషు మీడియం రెండు సెక్షన్లుగా పరిగణించాలన్నారు. అనంతరం పట్టణశాఖ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పలు పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2013లో బదిలీలు పొంది రిలీవ్‌కాని వారిని వెంటనే రిలీవ్ చేయాలన్నారు. 398 స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, 10వ పీఆర్‌సీని అమలు చేయాలని, పండితుల, పిఇటిల అప్‌గ్రేడేషన్ చేయాలని కోరారు. పాఠశాల టైమింగ్స్, నూతన పరీక్షల విధానాలపై ఉపాధ్యాయ సంఘాలతో, విద్యారంగ మేధావులతో చర్చించి అమలు చేయాలన్నారు. కంప్యూటర్ విద్యను టీచర్లు బోధించాలనడం సరైంది కాదని గతంలోవలెనే కంప్యూటర్ ఫ్యాకల్టీని నియమించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎన్.నరసింహులు, జిల్లా గౌరవాధ్యక్షులు మహమ్మద్ జిలాన్, అధ్యక్షులు నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరప్ప, ఆడిట్ కన్వీనర్ సాయినాథ్‌బాబు, నగర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రామకృష్ణ, జనార్ధన్, నాయకులు క్రిష్ణయ్య, ఆదిశేషు, శ్రీనివాసులు, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలల్లో వసతులపై మహిళా టీచర్ల బృందం సర్వే

జిల్లాలో 7 మండలాల్లో మహిళా టీచర్లు, బాలికలు ఎక్కువ సంఖ్యలోగల పాఠశాలలను యుటియఫ్ మహిళా టీచర్ల బృందం పర్యటించి ఎదుర్కొంటున్న సమస్యలను క్రోడీకరించింది. గుర్తించిన సమస్యలలో 54 పాఠశాలలకుగాను ఏ పాఠశాలలో కూడా రన్నింగ్ వాటర్ సౌకర్యం లేదని, 43 పాఠశాలల్లో వినియోగంలో లేవని గుర్తించింది. ఇప్పటికీ బాలికలు, మహిళా టీచర్లు టాయిలెట్స్‌లేవని, మంచినీరు బోర్లు కూడా లేవని, త్రాగడానికి వినియోగంలో నీరు లేదని సర్వేలో తేలింది. ఈ పరిస్థితుల్లో ఎక్కువమంది విద్యార్థినులు ఉ॥ 9 గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు మంచినీరు తాగడం లేదు. 7 మండల కేంద్రాలలోను మండల రిసోర్సు భవనాలలో గల మరుగు దొడ్లు పాఠ్యపుస్తకాలు భద్రపరిచేవిగా మారాయని, వృత్యంతర శిక్షణలు, టెలికాన్ఫరెన్స్‌లు, ఉపాధ్యాయుల సమావేశాలు జరిగేటప్పుడు పడే అవస్థలు వర్ణనాతీతమని సర్వేలో తేలింది. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు స్పందించి మరుగుదొడ్లు వినియోగంలోనికి వచ్చే విధంగా ఒక శాశ్వత వ్యవస్థను నిర్వహణ కోసం నియమించాలని మహిళా టీచర్లు, విద్యార్థినులు యుటియఫ్ నాయకత్వాన్ని కోరారు. ఆర్‌విఎం ప్రాజెక్ట్ అధికారి దృష్టికి వినతులు అందజేశారు.

# పిడిఎఫ్ ఎమ్మెల్సీల ప్రశ్నలు, ప్రాతినిధ్యాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈ బడ్జెట్ సమావేశాలు చాలా కీలకమైనవి. కేవలం జమాఖర్చులకి సంబంధించినవి కావివి. కొత్త రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం చేస్తున్న ఆలోచనలకివి అద్దం పట్టాయి. అన్ని రంగాలతోపాటు విద్యారంగం పట్ల కూడా ప్రభుత్వ విధానాల్లో కొంత స్పష్టత కన్పించింది.

బడ్జెట్ సమావేశాలకి ముందే ప్రభుత్వం వివిధ రంగాలపై శ్వేత పత్రాలు విడుదల చేసింది. విద్యారంగాన్ని, ఆరోగ్య సామాజిక రంగాలతో కలిపి ఒక శ్వేత పత్రం విడుదలయింది. సహజంగానే గత 10 సంవత్సరాల్లో విద్యారంగం-మరీ ముఖ్యంగా పాఠశాల విద్యారంగం ఎంత పతనమైందీ ఈ పత్రం తనదైన శైలిలో వివరించింది. అక్షరాస్యతలో వెనకబడడానికి, పాఠశాల నమోదులో 12వ స్థానంలోనే నిలిచిపోవడానికి, విద్యాభివృద్ధి సూచిక (ఇడిఐ)లో మనం 17వ స్థానంలో వుండటానికి సిగ్గుపడాల్సి వుందని ఈ పత్రం పేర్కొంది.

వి.బాలసుబ్రహ్మణ్యం, MLC
PDF డిప్యూటీ ఫ్లోర్ లీడర్

మరి ఏం చెయ్యాలి? ప్రభుత్వం ఏం చెయ్యదల్చుకొంది? అనేవి ఖచ్చితంగా నేరుగానే తెలుగు దేశం ప్రభుత్వం కొంత స్పష్టతతోనే పేర్కొనట్టు కన్పిస్తోంది.

ఈ నేపథ్యంలో 'ప్రొగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్'గా వున్న ఆరుగురు ఎమ్మెల్సీలం పలు స్థాయిల్లో మన అభిప్రాయాలు చెప్పాము. కొంత ఒప్పించే ప్రయత్నం చేశాము. కొన్ని ప్రమాదాల్ని శంకించి సరిదిద్దే ప్రయత్నం చేశాము.

ఇందుకోసం మొదట విద్యాశాఖమంత్రి గంటా శ్రీనివాసరావుతో సుదీర్ఘంగా చర్చించాము. ప్రాథమిక పాఠశాలలు ప్రస్తుతం పతనావస్థలో చేరుకొంటున్నాయని పెద్ద ఎత్తున సంస్కరించకపోతే ఇవన్నీ మూత పడుతాయని తెలిపాము. ఆధునిక అవసరాలకు, ప్రజల ఆకాంక్షలకు తగినట్లు అన్ని హంగులతోగల పెద్ద ప్రాథమిక పాఠశాలల్ని నిర్మించాలని, ఆంగ్లానికి ప్రాధాన్యతనిచ్చి ఆంగ్ల ఉపాధ్యాయులను నియమించాలని, పూర్వ ప్రాథమిక విద్యను జోడించి పిల్లలు ఆ పాఠశాలలకు వచ్చేందుకు రవాణా సదుపాయం కూడా ఏర్పర్చాలని కోరాము. దీనిపై ఒక బ్లూప్రింట్ ఇవ్వగలమని తెలిపాము. ప్రభుత్వం కూడా ఈవైపు ఆలోచిస్తున్నదని ఒక స్పష్టతకు త్వరలో వస్తామని మంత్రి తెలిపారు.

విద్యారంగం పలు పథకాలతో, పలు శాఖలతో, పలు విద్యా సంస్థలతో, యాజమాన్యాలతో గందరగోళంగా వుందని వీటి మీద సమన్వయంతోపాటు సమగ్రమైన ఒక దృక్పథం ప్రణాళిక అవసరమని, మారిన పరిస్థితులకనుగుణంగా ఎలాంటి విద్యా విధానం అవసరమో ఒక నిపుణుల కమిటీ ద్వారా నిగ్గుతేల్చాలని చిరకాలంగా మనం కోరుతున్నాము. ఇదిగో, అదిగో అంటూనే కాంగ్రెస్ ప్రభుత్వం కాలక్షేపం చేసి వెళ్ళిపోయింది. దీన్ని కూడా మంత్రికి చెప్పాము. ముఖ్యమంత్రి కూడా దీనికనుకూలంగా స్పందించారు.

అలాగే ఉమ్మడి సర్వీస్‌రూల్స్ ప్రతిదానికీ ప్రతిబంధకంగా తయారయ్యాయి. వీటికి మూడు మార్గాలు చెప్పాము. ఒకటి ప్రభుత్వ పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల మధ్య ఒప్పందం కుదుర్చుకోవడం, రెండోది ప్రభుత్వ పాఠశాలల్ని పంచాయితీరాజ్‌లో విలీనం చేయడం, మూడవది ఢిల్లీలో ప్రయత్నించడం ఏమైనా దీనిపై సీరియస్ ప్రయత్నం జరిగి తీరుతుంది.

ప్రభుత్వ బదిలీలు చెయ్యడం, రెగ్యులర్ బదిలీలు ఆపెయ్యడం, రేషనలైజేషన్‌కి పూనుకోడం ఒక ఆనవాయితీగా మారింది. తెలుగు దేశం ప్రభుత్వం కూడా సర్కారు బదిలీలకు తలుపులెత్తేలా వుంది. ప్రభుత్వం ఈ యేడాది బదిలీలే వద్దంటుంది. బదిలీలు చేస్తే అన్ని మండలాల్లో సమానంగా ఖాళీలుండేలా చెయ్యాలంటుంది. బదిలీలు చేస్తే రేషనలైజేషన్ తప్పదంటుంది. ఈ నేపథ్యంలో ఈ యేడాది అన్నీ ఆపేసి తిరిగ్గా డిఎస్‌సి నియామకాలతోపాటు మే నెలలో చేసుకొంటే బావుంటుందనేది సంఘాలు సైతం చేస్తున్న ఆలోచన. కానీ రేషనలైజేషన్ తప్పనిసరైతే ఎలా అనే సమస్య మనముందు వుండనేవుంది. పిడిఎఫ్ ఎమ్మెల్సీల కూడా మే నెలకి వాయిదా వేద్దామని ఒత్తిడి తెచ్చాము.

మంత్రితో జరిగిన చర్చల్లో ఎన్ని ఖాళీలు డిఎస్‌సిలో చూపుతున్నారో అన్ని అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల పోస్టులివ్వాలన్నాము. అంగీకరించారు. అలానే ఫైలు నడిచింది. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారు కోతవేసి 7వేలతో సరిపెట్టారు. ఇప్పుడా 7వేలు ఎక్కడిస్తారు? ఎక్కడ ఖాళీ ఉంచుతారు? గత సంవత్సరం బదిలీ అయి రిలీవు కాని వారి స్థానాలు సైతం ఖాళీ చూపించి అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించి వారిని రిలీవు చెయ్యమని కోరాము.

డిఎస్‌సి నియామకాలపై చాలా చర్చ జరిగింది. మున్సిపల్ పోస్టులు, గిరిజన సంక్షేమశాఖ పోస్టులు కలపాలని ఆయా మంత్రుల్ని కూడా ఒత్తిడి చేశాము. కానీ ఆ శాఖలు కదలడం కనాకష్టంగావుంది. మంత్రి నారాయణ చొరవతో మున్సిపల్ శాఖ వారు కొంత స్పందించారు. సెప్టెంబర్ 5దాకా ఈ శాఖలు "ఊ, ఆ" అంటూనే ఉన్నాయి. ఇప్పుడు ఆర్థిక శాఖ వారు 7000లతో సరిపెట్టుకొమ్మంటున్నారు. ఈ నిర్ణయం వెలువడేటప్పటికి శాసనమండలి ముగింపు దశకొచ్చింది. అలాగే బిఇడి వారికి కూడా ఎస్‌జిటి పోస్టులుకు అవకాశమిస్తామని తెలుగుదేశం మేనిఫెస్టోలో పేర్కొంది. కొన్ని రాష్ట్రాలు ఈ రాయితీ తెచ్చుకొన్నారు. మరోవైపు డిఇడి వారు కోర్టుల నుంచి అనుకూల ఉత్తర్వులు తెచ్చుకొన్న నేపథ్యం వుండనేవుంది. బిఇడిలకు అవకాశం ఇవ్వాలని కోరాము. అర్హతా వయస్సు 50 సం॥కు పెంచాలని మంత్రికి చెప్పాము. అక్కడికక్కడే అంగీకరించారు.

హైస్కూళ్ళలో కంప్యూటర్ విద్య, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం అటు మంత్రివర్గం, ఇటు శాసనమండలిలోనూ పలుమార్లు ప్రస్తావించాము. ప్రత్యేక ప్రశ్నవేసి ఒప్పించాము. ప్రభుత్వం సూత్రప్రాయంగా కంప్యూటర్‌విద్యను కొనసాగించాలని నిర్ణయించింది. ఇప్పుడున్న కంప్యూటర్లు కాలం చెల్లినవని మంత్రి శాసన మండలిలో చెప్పారు. అట్లాగని ఉన్నవి ఏం చేస్తారని ప్రశ్నించాము. ఏజెన్సీలను పిలిచి మాట్లాడి మూడు దశల ప్రాజెక్టుకు వారినే ఇన్‌స్ట్రక్టర్లను నియమించమని చెప్పడం ఒక పద్ధతి. ప్రభుత్వమే నడపడం మరో పద్ధతి. మొదటిది కాకుంటేనే రెండవదంటుంది ప్రభుత్వం. కేరళ తరహాలో 10వ తరగతిలో కూడా కంప్యూటర్ పరీక్ష వుడేలా మన స్కూళ్ళను తీర్చిదిద్దాలని అప్పుడే 'ఐటి హబ్'లకు అర్థం వుంటుందని చెప్పాము. ఎలా నడపాలనే తర్కం వున్నా నడపాలని మాత్రం నిర్ణయం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో వాచ్‌మెన్‌లు, పారిశుధ్యం పెద్ద సమస్యగా వున్న విషయాలు, దీనిపై చాలా చర్చ చేశాము. ప్రత్యేకంగా పంచాయితీరాజ్ శాఖామంత్రిని కూడా కలిశాము. ఆయన కూడా బాగా స్పందించారు. చివరకు

ప్రాథమిక పాఠశాలలకు రూ.1000/-లు, ప్రాథమికోన్నత పాఠశాలలకు రూ.1500/-లు, ఉన్నత పాఠశాలలకు రూ. 2500/-లు నెలకు విడుదల చేశారు. ఎలాగో ఆర్‌విఎం, ఆర్‌ఎంఎస్‌ఏ పథకాల నుంచి సైతం కొంత నిధి హెడ్మాష్టర్ చేతికిస్తున్నారు. అన్నీ కలిపి రూ.4000-5000/-లతో ఒక వాచ్‌మెన్, స్వీపర్ పోస్టు ఇస్తే సరిపోతుందని ప్రతిపాదించాము. రేషనలైజేషన్ ద్వారా కూడా కొన్ని పోస్టుల్ని సర్దవచ్చునని చెప్పాము. దీన్ని పంచాయితీరాజ్, విద్యాశాఖ సమన్వయం చేసుకొనేలా ఒత్తిడి తెచ్చి పరిష్కరించాల్సివుంది. కొంచెం దారి దొరికిందనిపిస్తోంది.

ఈ సమేశాల కాలంలో అటు సభలోనూ, బయటా ఎక్కువ శ్రమించింది ఎయిడెడ్ విద్యా సంస్థల వయోపరిమితి పెంపు గురించి. దీనిపై ముఖ్యమంత్రిని కలిశాము. విద్యాశాఖామంత్రితో మాట్లాడాము. మంత్రివర్గ సమావేశం ముందు మంత్రులందరితో ఈ డిమాండ్ చేశాము. అధికార్లను సరేసరి. చివరికి మంత్రివర్గ ఆమోదం పొందింది. ఇప్పుడిది ఆర్డినెన్సుగా రావాలి. యాక్ట్ సవరించాల్సిరావడం దీనికున్న సమస్య. సమావేశాల్లోగా యాక్ట్ సవరణ సాధ్యంకాలేదు. అధికార్ల సహకారం నామమాత్రంగావడం పెద్ద సమస్యగా వుంది. విద్యాశాఖ అన్నింటా నత్తనడక నడుస్తోంది. ఏమైనా దీన్ని త్వరలో సాధించి తీరుతాం.

ఈ క్రమంలో సెప్టెంబర్ 6న ముఖ్యమంత్రి శాసనమండలికి వచ్చినప్పుడు గురుకుల పాఠశాలల పదవీ విరమణపై కూడా హామీ పొందాం. రాష్ట్ర విభజన తర్వాత ఈ సొసైటీల్లో ఉద్యోగుల విభజన జరగకపోవడం సమస్యగా వుంది. వీలున్నంత త్వరగా సాధించాలి.

పండితుల, పిఇటిల అప్‌గ్రేడేషన్‌పై మంత్రితో వివరంగా చర్చించాము. తొలి ప్రాధాన్యతనిచ్చే అంశాల్లో ఒకటిగా ప్రస్తుతం ఇది వుంది. అప్‌గ్రేడేషన్ ఆలస్యమైనా 11,12 జిఓల సవరణ ముందు చెయ్యాలని కోరాము. రెండూ కలిపి త్వరగా చేస్తాం గదా అని ప్రభుత్వ వాదం. చేస్తే మంచిదే. మంత్రి చాలా స్పష్టంగా సానుకూలంగా వున్నందువల్ల ఇది కూడా త్వరలో ఒక కొలిక్కి రావచ్చు. ఎన్ని పోస్టులు అప్‌గ్రేడ్ చేస్తారు? ఏ కొలమానంతో ఈ సంఖ్యను నిర్ధారిస్తారు? అనేది చూడాల్సివుంది. దశలవారీగానైనా అన్నిటినీ అప్‌గ్రేడ్ చెయ్యడం మన డిమాండ్.

10వ తరగతి పరీక్షలపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి అస్పష్టంగా, అశాస్త్రీయంగా వుంది. అరకొర సంస్కరణలతో సరిపెట్టారు. మొండిగా కూడా వ్యవహరించారు. తెలంగాణాను చూసి నేర్చుకోవాల్సింది ఎంతైనా వుంది. చివరకు కొత్త పుస్తకాలు కొత్త ప్రశ్నాప్రతం అని తేల్చారు. ఇప్పటికే విద్యా సంవత్సరం సగానికొచ్చిందని ఊరుకున్నాం. సమగ్రమైన అధ్యయనం, శాస్త్రీయమైన విధానం లేకుండా అకడమిక్ నిర్ణయాల్ని హడావుడిగా తీసుకోవడం రాష్ట్రానికి మంచిదిగాదని స్పష్టం చేశాం. అన్‌ఎయిడెడ్ స్కూళ్ళ ఒత్తిడికూడా వుందా అనే అనుమానం కల్గుతుంది.

మున్సిపల్ సర్వీస్‌రూల్స్‌పై మాట్లాడాము. కష్టపడి జిఏడికి పంపారు. అదీ మంత్రి చొరవతో అక్కడి నుంచి రావల్సివుంది.

మోడల్ స్కూల్స్‌పై ఈ సమావేశ కాలంలో చాలాసార్లు ప్రాతినిధ్యాలు చేశాము. విద్యాశాఖ అధ్వాన్నపు పనితీరు వల్ల వీరి నియామకాలు నిలిచిపోయాయి. విద్యాశాఖమంత్రి చొరవ తీసుకోవడంతో ఒక కొలిక్కి వచ్చాయి. ఇక వీరి సర్వీస్ రూల్స్ ఫైనల్ స్టేజికి వచ్చాయి. కాంట్రిబ్యూటరీ పెన్షన్, సర్వీస్ రిజిష్టర్ల సమస్య కమీషనర్ చొరవ తీసుకొని ఒక రూపానికి తెచ్చారు. మోడల్ స్కూళ్ళ సంఘంతో కలిసి పిడిఎఫ్ ఎమ్మెల్సీలము ఈ ప్రాతినిధ్యాలు చేశాము. ఏమైనా మోడల్ స్కూళ్ళను పట్టాలెక్కించడం, ఇన్‌సర్వీస్ టీచర్ల సమస్యల్ని గట్టెక్కించడం కొంచెం ఒప్పిగా చెయ్యాల్సినట్టుంది. అంత సులభంగా లేదు. స్కూళ్ళు పెట్టడం మీద, బిల్డింగులు కట్టించడం మీద వున్న శ్రద్ధలో సగం శ్రద్ధ వున్నా ఈ స్కూళ్ళు ఇలా వుండేవిగాదు.

ఇవిగాక సమీకృత హాస్టళ్ళు, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు సంక్షేమ నిధి, రాజీవ్ స్వగృహ పథకం, ద్రవిడ యూనివర్శిటీ, ప్రైవేట్ స్కూళ్ళలో ఫీజులపై నియంత్రణ, వివిధ యాజమాన్యాల కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ, గురుకులాల్లోని అడ్‌హాక్ టీచర్ల సమస్య, పాలిటెక్నిక్ కాలేజీల్లో సీనియర్ కాంట్రాక్ట్ లెక్చరర్ల పునర్నియామకం, ఐటిడిఏ స్కూళ్ళు, ఐటిడిఏ వారి మినీ గురుకులాలు, జలమణి పథకం, పాఠశాల విద్యామండళ్ళు, పంచాయితీరాజ్ శాఖచేత పాఠశాల భవనాల నిర్వహణ లాంటివి చాలా చర్చకు పెట్టాము. ప్రాతినిధ్యాలు చేశాము.

ఉన్నత విద్యాశాఖలో ఆర్‌యుఎస్‌ఏ పథకం వచ్చింది. అది మన ఎస్ఎస్ఏ, ఆర్‌ఎంఎస్‌ఏ లాంటి పథకం. దీన్ని కూడా ఎస్ఎస్ఏలాగా మారిస్తే దండగమారి ఖర్చులు పెడితే అన్యాయమైపోతామని చెప్పాము. ఒక ప్రణాళికతో, మంచి కొత్త కోర్సులు ప్రారంభించి, అన్ని హంగులు గల మంచి డిగ్రీ కళాశాలల్ని పెట్టేలా ఈ పథకం వుండాలని కోరాము. రాష్ట్ర విభజన వల్ల ఈ పథకం రూపు రేఖలు మారేలా వున్నాయి. కేంద్రంలో కొత్త ప్రభుత్వం రావడం కూడా దీనికి తోడయింది. మన ప్రాతినిధ్యం పెరిగితే ఇది న్యాయంగా అమలవుతుంది.

ఇవన్నీ విద్యారంగ విషయాలు, ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా ఈ రంగంపై ఎంతకృషి చేశామో, ప్రాతినిధ్యాలు జరిపామో ఇతర రంగాల సమస్యలు, సామాజిక సమస్యలు, నిరుపేదల, చిరుద్యోగుల సమస్యలకు కూడా అంతే ప్రాధాన్యతనిచ్చాము. అది కొవ్వాడ న్యూక్లియర్ ప్రాజెక్టుగావచ్చు, హింద్రీనీవా ప్రాజెక్టుగావచ్చు; అది ఐకెపివిఓఏల జీతాల సమస్యగావచ్చు, అంగన్వాడీల మనుగడ సమస్యగావచ్చు, కండలేరు నీళ్ళు చిత్తూరుకివ్వడంగావచ్చు, ప్రకాశం శనగ రైతుల దైన్యమే గావచ్చు, దేవాలయ భూముల సమస్యలేగావచ్చు, ఉత్తరాంధ్ర మత్స్యకారుల కష్టాలేగావచ్చు దేన్నీ స్పృశించకుండా, ప్రశ్నించకుండా వుండలేదు.

ఈ సమావేశాల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు తన ప్రత్యేకతను, విలక్షణతను కూడా చాటుకోగల్గింది. కొన్ని విలువల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోని ఎమ్మెల్సీలంగా కూడా వ్యవహరించగలిగాము. శాసనమండలిలో విద్యారంగంపై చర్చకు పాలకప్రతిపక్షాలను కాదని పిడిఎఫ్ ఎమ్మెల్సీతో చర్చ ప్రారంభించడం ఉపాధ్యాయులందరికీ గర్వకారణం. మండలి ఉపాధ్యక్షుడి ఎన్నికల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు నిక్కచ్చితనం అందరి మన్ననలు చూరగొన్నది.

కానీ రెండంశాలు మనం మరవరాదు. ఈ సమావేశాల్లో తెలుగుదేశం ధోరణి మళ్ళీ పాత సంస్కరణల యుగాన్ని స్వర్ణయుగంగా కీర్తించుకొనేలానే వుంది. రెండవ దశ సంస్కరణల్ని భుజకీర్తులుగా చూపుకోవడం, సుజల స్రవంతిలాంటి పథకాల్ని కార్పొరేట్లకప్పజెప్పడం అట్టడుగు అత్యవసరాల్ని వదిలేసి సింగపూర్, చికాగో అంటూ ఆకాశ విహారం చెయ్యడం ప్రమాదకరమైనవి. జాగ్రత్తపడకుంటే కష్టాలు తప్పవు.

ఎమ్మెల్సీలతో అన్నీ జరిగిపోవు. ఉద్యమాలు, సంఘాలు మాత్రమే అంతిమ పరిష్కారాల్ని సాధించగలవు. ఇటీవల ప్రభుత్వాలు సంఘాలతో చర్చించడం, ప్రజాస్వామ్యయుతంగా నిర్ణయాలు తీసుకోవడం బాగా తగ్గింది. విద్యారంగంలో తీవ్రమైన మార్పులు తీసుకొస్తున్న తరుణంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా మేము వీటి వెంటవుండే వారమే తప్ప వీటికి ప్రత్యామ్నాయం మాత్రం ఎప్పటికీ కాబోము.

# ఆకాశంలో విహరించకండి - నేలమీద గట్టిగా నిలబడండి

పెద్దపెద్ద మెగాసిటీలు, స్మార్ట్ సిటీలు వుండనీయండి లేకపోతే లేకపోనీండి. మాటవున్నక్కి మంచినీళ్ళు, డ్రైనేజి, మరుగుదొడ్లు ఇవ్వండి.

ఐటి హబ్‌లను గురించి మేమాలోచించలేము. మీరిస్తే మాకభ్యంతరమూలేదు. మా స్కూళ్ళలో కంప్యూటర్లకి ఆపరేటర్లు లేరు. దయచేసి దాన్ని గురించి ఏమైనా ఆలోచించండి.

విజ్ఞాన సమాజాన్ని మీరనుకొన్నట్టు నిర్మించండి. ఆహ్వానిస్తాం. కానీ మొట్టమొదట మా ప్రాథమిక పాఠశాలల్ని చూడండి. అవి శిథిలదేవాలయాలకన్నా దారుణంగావున్నాయి. వాటిని గాడిలో పెట్టండి.

హెల్త్ టూరిజం గురించి ఎన్ని చర్చలైనా జరపండి. ఎన్నికలలైనా కనండి. దయయుంచి మా పి.హెచ్.సి.ల్ని ఇద్దరు డాక్టర్లతో 24 గంటలు పనిచేయించగలరేమో చూడండి.

సింగపూర్‌లు, జపాన్‌లు మాకు చూపించనక్కరలేదు. శ్రీలంక, బంగ్లాదేశ్‌లతో పోల్చినా మనం వెనకబడివున్నాం. హెచ్.ఆర్.డి.లో శ్రీలంక 0.7కు దగ్గరుంటే మనం 0.5ని దాటడానికి కష్ట పడుతున్నాం. పెద్దపెద్ద వాటితోపోల్చుకోవద్దు. చిన్నచిన్న వాటితోపోల్చుకోండిచాలు.

మైక్రోసాఫ్ట్ కంపెనీ సి.ఇ.వో.లుగా మాబిడ్డలందరూ కావాలని మాకేమీ కోరికలేదు. ఏవైనా టవున్లకెళ్ళి లేబర్‌గానో, భవన నిర్మాణకార్మికులుగానో అపార్ట్‌మెంట్ల దగ్గర వాచ్‌మెన్లుగానో వుండాలని మాత్రం మేము కోరుకోడం లేదు. చిన్నచిన్న పనుల్ని, నిపుణతో కూడినపనుల్ని చేసుకోగల్గితే చాలు. అలాంటి దారి ఏదైనా మాకు చూపండి.

జెనిటిక్ మోడిఫైడ్ విత్తనాలు మాకవసరంలేదు. గోరుచిక్కుడు విత్తనాలతో, పంటతో అనంతపురం ముఖ చిత్రం మారుతుందని ఒక యూనివర్సిటీవారు చెపుతున్నారు. అలాంటి చిన్న విషయాల్ని మాట్లాడండి.

చిరునామా గల్లంతయ్యే వ్యవహారాలు మాకొద్దు. మనం మనంగా వుందాం.

అంతరిక్షంలోకి ఆలోచనలు దూసుకెళితే వెళ్ళనివ్వండి. పాదాలు మాత్రం భూమికి గట్టిగా తన్నుకొని నిలబడండి.

సంక్లిష్టంగా ఆడంబరంగా మోడ్రనిక్‌గా ఉండే జీవితం మాకొద్దు. నిరాడంబరంగా, వాస్తవాలకు దగ్గరగా, ప్రకృతికి దగ్గరగా, సరళంగా వుండే జీవితాల్ని మేము కోరుకొంటున్నాము.

(బడ్జెట్‌పై ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం చురకలు)

**కవిత**

## చేసారు చట్టబద్ధం దోపిడి

-మూడగాని మధు

నలిపేసారు పల్లె నవనాడులు
చిదిమేసారు శ్రామిక బతుకులు
చేసారు చట్టబద్ధం దోపిడి
యథేచ్ఛగా చేస్తున్నారు గారడి....
బెల్టుషాపులు బందేనని
కళ్ళముందె సీసాలుంచి
రే-పగలు తాగేటట్లు
టార్గెట్లు నిర్దేశించి
స్లోపాయిజన్ యువతకు ఇచ్చి
ఆలిమెడలో పుస్తెలు తెంచి ॥నలి॥
కార్పోరేట్ ఆసుపత్రుల కోసం
పథకాలెన్నో సృష్టించారు
సర్కారి దవఖానాలను
పీనుగులాగ మార్చేసారు
రోగికి చేరువ వైద్యం లేదు
ఆకుపసర అడ్రస్సు లేదు
మంచం పట్టిన కూలివానికి
వైద్యం దొరికే చోటే లేదు... ॥నలి॥
యంత్రాలొచ్చి పనులను మింగి
వలస పనులకెళ్ళి చేరెను నింగి
ఎట్టి చాకిరి ఎంతచేసిన
చదువు సంధ్యలు ఎండమావులే
సర్కారు బడిలో వసతులుండవు
ప్రైవేట్ బడిలో ఫీజులందవు
సేవలన్ని ప్రైవేట్ అంట
త్రాగే నీరుకు రేటేనంట
సహజ వనరులను లూటిచేసి
బడాబాబుల పరంచేసి
వ్యాపారమయం సేవలన్ని
దోచుకొనుటకే ఈ దారులు అన్ని... ॥నలి॥
మగతా పనులు కుదర్చిపెట్టె
దళారి దందా బాగాపెరిగెను
వొల్లు పులిసెలా పాటుపడిన
చమట నీటిలో వొల్లుకరిగిన
మింగ మెతుకుకు పైసావుండదు
రవిక గుడ్డకు గతిలేదు
పచారి ధరలు తెగపెంచారు
దళారి వర్గం భొంచేసారు ॥నలి॥

## క్రొత్తగా సర్వీస్ రూల్స్ రూపొందించి ఎంఇఓ పోస్టులు భర్తీ చేయాలి

రాష్ట్ర విభజన నేపథ్యంలో సర్వీస్ రూల్స్ రూపొందించి ఎంఇఓ, డైట్ లెక్చరర్ల పోస్టులు వెంటనే భర్తీకి చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులకు ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో 664 ఎంఇఓ పోస్టులలో 564, డివైఇఓ 91గాను 79, డైట్ లెక్చరర్లు 91 గాను 79 ఖాళీగా ఉన్నాయి. వీటిలో లోకల్ కేడర్‌కాని ఎంఇఓ, డైట్ లెక్చరర్ల పోస్టులకు నూతనంగా సర్వీస్ రూల్స్ రూపొందించాల్సి ఉంది. విద్యాశాఖలో గెజిటెడ్ పోస్టులు మేనేజిమెంట్ వారీ, మండల, జిల్లా పరిషత్, మున్సిపల్, ఐటిడిఏ ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఖ్యా ప్రాతిపదికన ఎంఇఓ పోస్టులు మంజూరు చేసి భర్తీ చేయాలని ప్రాతినిధ్యం చేశాము.

## క్లీనింగ్ చార్జీలకు నిధులు కేటాయించాలి

ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్వీపర్ పోస్టులే లేవు. ఉన్నత పాఠశాలల్లో గతంలో ఉన్న స్వీపర్, అటెండర్, నాన్‌టీచింగ్ సిబ్బంది పోస్టులు అన్నీ దాదాపు ఖాళీగానే ఉన్నాయి. కనీసం స్వీపర్ చార్జీలకు నిధులు వెంటనే మంజూరు చేయాలని ప్రాతినిధ్యం చేయడం జరిగింది. పాఠశాల కమీషనర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రాథమిక పాఠశాలలకు నెలకు 1000, ప్రాథమికోన్నత పాఠశాలలకు 1500, ఉన్నత పాఠశాలలకు 2500 చొప్పున ఖర్చు చేసేదానికి విద్యాశాఖ ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. త్వరలో ఉత్తర్వులు కానున్నాయి.

మధ్యాహ్న భోజన పథకం రిపోర్టు సేకరణకు ప్రతి మండలానికి సహాయకున్ని నియమించే ఆలోచన ఉందని కమీషనర్ చెప్పారు. ప్రతి ప్రాథకోన్నత పాఠశాలలకు బెంచీలు కొనుగోలు చేసేదానికి నిధులు కేటాయిస్తామని చెప్పారు.

## మున్సిపల్, ఐటిడిఏ ఖాళీ పోస్టులు 2014 డిఎస్‌సికి పెట్టాలి

2014 డిఎస్‌సి ఖాళీలలో మున్సిపల్, ఐటిడిఏ పోస్టులు చేర్చాలని విద్యాశాఖ, మున్సిపల్ ఐటిడిఏ అధికారులకు ప్రాతినిధ్యం చేశాము. మున్సిపల్ ఆ మేరకు ఖాళీ పోస్టుల వివరాలు తూర్పుగోదావరి 174, గుంటూరు 189, అనంతపురం 164, కృష్ణా 146, పశ్చిమగోదావరి 130, చిత్తూరు 88, కర్నూలు 77, నెల్లూరు 75, విశాఖ 74, కడప 58, ప్రకాశం 30, శ్రీకాకుళం 29, విజయవాడ 23 మొత్తం 1252 పంపించారు. నాన్‌ఏజెన్సీ ఏరియాలో ఐటిడిఏ పరిధిలోని పాఠశాలల ఖాళీలు 350 భర్తీకి వివరాలు డిఎస్‌సికి పంపడం జరిగింది. ఏజెన్సీ 6 జిల్లాలకు సంబంధించి ఐటిడిఏ పాఠశాలల్లో 1369 వేకేన్సీలకు స్పెషల్ డిఎస్‌సి కొరకు ఫైలు నడుస్తుంది.

## ట్రిబ్యునల్ ఉత్తర్వులపై కొనసాగుతున్న వారికి ప్రమోషన్లు ఇవ్వాలి

610 జిఓ అమలులో భాగంగా ట్రిబ్యునల్ ఉత్తర్వులపై ప్రస్తుతం పనిచేస్తున్న జిల్లాలోనే కొనసాగుతున్న వారికి ప్రమోషన్లు యివ్వాలని ప్రాతినిధ్యం చేయడమైనది. 2000 డిఎస్‌సి వరకు లోకల్ నాన్‌లోకల్ 70:30 నిష్పత్తిలో నియామకాలు జరిగాయి. 2001 నుండి 80:20 నిష్పత్తిలో నియామకాలు జరిగాయి. 2001కి ముందు 70 నుండి 80 శాతం మధ్య నియామకమైన నాన్‌లోకల్ వారికి మినహాయింపు నిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు యిచ్చింది. కావున వారికి గత 7 సం॥ల నుండి పెండింగ్‌లో వున్న ప్రమోషన్లు యిప్పించాలని విజ్ఞప్తి చేశాము. ఈ ఉత్తర్వుల మేరకు మినహాయింపుపొందే ఉపాధ్యాయుల వివరాలు వ్యక్తిగత జాబితా పంపించాలని విద్యాశాఖ కార్యదర్శి డిఎస్‌సిని సమాచారం కోరి యున్నారు.

## పాఠశాల విద్యరంగం - ఉపాధ్యాయుల సమస్యలపై ప్రాతినిధ్యాలు

ఎయిడెడ్, గురుకుల, పబ్లిక్ సెక్టార్ సిబ్బందికి రిటైర్మెంట్ వయస్సు 60 ఏళ్ళ వర్తింపుపై ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వాటితోపాటు పాఠశాల విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు. డిఎస్‌సి త్వరగా చేపట్టి ఉపాధ్యాయ ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని హెచ్‌ఎం, స్కూల్ అసిస్టెంట్లకు వెంటనే పదోన్నతులు యివ్వాలని, జిఓ 11,12 సర్వీస్ రూల్స్ సవరించాలని, ఎయిడెడ్ పాఠశాలల రేషనలైజేషన్, ప్రమోషన్లు అమలు చేయాలని, రేషనలైజేషన్‌లో మీడియం, సెక్షన్ల వారీగా పరిగణించి పోస్టులు కేటాయించాలని కోరారు. మారిన పనివేళలు, సిలబస్‌పై విస్తృత చర్చ జరగాలని, యుపి పాఠశాలలకు గణితం, సోషల్, ఇంగ్లీష్, తెలుగు, హిందీ టీచర్లను నియమించాలని విద్యాశాఖామంత్రి, విద్యాశాఖ కార్యదర్శి, కమీషన్లకు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వి.బాల సుబ్రహ్మణ్యం, కె.ఎస్. లక్ష్మణరావు, బొడ్డు నాగేశ్వరరావు, యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డిలు ప్రాతినిధ్యం చేయడమైనది.

## పాఠశాలల నూతన పనివేళలు సవరించాలని డిమాండ్

ఇటీవల ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ ప్రతిపాదించిన పాఠశాల నూతన పనివేళలు అన్ని ఉపాధ్యాయ సంఘాలతో విస్తృతంగా చర్చించిన తర్వాతనే అమలు చేయాలని యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్‌సిఇఆర్‌టి ప్రవేశ పెట్టిన పనివేళలు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు భారంగా ఉన్నాయని, యుపి పాఠశాలలో రోజుకు 8 పీరియడ్లు, హైస్కూళ్ళలో రోజుకు 9 పీరియడ్లు పనిచేయడం ఉపాధ్యాయులకు విద్యార్థులు భారంగా మారే పరిస్థితి ఉందని కావున ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల పనివేళలు 9:30 నుండి సాయంత్రం 4:30 గం॥ల వరకు ఉండే విధంగా సవరించాలని డిమాండ్ చేశారు.

## ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి

### కేంద్ర హెూంశాఖ సహాయ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ హామీ - జెఎసి

రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి న్యూఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ హెూంశాఖ సహాయకార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్‌ను జెఎసి చైర్మన్ అశోక్‌బాబు, సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు, కో-చైర్మన్ బి.వెంకటేశ్వర్లు, కె.నరసింహారెడ్డి, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎన్.చంద్రశేఖర్‌రెడ్డిలు కలిసి ప్రాతినిధ్యం చేయడమైనది. ఉద్యోగుల స్థానికత ఆధారంగా ఆయా రాష్ట్రాలకు కేటాయించాలని, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేసే ఉద్యోగుల స్పౌజ్‌లకు ఆప్షన్ యిచ్చే అవకాశం యివ్వాలని ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగులు, ఇతర రాష్ట్ర ఉద్యోగులు ఆప్షన్ యిచ్చేటప్పుడు ఇరు రాష్ట్రాలకు సమతుల్యత పాటించాలని, జిల్లా, జోనల్, మల్టీ జోనల్ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు స్వంత రాష్ట్రాలకు అవకాశం యివ్వాలని ఈ మేరకు ఏపి రీ-ఆర్గనేషన్ చట్టాన్ని సవరించాలని, ముంపుప్రాంతాల ఉద్యోగులు, ఉపాధ్యాయుల కు ఆప్షన్ అవకాశం యివ్వాలని కోరారు. ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించాలన్నాము. రాష్ట్ర విభజన నేపథ్యంలో లోకల్ క్యాడర్లను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి పంపితే పరిశీలించి ఆమోదిస్తామని కేంద్ర రాష్ట్ర సంబంధాల జాయింట్ సెక్రటరీ హామీ యిచ్చారు.

### పెన్షనర్ల మెడికల్ బిల్లుల చెల్లింపుకు కృషి

02.06.2014 తర్వాత రిటైరైన జిల్లాలోని పెన్షనర్ల మెడికల్ బిల్లులు స్థానిక సబ్‌ట్రెజరీల ద్వారా పాత పద్ధతిలోనే చెల్లించాలని వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం మరియు ఆర్థిక శాఖ పి.వి.రమేష్‌లతో పలుమార్లు ప్రాతినిధ్యం చేయటమైంది. ఆ మేరకు ఆగస్ట్ 25న జిఓ 121 ఉత్తర్వులు విడులైంది.

### పీఆర్‌సీపై బడ్జెట్ సమావేశాల్లో ప్రకటన చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాల్లో ఉద్యోగులకు 10వ పీఆర్‌సీ అమలుపై ప్రకటన చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందే పీఆర్‌సీ నివేదిక ప్రభుత్వాలకు సమర్పించడం జరిగిందని బడ్జెట్ ప్రసంగంలో పీఆర్‌సీ అమలు గురించి ప్రస్తావించకపోవడం ఉద్యోగులకు అసంతృప్తి కలిగించిందన్నారు.

### విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపు పెంచాలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొత్తం బడ్జెట్ 1,11,824 కోట్లలో పాఠశాల విద్యా రంగానికి కేటాయించిన 12,595 కోట్లు బడ్జెట్ సరిపోదని, ఈ అంకెలు పెంచాలని ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డి డిమాండ్ చేశారు. మొత్తం బడ్జెట్‌లో ఈ కేటాయింపులు 11.26 శాతంగానే ఉందన్నారు. ఎన్నికల ప్రణాళికలో హామీ యిచ్చినట్లుగా బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు జరగలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం, కంప్యూటర్ విద్య, నియామకాలు, మౌలిక వసతుల కొరత తీరాలంటే నిధులు పెంచాల్సిన అవసరం వుందన్నారు.

### బయోమెట్రిక్ విధానం వల్ల ఒరిగేదేమీ లేదు

పాఠశాల విద్యారంగంలో ఉపాధ్యాయులు, పిల్లల హాజరుకు సంబంధించి బయోమెట్రిక్ విధానం ప్రవేశ పెట్టడం వలన ఒరిగేదేమీ వుండదని ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డి పేర్కొన్నారు. విద్యాశాఖమంత్రి అత్యుత్సాహంగా చేసిన ప్రకటన అమలు సాధ్యం కాదన్నారు. గతంలో డిఎస్‌సిలోను, కొన్ని ఆఫీసులు, కొన్ని జిల్లాలలో పాఠశాలల్లో ప్రారంభించి మూసివేశారన్నారు. నెట్ సౌకర్యం లేక, మిషన్లు సరిగా పని చేయక, మానిటరింగ్ చేయలేక గురుకులాలు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి హస్టల్స్‌లో విద్యార్థులకు ప్రవేశపెట్టి మూత వేశారన్నారు. కాంట్రాకర్టర్లకు ఉపయోగపడుతుందేమో తప్ప పాఠశాల విద్యారంగానికేమీ ఉపయోగపడదన్నారు. పాఠశాలలను అకడమిక్ మానటరింగ్ చేసేందుకు పర్యవేక్షణాధికారుల పోస్టులు (ఎంఇఒ, డివైఇఒ) పోస్టులు భర్తీకి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు.

## FAPTO - రాయబారాలు

ఫ్యాప్టో ఆధ్వర్యంలో క్రింది సమస్యల పరిష్కారానికి కృషి చేయ వలసిందిగా ముఖ్యకార్యదర్శి, డైరెక్టర్‌లకు రెప్రజెంట్ చేయడమైనది. అధికారులు కొన్ని హామీలు యిచ్చినప్పటికి సమస్యలు పరిష్కార దిశగా చర్యలు లేవు. త్వరలో ఫ్యాప్టో సమావేశమై ఉద్యమ కార్యక్రమాన్ని నిర్ణయించాలని తీర్మానించబడింది.

**సమస్యలు :**

1. ఎంఇఓలుగా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సీనియార్టీ ప్రాతిపదికన నియమించాలి. 2. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నూతన పనివేళలు ఉ॥ 9:30 గం॥ల నుండి సా॥ 4:40 వరకు మార్పు చేయాలి. సహపాఠ్యాంశాల బోధనకు టీచర్లను నియమించాలి. 3. కౌన్సిలింగ్‌కి విరుద్ధంగా ప్రభుత్వ బదిలీలు చేయరాదు. 4. విద్యా సంవత్సరం మధ్యలో రేషనలైజేషన్, బదిలీలు చేయరాదు. డిఎస్‌సి నియామకాలతో కలిపి చేయాలి. 5. అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్ నియమిస్తున్నందున 2013లో బదిలీ అయిన వారిని రిలీవ్ చేయాలి. 6. ప్రభుత్వం గుర్తించిన 10603 ఖాళీ పోస్టులలో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్‌లను నియమించాలి, దీర్ఘకాలిక సెలవు, మెటర్నిటి లీవుపై వెళ్ళిన వారి స్థానాలలో మరియు ఏకోపాధ్యాయ పాఠశాలలు రెండవ ఉపాధ్యాయునిగా ఇన్‌స్ట్రక్టర్‌లను నియమించాలి. 7. లోకల్ క్యాడర్‌గా ఆర్గనైజ్ కాని ఎంఇఓ పోస్టులు, డైట్ లెక్చరర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. 8. విద్యాహక్కు చట్టం ప్రకారం అన్ని పాఠశాలలో మీడియం వారీగా సెక్షన్‌ల వారీగా అన్ని కేడర్‌ల ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలి. తదనుగుణంగా డిఎస్‌సి ప్రకటించాలి. 9. రాష్ట్ర విభజన దృష్ట్యా చేసిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థకరణ చట్టంలో భాగంగా అన్ని పోస్టులకు లోకల్ కేడర్ ఆర్గనైజ్ చేస్తూ ప్రతి పాదనలు కేంద్రానికి పంపి రాష్ట్రపతి ఉత్తర్వులు తెచ్చేందుకు కృషి చేయాలి. 10. పండిట్, పిఇటి పోస్టులు అప్‌గ్రేడేషన్ చేయాలి, తక్షణ ప్రమోషన్స్ కొరకు జిఓ 11,12లను సవరించి ఉత్తర్వులు ఇవ్వాలి. 11. 10వ తరగతి పరీక్షలు నూతన సిలబస్‌కు అనుగుణంగా కొత్త విధానాంలోనే (సిసిఇ) నిర్వహించాలి.

### సర్వీస్ రూల్స్‌పై రౌండ్‌టేబుల్ సమావేశం

సర్వీస్ రూల్స్ సమస్య కోర్టులో ఉన్నందున ఎంఇఓ / డివైఇఓ / డైట్ లెక్చరర్స్ పోస్టులు భర్తీ కాకుండా మిగిలిపోయాయి. దశాబ్దంపైగా ప్రమోషన్స్ ఆగిపోయాయి. ఈ సమస్య పరిష్కార దిశగా FAPTOలోని అన్ని సంఘాలు, ప్రభుత్వ టీచర్స్ అసోసియేషన్ న్యాయ నిపుణులతో కలిసి రౌండ్‌టేబుల్ సమావేశం 2014 ఆగస్ట్ 1వ తేదీన హైదరాబాద్‌లో జరిగింది. పూర్వ అడిషనల్ డైరెక్టర్ పి.వీరభద్రారెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం వారు మరొకసారి ఆలోచించుకొని ప్రతిపాదనలతో వస్తామని తెలిపారు. మిగిలిన వారితో సమావేశం జరిగింది.

1. ప్రభుత్వం గుర్తించిన 10603 ఖాళీ పోస్టులలో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్‌లను నియమించాలి, దీర్ఘకాలిక సెలవు, మెటర్నిటి లీవుపై వెళ్ళిన వారి స్థానాలలో మరియు ఏకోపాధ్యాయ పాఠశాలలు రెండవ ఉపాధ్యాయునిగా ఇన్‌స్ట్రక్టర్‌లను నియమించాలి.
2. విద్యాహక్కు చట్టం ప్రకారం అన్ని పాఠశాలలో మీడియం వారీగా సెక్షన్‌ల వారీగా అన్ని కేడర్‌ల ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలి. తదనుగుణంగా డిఎస్‌సి ప్రకటించాలి.

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : సిహెచ్. రవి, ప్రధాన సంపాదకులు
mail : ikyopadhyaya@gmail.com

ప్రశ్న : **పాస్‌పోర్ట్ పొందటానికి నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ఎవరి నుండి తీసుకోవాలి? ఏ విధంగా దరఖాస్తు చేయాలి?**

**- పి.సోలమన్‌రాజు,** జఫర్‌గఢ్, వరంగల్ జిల్లా

జవాబు : పాస్‌పోర్టు కొరకు ఉపాధ్యాయులు పాఠశాల విద్యా కమీషనర్ (HOD) కార్యాలయం నుండి NOCతీసుకోవాలి. నిర్ణీత నమూనాలో HM / MEO ల నుండి DEO ద్వారా DSEకి దరఖాస్తు చేయాలి. సంబంధిత దరఖాస్తు నమూనాలు DEO కార్యాలయం లేదా UTF జిల్లా కార్యాలయం నుండి పొందవచ్చు.

ప్రశ్న : **ఒక ఉపాధ్యాయిని ఇప్పటి వరకు 20 CLs వినియోగించుకున్నారు. ఇంకా 7 స్పెషల్ CLs మిగిలి వున్నాయి. 2 రోజుల సెలవు పెడితే HM మంజూరు చేయకుండా ఆబ్సెంట్ వేశారు. సమంజసమా? SCLs ఎవరు మంజూరు చేస్తారు.**

**- యు.లక్ష్మయ్య,** మల్కాపూర్, రంగారెడ్డి జిల్లా

జవాబు : సమంజసం కాదు. CL మంజూరు చేసే అధికారికే SCL మంజూరు చేసే అధికారం ఉంటుంది. CL అయినా SCL అయినా ముందుగా మంజూరు చేయించుకొని వినియోగించుకోవాలి. అదే సందర్భంలో మంజూరు అధికారి తగిన కారణం లేకుండా SCL దరఖాస్తును తిరస్కరించకూడదు.

ప్రశ్న : **నిజామాబాద్ జిల్లాకు చెందిన నేను పాఠశాల విద్య తూర్పు గోదావరి జిల్లాలో చదివిన కారణంగా ఇక్కడ స్థానికునిగా పరిగణింపబడి DSC ద్వారా రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉపాధ్యాయునిగా నియామకం పొందాను. రాష్ట్ర విభజన జరిగినందున నేను నా స్వంత రాష్ట్రానికి వెళ్ళాలనుకుంటున్నాను. వీలు పడుతుందా?**

**- ఎస్.వేణుమాధవ్,** రాజమండ్రి, తూ॥గో॥జిల్లా

జవాబు : ప్రస్తుత నిబంధనల ప్రకారం వీలుకాదు. కాని ఎండు రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర అంగీకారానికి వచ్చి నిబంధనలను సడలించి స్వచ్ఛందంగా అటూ, ఇటూ వెళ్ళాలనుకునే వారికి బదిలీకి అవకాశం కల్పిస్తే మీకు అవకాశం రావచ్చు.

ప్రశ్న : **నేను ఎస్ఏ హిందీగా పనిచేయుచున్నాను. ఎస్ఎస్‌సి, హిందీ విద్వాన్, హెచ్‌పిటి అర్హతలలో ఎల్‌పి హిందీగా నియామకమైన తదుపరి ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణత పొందాను. ఆ కారణంగా హైస్కూల్ హెచ్‌ఎం పదోన్నతి ఇవ్వలేదు. నాకు 12 సం॥ల స్కేలు కూడా ఇవ్వడం లేదు. సమంజసమా?**

**- నాగప్ప,** మెదక్ జిల్లా

జవాబు : సమంజసమే. జిఓ నం. 96 ఆర్థిక; తేది.20.05.2011 ప్రకారం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుని పదోన్నతికి అర్హత గల్గిన స్కూల్ అసిస్టెంట్‌కి 12 సం॥ల సర్వీస్‌కు SPP-IA స్కేలు మంజూరు చేయబడుతుంది. (డిగ్రీ ఉంది కనుక బిఇడి చేస్తే మీకు హెచ్‌ఎం పదోన్నతికి మరియు SPPకి అర్హత లభిస్తుంది.

ప్రశ్న : **నేను 2010 నుండి అనంతపురంలో ఎస్‌జిటిగా పనిచేయుచున్నాను. 2014 DSCలో శ్రీకాకుళం జిల్లాలలో DSC వ్రాసి ఎస్‌జిటిగా ఎంపికైతే నా సర్వీసుకు, వేతనానికి రక్షణ ఉంటుందా?**

**- ఎస్.భువన్,** అనంతపురం జిల్లా

**నేను గుంటూరు జిల్లాలో 2010 నుండి ఎస్‌జిటి (ఉర్దూ)గా పనిచేయుచున్నాను. ఇదే జిల్లాలో 2014 DSCలో ఎస్‌జిటిగా ఎంపికైతే నా సర్వీస్‌కు, వేతనానికి రక్షణ ఉంటుందా?**

**- టి.పావని,** గుంటూరు జిల్లా

జవాబు : జిఓ నం.105 ఆర్థిక; తేది.02.06.2011 మరియు జిఓ నం. 45,46 ఆర్థిక, తేది.19.02.2014ల ప్రకారం ప్రభుత్వ సర్వీస్‌లో నియామకమైన వారి వేతనానికి సర్వీస్‌కు రక్షణ ఉంటుంది. అయితే DSC వ్రాయటానికి DEO నుండి అనుమతి లేదా NOC పొందాలి. DSCలో ఎంపికైన సందర్భంలో ప్రస్తుత పోస్ట్ నుండి రిలీవైన అనంతరం కొత్త పోస్టులో చేరాలి.

ప్రశ్న : (i) **ఒక ఎస్‌జిటి ఉపాధ్యాయుడు డిఇడి చేస్తున్న సమయంలోనే డిస్టెన్స్ మోడ్‌లో బిఎస్‌సి పూర్తి చేశాడు. అతను బిఇడి చేస్తే ఎస్ఏ ప్రమోషన్‌కు అర్హత ఉంటుందా?**

**- కె.వెంకటేశ్వర్లు,** కొత్తగూడెం, ఖమ్మం జిల్లా

(ii) **నేను డిఇడి రెండవ సంవత్సరంలో ఉండగానే బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ డిగ్రీ అడ్మిషన్ తీసుకొని తర్వాత 2 సం॥లలో పూర్తి చేశాను. తదుపరి పదోన్నతికి ఆ డిగ్రీని పరిగణిస్తారా?**

**- పి.నాగేంద్ర,** కర్నూల్ జిల్లా

జవాబు : ఒకే విద్యా సంవత్సరంలో ఒక రెగ్యులర్ కోర్సు, ఒక దూర విద్యా కోర్సు చేయటానికి అనుమతించవచ్చును కాని రెండు రెగ్యులర్ కోర్సులు అనుమతించకూడదని యుజిసి లేఖ డిఓ నం.1-6/2007(సిపిపి-2); తేది.28.12.2012 ద్వారా యూనివర్శిటీలకు తెలియజేసింది. కనుక మీ డిగ్రీలు తదుపరి పదోన్నతికి పరిగణించబడతాయి.

ప్రశ్న : **మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు అదే మండలం ఎంఇఓగా ఎఫ్ఏసి బాధ్యతలు నిర్వహిస్తున్న సందర్భంలో అతని వార్షిక ఇంక్రిమెంట్‌ను, సంపాదిత సెలవులను ఎవరు మంజూరు చేయాలి.**

**- జె.సురేష్,** వెంకటాపురం, ఖమ్మం జిల్లా

జవాబు : FR 49 ప్రకారం ఒక పోస్టులో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న సందర్భంలో ఆ పోస్టుకుగల అన్ని అధికారాలు సంక్రమిస్తాయి. కనుక ఉపాధ్యాయుని పోస్టులో వార్షిక ఇంక్రిమెంట్ MEO (FAC)గా తనే మంజూరు చేయవచ్చు. MEO పోస్టులో (నాన్ వెకేషన్ పోస్టు) విధులు నిర్వహించిన కారణంగా లభించే సంపాదిత సెలవును మాత్రం DEO అనుమతితో జమచేయవలసి వుంటుంది.

ప్రశ్న : **2012 బ్యాచ్‌కు చెందిన ఇద్దరు SGTలలో ఒకరి ర్యాంక్ 209, నా ర్యాంక్ 303. నేను 2 రోజులు ముందుగా విధులలో చేరాను. మా ఇరువురిలో ఎవరు సీనియర్?**

**- కె.విజయకుమార్,** కెరమెరి, ఆదిలాబాద్ జిల్లా

జవాబు : ఏపి స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ 1996లోని రూల్ 33 (బి) ప్రకారం ఒకే DSCలో ఎంపికైన వారి ర్యాంక్‌ల ఆధారంగానే సీనియార్టీ నిర్ణయించబడుతుంది.

కనుక 209 ర్యాంక్ ఉపాధ్యాయుడు మీకంటే సీనియర్ గా పరిగణించబడతారు.

ప్రశ్న : **1987 నవంబర్‌లో SGTలుగా చేరిన ఉపాధ్యాయులలో ఒకరు 8 సం॥ల స్కేల్ మాత్రమే తీసుకొని 24 ఆగస్ట్ 1998న LFL HM పదోన్నతి పొందారు. మరొకరు 8,16 సం॥ల స్కేల్ తీసుకొని 12.12.2009న LFL HM పదోన్నతి పొందారు. జూనియర్ అధిక వేతనం పొందుచున్నారు. స్టెప్‌అప్ అవకాశం ఉందా?**

**- ఎస్.సాంబశివరావు,** వేటపాలెం, ప్రకాశం జిల్లా

జవాబు : 1987 నవంబర్‌లో చేరిన ఉపాధ్యాయులలో సీనియర్ LFL HM, SGTలో ర్యాంక్ ప్రకారం కూడా సీనియర్‌గా ఉండి వుంటే ఇద్దరూ ఒకే పే స్కేల్ కలిగిన LFL HM పోస్టుకే పదోన్నతి పొందినందున, జిఓ నం.93 ఆర్థిక; తేది. 04.03.2010లోని నిబంధనల ప్రకారం స్టెప్‌అప్‌కు అర్హత ఉంటుంది.

ప్రశ్న : (i) **2000 మేలో నిర్వహించిన పదోన్నతులలో 1983 DSCకి చెందిన SGTలు SAలుగానూ, 1986 DSCకి చెందిన PETలుగా PDలు గానూ పదోన్న తులు పొంది, వేర్వేరు తేదీలలో విధులలో చేరారు. HM పదోన్నతి సీనియార్టీ జాబితాను క్రింది క్యాడర్ సీనియార్టీ ప్రకారం నిర్ణయిస్తారా లేక SA పోస్టులో చేరిన తేదీ ప్రకారమా?**

(ii) **2000 సం॥ మే 8న ఒక బ్యాచ్‌కు, తిరిగి 20న మరొక బ్యాచ్‌కు కౌన్సిలింగ్ నిర్వహించారు. వెనుక పదోన్నతి పొందిన వారు సీనియర్లనే కారణంతో సీనియార్టీలో ముందుగా చేర్చటం సమంజసమా?**

**- ఎన్.మురళీకృష్ణ,** చంద్రపల్లి, తూర్పుగోదావరి జిల్లా

జవాబు :(i) ఒకే బ్యాచ్‌లో వేర్వేరు కేటగిరీలకు పదోన్నతులు పొంది, వేర్వేరు తేదీలలో విధులలో చేరినప్పటికీ దిగువ క్యాడర్‌లోని సీనియార్టీనే క్యాడర్‌లో కొనసాగుతుందని DSC ఉత్తర్వులు ఆర్‌సి నం.7933/సి-2/2001; తేది.28.12.2001 & ఆర్‌సి నం.142/సి3-1/2011; తేది. 11.08.2011ల ద్వారా స్పష్టం చేయబడింది. కనుక 1983 DSCకి చెందిన ఉపాధ్యాయులే సీనియర్లుగా ఉంటారు.

(ii) 2000 సం॥లో ప్రత్యేక పరిస్థితుల్లో వేసవి సెలవుల్లో హడావుడిగా కౌన్సిలింగ్ నిర్వహించారు. సమాచారం లేక తప్పిపోయిన సీనియర్లకు తదుపరి వచ్చిన ఖాళీలలో మరల అదే నెలలో పదోన్నతి కల్పించారు. కనుక వారి సీనియార్టీకి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉన్నది.

ప్రశ్న : **ఒక పిఇటి డిఇఓ అనుమతితో బిపిఇడి శిక్షణపొంది మే 2014లో పరీక్షలు వ్రాసి జులై 2014లో ఉత్తీర్ణత పొంది పిడి సీనియార్టీ జాబితాలో పేరు నమోదుకు దరఖాస్తు చేశారు. కాని 30 ఆగస్ట్ 2014న వచ్చిన పదోన్నతులలో ఆమెకు పదోన్నతి నిరాకరించారు. సంవత్సరానికి రెండు సార్లు ఫిబ్రవరి, సెప్టెంబర్ నెలల్లో మాత్రమే సీనియార్టీ జాబితాలో పేర్లు చేర్చాలని నిర్ణయించినట్లు డిఇఓ చెప్పారు. సమంజసమేనా?**

**- ఎం.వెంకటేశ్వరరావు,** కొత్తపేట, తూర్పుగోదావరి జిల్లా

జవాబు : సమంజసం కాదు. జిఓ నం.31 విద్య;తేది.23.06.2010 ప్రకారం విద్యాశాఖ పదోన్నతుల షెడ్యూల్‌ను ప్రకటించినప్పుడు ఒక తేదీని నిర్ణయించి ఆనాటికి గల ఖాళీల లభ్యత ఆధారంగా సీనియార్టీ ప్యానల్స్‌ను రూపొందించాల్సి వుంటుంది. అంటే ఆగస్ట్ నెలలో పదోన్నతులు ఇచ్చేనాటికి అర్హత కలిగిన వారందరినీ సీనియార్టీ జాబితాలో చేర్చి పదోన్నతులకు పరిగణించాల్సి వుంటుంది. (ఇతర శాఖలలో సాధారణంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 1నాడు ప్యానల్ ప్రకటించి ఆ జాబితా ఆధారంగా తదుపరి సంవత్సరం ఆగస్ట్ 31వరకు పదోన్నతులు కల్పిస్తా రు కానీ ఆ ప్యానల్ విధానం విద్యాశాఖలో అనుసరించ టం లేదు.)

ప్రశ్న : **నా ఇంక్రిమెంట్ నెల ఆగస్ట్. 2013 ఆగస్ట్‌లో నా ఇంక్రిమెంట్ రేటు రూ.450. 2014 ఆగస్ట్‌లో రేటు రూ.490. తెలంగాణ ఇంక్రిమెంట్ ఎంత మంజూరు చేస్తారు?**

**- ఫోన్ ద్వారా పలువురు ఉపాధ్యాయులు**

జవాబు : జిఓ నం.23 ఆర్థిక; తేది.13.08.2014లో పేర్కొన్న ప్రకారం అయితే ప్రస్తుత పే స్కేల్‌లో లోగడ పొందిన ఇంక్రిమెంట్‌తో సమానమైన మొత్తంను తెలంగాణ ఇంక్రిమెంట్‌గా మంజూరు చేయవలసి వుంటుంది. కనుక మీకు రు.450/-లు ఇంక్రిమెంట్ లభిస్తుంది.

(ప్రస్తుత ఇంక్రిమెంట్ లేదా తదుపరి ఇంక్రిమెంట్‌కు సమాన మైన మొత్తాన్ని తెలంగాణ ఇంక్రిమెంట్‌గా ఇవ్వాలని కోరుతూ టిఎస్‌యుటియఫ్ పక్షాన ఆర్థిక శాఖకు ప్రాతి నిధ్యం చేశాము.)

ప్రశ్న : **2014 జులైలో నేను రూ.420/-లు ఇంక్రిమెంట్ పొందాను. అంతకు క్రితం అంటే 2013 జులైలో నేను పొందిన ఇంక్రివెంట్ రూ.390/-లను తెలంగాణ ఇంక్రివెంట్‌గా మంజూరు చేస్తానని మా హెచ్ఎం అంటున్నారు. సమంజసమా?**

**- కె.రమేష్,** హన్మకొండ, వరంగల్ జిల్లా

జవాబు : సమంజసం కాదు. జిఓ నం. 23 ఆర్థిక; తేది.13.08.2014లో పేర్కొన్న ప్రకారం ప్రస్తుత పే స్కేల్‌లో లోగడ పొందిన ఇంక్రిమెంట్ (అంటే 01.08.2013 నుండి 31.07.2014 మధ్య కాలంలో పొందిన ఇంక్రివెంట్) మొత్తాన్ని తెలంగాణ ఇంక్రిమెంట్‌గా మంజూరు చేస్తారు. కనుక మీకు రూ.420/-లు పొందుటకు అర్హత ఉన్నది.

ప్రశ్న : **మా అమ్మాయి 1 నుండి 6 వరకు, మరల ఇంటర్ చిత్తూరులోనూ, 7 నుండి 10 వరకు కడపలోనూ చదివింది. కడప జిల్లా రాజంపేటలో డిఇడి శిక్షణ పొందింది. డిఎస్‌సికి ఏ జిల్లాలో స్థానిక అభ్యర్థిగా పరిగణించబడుతుంది.**

**- హెడ్‌మాస్టర్** కలకాడ, చిత్తూరు జిల్లా

జవాబు : మీ అమ్మాయి 4 నుండి 10 తరగతులలో అత్యధికంగా 7 నుండి 10వ తరగతి వరకు (4 సం॥లు) కడప జిల్లాలోనే చదివినందున, రాష్ట్రపతి ఉత్తర్వులు మరియు జిఓ నం 186 జిఏడి, తేది.18.03.1977 ప్రకారం కడప జిల్లాకే స్థానిక అభ్యర్థిగా పరిగణిం చబడుతుంది.

## పాఠకులకు గమనిక

ఇ-మెయిల్ లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, ఫోన్‌నంబరు, ఐక్యఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

# పాఠశాలల నూతన పనివేళలు మార్చాలి
# ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

విద్యాహక్కు చట్టం అమలులో భాగంగా పాఠశాల పనివేళలు మార్చుతున్నట్లు SCERT ప్రతిపాదించగా, DSE నుండి ఆదేశాలు వచ్చాయి. విద్యా సంవత్సరం ప్రారంభమైన రెండు నెలలు తర్వాత వచ్చిన ఆదేశాలు సాఫీగా నడుస్తున్న పాఠశాలల్ని గందరగోళంలో పడేశాయి. అప్పటికే అమలులో ఉన్న టైంటేబుల్స్ మార్చాల్సి వచ్చింది. వేలాదిగా ఖాళీలు ఉన్నాయి. సహపాఠ్యాంశాల బోధనకు టీచర్లు లేరు, అయినా పని వేళలు పెంచారు, పీరియడ్‌ల సంఖ్య పెంచారు. అదేమంటే విద్యాహక్కు చట్టం అమలు అంటారు.

**విద్యాహక్కు చట్టం ఏమి చెప్పింది :** 1 నుండి 5 తరగతుల వరకు కనీసం 200 పని దినాలు, 800 బోధనా గంటలు, 6 నుండి 8 తరగతులకు 220 పని దినాలు 1000 బోధనా గంటలు ఉండాలని చట్టంలో ఉంది. ఒక టీచరు బోధనకు సమాయత్తం కావడంతోపాటు బోధన గంటలు వారానికి కనీసం 45 గంటలుగా (Including Preparation hours) ఉండాలని పేర్కొన్నది. కాని మన అధికారులు విద్యాహక్కు చట్టం అంతా వదిలేసి "వారానికి 45 గంటలు" పనిచేయాలి అనే అంశాన్ని మాత్రమే ముందుకు తెస్తున్నారు.

ఇప్పటి వరకు ఉన్న పని గంటలు, పనిదినాలు విద్యాహక్కు చట్టం ప్రకారమే ఉన్నాయి. మన ప్రక్క రాష్ట్రాలను పరిశీలించినా తమిళనాడులో అన్ని పాఠశాలలు 9:15 గం॥ల నుండి 4:10 గం॥ల వరకు 7 పీరియడ్లు, 220 పనిదినాలు, కేరళలో అన్ని పాఠశాలలు 10 గం॥ల నుండి సాయంత్రం 4 గం॥ల వరకు 7 పీరియడ్లు 200 పనిదినాలు, కర్నాటకలో పాఠశాలలు ఉదయం 10 గం॥ల నుండి సాయంత్రం 4 గం॥ల వరకు 8 పీరియడ్లు 236 పనిదినాలుగా ఉన్నాయి. ఈ రాష్ట్రాలు విద్యారంగంలో మనకంటే మెరుగుగా ఉన్నాయని ప్రభుత్వ రిపోర్టులే చెబుతున్నాయి. మరి మనం విద్యాభివృద్ధిలో పొరుగు రాష్ట్రాలకంటే వెనకబడడానికి కారణాలు వెతకడం మానేసి కేవలం టీచర్లను 45 గం॥లు పని చేయించాలనే పట్టుదల ఎందుకో వారే చెప్పాలి.

విద్యాహక్కు చట్టం అమలు చేయాలనేదే కారణం అయితే అందులో చెప్పినట్లుగా ఉపాధ్యాయులను నియమించారా? కనీసం టాయిలెట్స్, మంచినీరు సౌకర్యాలు ఉన్నాయా? ఈ విషయంలో సుప్రీంకోర్టు మందలించినా ఫలితాలు లేవు. ఒక టీచర్‌కి ఒకగది, ప్రహరీ గోడలు, వంటగది షెడ్‌లు లేని పాఠశాలలు వేలాదిగా ఉన్నాయి. సహపాఠ్యాంశాలు ప్రత్యేకంగా బోధించే టీచర్లు (కనీసం విద్యా ఇన్‌స్ట్రక్టర్స్) నియమించకుండా, ఉన్న టీచర్లపై భారం మోపడం వల్ల ఏం ఫలితాలు సాధించవచ్చో వారే తెలపాలి. యుపి పాఠశాలల్లో 6,7,8 తరగతుల విద్యార్థులకు 8 పీరియడ్లు, హైస్కూళ్ళలో 9 పీరియడ్లు ఎలా ఆచరణలో సాధ్యం అనేది SCERT అధికారులు తెలపాలి?

విద్యార్థులు ప్రధానంగా ఉన్నత పాఠశాలలకు ప్రక్క గ్రామాల నుండి 2-4 కి॥మీ॥ దూరం నుండి వస్తారు. నేటి పరిస్థితుల్లో ప్రయాణాలు ఆటోలు, బస్సులపై ఆధారపడాలి. విద్యాహక్కు చట్టం ప్రయాణ సౌకర్యం కల్పించాలని చెప్పింది. విద్యార్థులకు ఆటో చార్జీలు లేదా ప్రత్యామ్నాయ వసతులు ఏమైనా కల్పించారా?

**మనం ఏం చెప్పాం :** పెంచిన పని గంటలపై SCERT డైరెక్టర్ (ఇన్‌చార్జి), పాఠశాల విద్యా డైరెక్టర్ సమక్షంలో పలుదఫాలు చర్చలు జరిగాయి. యుటియఫ్‌తో పాటు ఏపిటిఎఫ్ (257), ఎస్‌టియు, ఏపిటిఎఫ్ (1938) సంఘాలు చర్చల్లో పాల్గొన్నాయి. అన్ని సంఘాలు దాదాపు ఏకాభిప్రాయంతో పనివేళలు ఉన్నత పాఠశాలల్లో 9:30 గం॥ల నుండి 4:40 గం॥ల వరకు ఉంటే బాగుంటుందని అభిప్రాయంగా చెప్పి పున:సమీక్షించాలని అన్నారు. సహపాఠ్యాంశాలకు ఉపాధ్యాయులను నియమించాలని, దీర్ఘకాలిక సెలవుల్లో ఉన్న వారి స్థానంలో పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల్ని నియమించాలని విద్యాహక్కు చట్టం చెప్పిన విషయం అధికారుల దృష్టికి తేవడం జరిగింది.

అయినా పనిగంటలు మార్పుచేస్తూ అధికారులు లేఖ నం.141; తేది.11.08.2014న ఉత్తర్వులు విడుదల చేయడాన్ని ఖండిస్తున్నాము. ఈ అంశాన్ని పున:పరిశీలించాలని మరోసారి యుటియఫ్ తరపున లేఖ ఇచ్చాము. ఫ్యాప్టో తరపున కూడా పని గంటలు మార్పు చేయాలని కోరాము.

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి యుటియఫ్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది. ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో వ్యవస్థలో గందరగోళం సృష్టిస్తున్నది. మన పాఠశాల విద్య వ్యవస్థను పటిష్టం చేయడానికి అనేక అంశాలున్నాయి. అవి చర్చించకుండా కేవలం పనిగంటలు పెంచితే అద్భుతాలు జరుగుతాయని, విద్యాహక్కు చట్టం అంతా అమలు చేసినట్లు అవుతుందనే అభిప్రాయం నుండి అధికారులు బయటపడాలి. ఉపాధ్యాయులు ఆందోళనబాట పట్టకుండానే విద్యాశాఖ నిర్ణయాన్ని పున:పరిశీలించాలని, నూతన పని వేళలు మార్పుచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్; రాష్ట్ర కమిటీ**

# విద్యాహక్కు చట్టం అమలు కోసం ఉద్యమించాలి
# కాషాయీకరణ, ప్రైవేటీకరణ యత్నాలను ప్రతిఘటించాలి

భారత పాఠశాల ఉపాధ్యాయుల సమాఖ్య (**STFI**) 15వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆగస్ట్ 12న హైదరాబాద్ దోమల్‌గూడలో యుటియఫ్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. యుటియఫ్ సీనియర్ నాయకులు, **STFI** జాతీయ ఉపాధ్యక్షులు ఎన్.నారాయణ **STFI** పతాకాన్ని ఎగురవేశారు. **STFI** జాతీయ కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు, మహిళా విభాగం కన్వీనర్ ఎం.సంయుక్త, సీనియర్ నాయకులు సిహెచ్. సుభాష్‌చంద్రబోస్, ఎంఎకె దత్తు, మాణిక్‌రెడ్డి మరియు యుటియఫ్ హైదరాబాద్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శి ఎస్‌వై కొండలరావు, మేడె దేవదాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో **STFI** జాతీయ నేతలు నారాయణ, వెంకటేశ్వరరావు, సంయుక్త మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం అమలు కోసం ఉద్యమించాలని మరియు విద్యారంగంలో బిజెపి ప్రభుత్వం తలపెడుతున్న కాషాయీకరణ, ప్రైవేటీకరణ ప్రయత్నాలను ప్రతిఘటించాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. విద్యాహక్కు చట్టం ప్రకారం బడిఈడు బాలబాలికలందరూ పాఠశాలల్లోనే ఉండాలి, కానీ దాదాపు కోటిమంది బడిబయటనే వున్నారు. వారందరిని ఎన్‌రోల్ చేస్తే ఇంకా అదనంగా లక్ష పాఠశాలలు కొత్తగా పెట్టాలి, 7 లక్షల మంది ఉపాధ్యాయులను నియమించాలనే ఆదేశాన్ని గత యుపిఏ ప్రభుత్వంగానీ ఇప్పుడు ఎన్‌డిఏ ప్రభుత్వంగానీ పట్టించుకోవడం లేదు. మరోవైపు దేశం మొత్తం మీద గల 13 లక్షల పాఠశాలల్లో సగానికి చట్టంలో చెప్పిన కనీస వసతులు సమకూరనే లేదు. సగం పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేకంగా టాయిలెట్స్ లేవని సాక్షాత్తు కేంద్ర విద్యామంత్రి స్మృతి ఇరానీ అన్నారని, పాఠశాలల పర్యవేక్షణా యంత్రాంగం మరింత తగ్గిందనీ, ఈ విధంగా విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చి నాలుగు సంవత్సరాలైనా చెప్పుకోదగిన ప్రగతి లేదని విమర్శించారు.

విద్యావికాసానికి, అందరికీ నాణ్యమైన, సమానమైన విద్యను అందించే పనిని ప్రక్కనబెట్టి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యారంగంలో కాషాయీకరణ, ప్రైవేటీకరణకు తీవ్రంగా పావులు కదుపుతోంది. ఉపాధ్యాయులకు 'గుజరాత్ మోడల్' ట్రైనింగ్ యిచ్చేదానికి కేంద్ర విద్యాశాఖ ఏర్పాటు చేస్తున్నది. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ కోసం మత సంస్థలు, కార్మిక సంస్థలు మరియు ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహిస్తున్నారు. కనుక కేంద్ర ప్రభుత్వ కాషాయీకరణ, ప్రైవేటీకరణ మరియు నిజాయితీలేనీ విధానాలను ప్రతిఘటించటానికి ఉపాధ్యాయులు ఐక్యంగా ఉద్యమించాలని **STFI** నేతలు విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్స్ రచయితల అభినందన సభ

2014 ఆగస్ట్ 31న విజయవాడ యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఎస్ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్స్ వ్రాసిన రచయితల అభినందన సభ యుటియఫ్ ప్రచురణల కమిటీ చైర్మన్ సిహెచ్.సుభాష్‌చంద్రబోస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ గత సంవత్సరం ప్రచురించిన పేపర్ల నుండి 80 నుండి 90 శాతం వరకు ప్రశ్నలు వచ్చాయని అవి విద్యలో వెనుకబడిన విద్యార్థులకు బాగా ఉపయోగపడ్డాయని ఫలితాలపై కూడ వాటి ప్రభావం కన్పించిందని చెప్పారు. రచయితలందరినీ అభినందించారు.

రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర విద్యారంగంలో వస్తున్న మార్పులు, రాబోయే విద్యా సంవత్సరంలో పేపర్లు ఏ పద్ధతిలో ఉండబోతున్నాయో సోదాహరణంగా వివరించి మారిన సిలబస్, ప్రశ్న పత్రాలకను గుణంగా సృజనాత్మకత ఉట్టిపడేటట్లు పేపర్లు తయారు చేయాలని సూచించారు.

యుటియఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.జోజయ్య సందేశమిస్తూ మారిన సిలబస్‌పై ఉపాధ్యాయులందరకు అవగాహన కల్పించేందుకు వీలుగా వర్క్‌షాప్‌లు నిర్వహించాలని ఆ సందర్భంలో ఉపాధ్యాయుల నుండి వచ్చే సూచనలు, సలహాల ప్రాతిపదికగా రాబోయే పరీక్షలకు ప్రశ్నాపత్రాలు తయారు చేయుటకు సిద్ధపడాలని రచయితలను కోరుతూ వారికి అభినందనలు తెలియజేశారు. రచయితలు పి.వెంకటేశ్వరరావు, ఎం.వెంకటేశ్వర్లు, ఎన్.కుమార్ రాజా, డా॥ పి.జగన్నాథ్, సంజీవరెడ్డి, మనోహర్ మొ॥ వారు పాల్గొన్నారు. ప్రచురణల కమిటీ కన్వీనర్ వై.నాగభూషణరావు వందన సమర్పణ చేశారు.

# బిపిన్ చంద్ర అస్తమయం



ప్రముఖ చరిత్రకారుడు, వామపక్ష మేధావి బిపిన్ చంద్ర 2014 ఆగస్ట్ 25న మరణించారు. ఆయన భారత దేశ చరిత్రకు ప్రఖ్యాతి తెచ్చినవాడు. చరిత్ర అధ్యయనపరులకు, అభిమానులకూ ఆయనతో ఐదు దశాబ్దాల అనుబంధం ఉంది. జెఎన్‌యులో, సెంటర్ ఫర్ హిస్టారికల్ స్టడీస్‌లో ఆచార్యులుగా, నేషనల్ బుక్‌ట్రస్ట్ చైర్మన్‌గా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ సభ్యులుగా బహుముఖమైన సేవలు అందించారు బిపిన్ చంద్ర. భారదేశ చరిత్రను అర్థం చేసుకునేందుకు మార్గ నిర్దేశనం చేసేందుకు ఉపయోగపడే ఎన్నో రచనలు చేశారు. వామపక్షవాదియైన బిపిన్ చంద్ర చరిత్రను గతి తర్కంతో పరిశీలించాలనే వారు. ఆధునిక పూర్వ భారత దేశంలో మతచైతన్యం ఉండేది కానీ మతతత్వం లేదన్నది ఆయన చేసిన ఒక సూత్రీకరణ. మతచైతన్యం ఇతరమతాలను ద్వేషించే మతతత్వం కానవసరం లేదు. ప్రస్తుతం ఆ స్వభావం మారుతున్న ధోరణులు కన్పిస్తున్న తరుణంలో బిపిన్ చంద్ర అస్తమయం ప్రగతిశీల శక్తులకు తీరనిలోటు.

# యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాలు

**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) 1974 ఆగస్ట్ 10వ తేదీన స్థాపించబడి నేటికి 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయవాడ, రాష్ట్ర కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర కార్యదర్శి కె.ఎ.ఉమామహేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడినవి.

యుటియఫ్ సీనియర్ కార్యకర్త మరియు ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావుచే యుటియఫ్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల త్యాగాల ఫలితంగా, ఆశయాల పునాదుల మీద నిర్మించబడిన ఉపాధ్యాయ ఉద్యమంలో మెనగాడు సంఘంగా కీర్తించబడుచున్న యుటియఫ్ 40 వసంతాలు పూర్తి చేసుకోవడం ఆనందదాయకం. ఆ నాయకులు ఆశయాలకను గుణంగా నేటితరం ఉపాధ్యాయులు ఉద్యమంలో కీలకపాత్ర నిర్వహించ వలసిన అవసరం ఉంది. కోల్పోతున్నటువంటి హక్కులను నిలబెట్టు కుంటూ భావితరాల సమస్యల సాధన కోసం పోరాటాలు చేయవలసిన అవసరాన్ని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ బి.వి.రమణమూర్తి, కృష్ణజిల్లా అధ్యక్షులు కె.సంజీవరెడ్డి, కోశాధికారి ఎస్‌పి మనోహర్, మహిళా కార్యదర్శులు పి.లీల, కె.భగీరధి, కార్యదర్శులు ఎం.ఎస్.సి. రాజ్, రాధాకృష్ణ కొర్నెలు, కృష్ణ సుందరరావు, నగరశాఖ ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

**గుంటూరు**

ఆగస్ట్ 10న జిల్లా వ్యాపితంగా యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత యుటియఫ్ గుంటూరు జిల్లా కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించి చెన్నుపాటి లక్ష్మయ్య విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుంటూరు స్థానిక పాత బస్టాండ్ వద్దగల పరీక్షా భవన్‌లో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జి.ప్రభుదాస్ అధ్యక్షతన 'ప్రభుత్వ విద్యారంగం - ఉపాధ్యాయుల కర్తవ్యం'పై సభ జరిగింది.

ప్రధానవక్త యుటియఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కె.జోజయ్య మాట్లాడుతూ నేడు యుటియఫ్ ఒక పోరాట సంఘంగా, వృత్తి సంఘంగా, పెద్ద సంఘంగా ఎదగడానికి అనేకమంది త్యాగాలు చేశారని గుర్తుచేశారు. చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, మైనేని వెంకటరత్నం, గురుమూర్తి లాంటి గొప్ప నాయకుల్ని ఈ సందర్భంగా స్మరించుకోవాలన్నారు. ఉచిత నిర్బంధ విద్య, శాస్త్రీయ విద్యా విధానం, అందరికీ విద్య లాంటి లక్ష్యాల కోసం యుటియఫ్ పనిచేయాలన్నారు. సరళీకరణ నేపథ్యంలో ప్రభుత్వం విద్యారంగ బాధ్యత నుంచి క్రమంగా తప్పు కుంటుందన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి తాండవకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమం తొలినాళ్లల్లో ఉపాధ్యాయులకు ఎలాంటి హక్కులు ఉండేవి కాదని, సర్వీస్ రూల్స్, పెన్షన్లు లాంటి సౌకర్యాలు కూడా లేవని అన్నారు. నేతల త్యాగాల ఫలితంగా నేడు ఉపాధ్యాయులకు అనేక సౌకర్యాలు వచ్చాయన్నారు. సీనియర్ నాయకులు ఎంఎకె దత్తు మాట్లాడుతూ అన్ని సంఘాలను యుటియఫ్ ఐక్యం చేసిందన్నారు. యుటియఫ్ ఏర్పడినప్పుడు సంఘం ఆశయం చూసి అందరూ హేళన చేశారని, క్రమంగా అన్ని సంఘాలు యుటియఫ్ అశాయాల్ని అనుసరించారన్నారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు, సీనియర్ నాయకులు అంజి రెడ్డి, విశ్వనాథం, రాయన్న, వైఎల్ నారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**తెనాలి :** యుటియఫ్ 40వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆగస్ట్ 10న తెనాలిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట యుటియఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు వి.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లతోపాటు సీనియర్ నాయకులు వైఎల్ నారాయణ, జిల్లా కార్యదర్శి డివిఆర్ ప్రసాదు ప్రసంగించారు. పట్టణ అధ్యక్షులు ఎల్.గంగరాజు, కెవి రమణ, షేక్ అహ్మద్‌హుస్సేన్, కెవి మోహనరావు, కె.శ్రీధర్, సందీప్ పాల్గొన్నారు.

**బాపట్ల :** వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బాపట్ల బ్రాంచి సహకారంతో స్థానిక ఎన్‌జి హోంలో ఆగస్ట్ 10న రక్తదాన శిబిరం నిర్వహించారు. తొలుత జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి యుటియఫ్ పతాకాన్ని ఎగురవేశారు. బాపట్ల మున్సిపల్ చైర్మన్ తోట మల్లేశ్వరి, ఎంపిపి మానం విజేత ప్రసంగించారు. రక్తదానం చేసిన బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల, ఫార్మసీ కళాశాల విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు.

**కర్లపాలెం :** స్థానిక తహశీల్దార్ కార్యాలయ సమీపంలో యుటియఫ్ పతాకాన్ని యుటియఫ్ మండల మహిళా కార్యదర్శి నవరత్నకుమారి ఆవిష్కరించారు.

**మంగళగిరి :** యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆగస్ట్ 10న మంగళగిరి యుటియఫ్ కార్యాలయంలో యుటియఫ్ పతాకా విష్కరణ కార్యక్రమం జరిగింది. యుటియఫ్ పతాకాన్ని యుటియఫ్ సీనియర్ నాయకులు జి.కె.రామారావు ఆవిష్కరించారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.కుమార్‌రాజా ప్రసంగిస్తూ యుటియఫ్ నిబద్ధత కలిగిన సంఘంగా, సూత్రబద్ధ వైఖరితో ఉపాధ్యాయుల సమస్యలతో పాటు, విద్యారంగ వికాసానికి కృషి చేస్తున్నదన్నారు.

**కృష్ణ**

యుటియఫ్ 40వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఆగస్ట్ 10న కృష్ణాజిల్లా అవనిగడ్డ మండల ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బి.కనకారావు మాట్లాడుతూ 1974 ఆగస్ట్ 10న ఆయా కేడర్‌ల కింద ఉన్నా సంఘాలన్నిటిని ఒకే గొడుగు కిందకు తీసుకురావటానికి ఒక చారిత్రక అవసరంగా యుటియఫ్ ఏర్పడింది. ఈ 40 సంవత్సరాల కాలంలో యుటియఫ్ తన పోరాటాలతో ఉపాధ్యాయుల పక్షాన నిలిచి ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంట్ స్కీమ్, కౌన్సిలింగ్ విధానము రూపకల్పనలో ప్రముఖ పాత్ర వహించి ఉపాధ్యాయులకు ఆర్థిక, సామాజిక హోదా, భద్రత కల్పించటంలో ప్రముఖ పాత్ర వహించిందని తెలియజేశారు. జిల్లా కార్యదర్శి బి.కనకారావు పతాకావిష్కరణ గావించారు. అవనిగడ్డ మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.వి.ఆంజనేయులు, కె.వి.రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఎ.కొండూరు :** యుటియఫ్ 40వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు యుటియఫ్ ఎ.కొండూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటియఫ్ పతాకాన్ని, మండల యుటియఫ్ గౌరవాధ్యక్షులు భూక్యా అర్జునరావు ఆవిష్కరించారు. అనంతరం ఉద్యమ పితామహుడు చెన్నుపాటి లక్ష్మయ్య చిత్రపటానికి యుటియఫ్ జిల్లా మహాసభ ప్రతినిధి కె.ఎ.మంగమ్మ, గుగులోతు కృష్ణ పూలమాలతో నివాళులర్పించారు.

ఈ సందర్భంగా యుటియఫ్ ప్రధానకార్యదర్శి ఎ.సుందరయ్య మాట్లాడుతూ యుటియఫ్ ఉద్యమ ప్రస్థానాన్ని వివరించారు. అధ్యక్షులు బి.సూర్య, జి.శ్రీనివాసరావు, బి.నాగేంద్ర, బి.కేసు, బి.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు

యుటియఫ్ 40వ వార్షికోత్సవ సందర్భంగా జెండావిష్కరణ సీనియర్ నాయకులు టి.కొండాచారి ఎగురవేశారు. అనంతరం యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సిహెచ్.శ్రీహరి, కె.పరంధామయ్య నాయకత్వంలో 50 బైకులతో ర్యాలీ జరిగింది. నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది డా॥ శేషారత్నం ఆధ్వర్యంలో 20మంది కార్యకర్తలు రక్తదానం చేశారు. గీతామయి వృద్ధుల ఆశ్రమ, బాలాజీనగర్‌లో బట్టల పంపిణీ డా॥ ఎంవి రమణయ్య చేతుల మీదుగా జరిగింది. వృద్ధులకు భోజనం ఏర్పాటు జరిగింది. నాయకులు, కార్యకర్తలు అనేకులు పాల్గొన్నారు.

**గూడురు :** నెల్లూరు జిల్లా గూడురు యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యుటియఫ్ 40వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా యుటియఫ్ సీనియర్ నాయకులు పి.పురుషోత్తమరావు యుటియఫ్ జెండాను ఆవిష్కరించారు. తదనంతరం జరిగిన సదస్సులో సీనియర్ నాయకులు ఎ.కేశవులు మాట్లాడుతూ ఒక చారిత్రాత్మక అవసరంగా యుటియఫ్ ఆవిర్భవించిందని, చెన్నుపాటి లక్ష్మయ్యని ఆదర్శంగా తీసుకున్న అప్పారి వెంకటస్వామి, మైనేని వెంకటరత్నం లాంటి అనేకమంది కార్యకర్తల త్యాగాలతో అతిపెద్ద సంఘంగా అవతరించిం దని వారి ఆశయాలకనుగుణంగా అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు ఎం.వి. తిరుపతి, జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, గూడురు, మనుబోలు మరియు చిల్లకూరు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కావలి :** నెల్లూరు జిల్లా కావలి ప్రాంతీయ మండలాల ఆధ్వర్యంలో యుటియఫ్ 40వ ఆవిర్భావ దినోత్సవం కావలి ప్రాంతీయ కార్యాలయంనందు ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రాంతీయ కార్యాలయంనందు సీనియర్ నాయకులు ఎల్.గుణశేఖర్‌రెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు.కృష్ణం రాజు, టి.సుబ్బరామశర్మ, ఎన్.శ్రీరామమూర్తిలు పాల్గొన్నారు. తదుపరి కావలి జండా చెట్టు సెంటర్ నుండి ఆర్‌డిఓ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. దాదాపు 70 బైక్‌లు 100మంది కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు పి.జానకీరామ్ ప్రారంభించారు. తదుపరి పెన్షనర్స్ భవనంనందు “రక్తదాన శిబిరం” నిర్వహించారు. ఈ శిబిరంలో యుటియఫ్ కార్యకర్తలు, నాయకులు 28మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమమును యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు పి.జానకీరామ్, జిల్లా కార్యదర్శి చలపతి శర్మలు నాయకత్వంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుటియఫ్ ఈ 40 వసంతాల కాలంలో ఉపాధ్యాయుల అనేక సమస్యల పరిష్కారం కొరకు యుటియఫ్ కృషి చేసిందని వివరించారు. డిఇఓ రామలింగాన్ని సస్పెండ్ అయ్యేవరకు కార్యకర్తలు అలుపెరగని పోరాటం చేశారని, కార్యకర్తలే యుటియఫ్ బలం అని కొనియాడారు.

## పశ్చిమగోదావరి

యుటియఫ్ 40 వసంతాల పండుగ అత్యంత ఉత్సాహంగా నిర్వహించటం జరిగింది. జిల్లాలోని 34 కేంద్రాలలో యుటియఫ్ జెండాను ఆవిష్కరించారు. సీనియర్ నాయకులను సన్మానించారు. మోటార్ సైకిల్ ర్యాలీలు, జెండావిష్కరణలు చేశారు. ఏలూరునందు రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె సాబ్జీ, పెరవలి మండల కేంద్రంనందు జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీకాంత్, పాలకొల్లునందు మాజీ నాయకులూ వలవల శ్రీరామమూర్తి, యలమంచిలి మండలం చించినాడ నందు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎస్.జయప్రభ, ద్వారక తిరుమలనందు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సిహెచ్.జగన్‌మోహన్ రావు హాజరైనారు. మిగిలిన జిల్లా కేంద్రాలలో జిల్లా సెక్రటరీస్ నాయకత్వంలో ఈ కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించినారు.

సాయంత్రం తాడేపల్లిగూడెం పట్టణంనందు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించిన తరువాత హైస్కూల్‌నందు సమావేశం నిర్వహించుట జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. 40 సం॥ల యుటియఫ్ సాధించిన విజయాలు, ఉపాధ్యాయుల సంక్షేమం, రాష్ట్ర పరిస్థితులు గురించి ఎస్‌కె సాబ్జీ వివరించినారు.

**పాలకొల్లు :** యుటియఫ్ 40వ ఆవిర్భావ దినోత్సవం యుటియఫ్ పాలకొల్లు పట్టణ శాఖ అధ్యక్షులు వై.ప్రభాకరశాస్త్రి అధ్యక్షతన పాలకొల్లు మండల, పట్టణ శాఖల ఆధ్వర్యంలో జరిగినది. విశ్రాంత ఉపాధ్యాయులు వలవల శ్రీరామమూర్తి యుటియఫ్ పతావిష్కరణ చేశారు.

**ఏలూరు :** ఏలూరు జిల్లా కార్యాలయంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్.కె.సాబ్జీ యుటియఫ్ పతకాన్ని ఆవిష్కరించి సందేశమిస్తూ మన అమరవీరుల త్యాగాల ఫలితంగా మనం అనుభవిస్తున్న సౌకర్యాలు, వాటిని నిలబెట్టు కోవాలంటే అందరం బాధ్యతతో పనిచేయాలని ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. తణుకు డివిజన్‌లో జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీకాంత్ యుటియఫ్ జెండా ఎగురవేశారు. ఆయన తణుకు, తణుకు టౌన్, ఉండ్రాజవరం, పెరవలి, ఇరగవరం, అత్తిలి మొదలగు మండలాల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందేశమిస్తూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా పనిచేస్తూ యుటియఫ్ ఉద్యమాన్ని ముందుకు నడపాలని పిలుపునిచ్చారు. మొత్తంగా జిల్లాలో 33 కేంద్రాల్లో ఆవిర్భావ దినోత్సవం జరపామని 833 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా అనేక మండలాల్లో మోటారు సైకిళ్ళ ర్యాలీ నిర్వహించారు.

**పెంటపాడు :** జిల్లా కార్యదర్శి టివి రామకృష్ణ నేతృత్వంలో కె.కన్నయ్య యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. తదుపరి జరిగిన సభకు మండల శాఖ గౌరవాధ్యక్షులు బాల భాస్కరరావు, టివి రామకృష్ణ, మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

**జంగారెడ్డి గూడెం :** యుటియఫ్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కె.శ్యాంబాబు యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శాఖ అధ్యక్షులు కె. గంగరాజు అధ్యక్షత వహిస్తూ

ఉపాధ్యాయులు హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా భావించి పనిచేయాలన్నారు. ప్రధానకార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ నేటి జీత భత్యాలు, సౌకర్యాలు నాటి నాయకుల త్యాగ ఫలమని ఈ తరం గుర్తెరగాలన్నారు.

**అత్తిలి :** స్థానిక యుపి పాఠశాలలో జిల్లా కార్యదర్శి జి.వి.రామానుజ రావు ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎంఇఓ జివి ప్రభాకర్‌రావు పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా రామానుజరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర గుర్తుకుతెస్తూ చెన్నుపాటి, ఏవిఎస్, మైనేని మొదలగు త్యాగధనుల ఫలాలను మనం అనుభవిస్తున్నామని వాటిని నిలబెట్టుకోవడం అంటే ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడం ఒక్కటే మార్గమని సూచించారు. తదుపరి అత్తిలిలో పెద్దఎత్తున మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

**పాలకొల్లు :** యుటియఫ్ 40 వసంతాల పండుగ సందర్భంగా సీనియర్ నాయకులు వలవల శ్రీరామ్మూర్తి యుటియఫ్ జెండా ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ నాటి స్థితిగతులు, నాయకుల త్యాగాలు, ఉద్యమ చరిత్ర క్లుప్తంగా వివరించారు. పట్టణశాఖ అధ్యక్షులు వై. ప్రభాకర శాస్త్రి అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కార్యదర్శి ఏకెవి రామభద్రం, మండలశాఖ ప్రధానకార్యదర్శి జి.రాజశేఖర్ నేతృత్వంలో పట్టణంలో భారీ మోటారు సైకిల్ ర్యాలీ జరిగింది.

**భీమవరం :** యుటియఫ్ ఆవిర్భవించి 40 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆగస్ట్ 10న ఆవిర్భా సభ జరిగింది. సభకు యుటియఫ్ జిల్లా కార్యదర్శి బి.గోపీమూర్తి అధ్యక్షత వహించారు. ఉద్యమ పతాకాన్ని సీనియర్ నాయకులు ఎం.గాంధీరాజు ఆవిష్కరించారు. తరువాత పట్టణంలో ఊరేగింపు జరిపారు. ఊరేగింపు మావుళ్ళమ్మగుడి సెంటరు, తాలూకా ఆఫీస్‌నందు, సెంటర్, ప్రకాశం చౌక్, అంబేద్కర్ సెంటర్‌ల మీదుగా సాగింది. సభలో నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడు కోవాలని, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని, ఉద్యమ నిర్మాతలైన అప్పారి వెంకట స్వామి, రామిరెడ్డి, పోలిశెట్టి, రాఘవరాజు, సుబ్బరాజుల ఆశయ సాధనకు అందరూ అంకితం కావాలన్నారు. సుదీర్ఘకాలం ఉపాధ్యాయ ఉద్యమంలో పనిచేసిన ఎం.గాంధీరాజు, జి.జేమ్స్, ఎంవిఎస్ సుబ్బ రాజు, కె.సత్యనారాయణ రాజు, యర్రా వెంకటేశ్వరరావు, కె.సూర్య నారాయణ రాజు, గూడూరి నర్సింహమూర్తి, బి.డేవిడ్‌రాజు, ఓరుగంటి సత్యనారాయణ, శ్రీనివాసుల ఆచార్యులను దుశ్శాలువలతో సత్కరించారు. జిల్లా కార్యదర్శి ఎం.ఐ.విజయకుమార్ పాల్గొని ప్రసంగించారు.

## అనంతపురం

యుటియఫ్ 40వ ఆవిర్భావ సభను ఆగస్ట్ 10న యుటియఫ్ భవన్‌లో పూర్వ అధ్యక్షులు టి.ఇమామ్‌సాబ్ యుటియఫ్ పతాకావిష్కరణ గావించి ఉద్యమ గీతాన్ని ఆలపించారు. తదుపరి జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్ర అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ డా॥గేయానంద్ మాట్లాడుతూ యుటియఫ్ గత 40 సం॥లుగా ఉపాధ్యాయ విద్యారంగాభివృద్ధి కోసం ఎన్నో పోరాటాలు పటిష్టతకు పాటుపడ్డారని, ఉపాధ్యాయ సంక్షేమం, జీత భత్యాల మెరుగకు, సామాజిక బాధ్యతతో కరువు ఏర్పడినప్పుడు గంజి కేంద్రాలను సైతం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.

యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 250మంది బాలికలకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతలుగా శివ రుద్రమారుతీ, సూర్యదర్శి బుక్‌స్టాల్ యాజమాని సహాయ సహకారాలు అందించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.కె.నాగేంద్రబాబు, పూర్వ అధ్యక్షులు టి.ఇమాంసాబ్ గౌరవాధ్యక్షులు ఎస్.మహమ్మద్ జిలాన్, సహాధ్యక్షులు ఆర్.సుజాతమ్మ, అధ్యక్షులు కె.నాగేంద్ర, ప్రధానకార్యదర్శి వి.కోటేశ్వరప్ప, కోశాధికారి పి.ఈశ్వరయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ సాయినాథబాబు, తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం

జిల్లా వ్యాప్తంగా ఉత్సవాల వాతావరణం, ఉద్యమ స్ఫూర్తిని నింపింది. 8 ప్రాంతీయ కేంద్రాల్లో పతాకావిష్కరణలు జరిగాయి. విజయనగరంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.శివవర్మ, బొబ్బిలిలో రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, పార్వతీపురంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.మురళీమోహన్, ఎస్.కోటలో మండల గౌరవాధ్యక్షులు ఎ.సూర్య నారాయణ, గజపతి నగరంలో అధ్యక్షులు పి.లక్ష్మణరావు, సాలూరులో ఎన్.విజయ్‌కుమార్, భోగాపురంలో జిల్లా కార్యదర్శి ఇ.రాములప్పుడు, గరివిడిలో జిల్లా కార్యదర్శి ఎ.సత్యశ్రీనివాస్‌లు పతాకావిష్కరణలు చేశారు. 7 మండలాల ఉపాధ్యాయులు, విజయనగరంలో పాల్గొన్నారు. అనంతరం సమావేశం జిల్లా అధ్యక్షులు డి.రాము అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శేషగిరి 40 వసంతాలు నిండిన యుటియఫ్ విజయాలను, ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్లు కె.శ్రీనివాస్, జి.నిర్మల, జె.ఈశ్వరరావు, రాముల ప్పుడు, పి.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. గరివిడిలో వృద్ధులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. జిల్లా కార్యదర్శులు ఎం.కృష్ణారావు, ఎం.అప్పల నాయుడు, భూపతి, బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు. ఎస్.కోటలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకట రావు, ఉమామహేశ్వరరావు, రమణలు పాల్గొన్నారు. గజపతి నగరంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జి.వి. నారాయణ, తాడు, శ్రీను, భాస్కరరావులు పాల్గొన్నారు. బొబ్బిలిలో 8వ తేదీన 100 మొక్కలు ఉప విద్యాశాఖ కార్యాలయం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పర్యావరణాన్ని పరిరక్షించండి అనే నినాదంతో మొక్కలు నాటారు. 9వ తేదీన బొబ్బిలి కేంద్రంలో 25మంది టీచర్లు రక్తదానం చేశారు. డా॥ సత్యన్నారాయణ మూర్తిగారి నేతృత్వంలో బ్లడ్ క్యాంప్ జరిగింది. శిబిరాన్ని రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధి జె.పైడితల్లి ప్రారంభించారు.

## కడప

యుటియఫ్ 40వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.ఓబుల్‌రెడ్డి, బి.లక్ష్మిరాజ మాట్లాడుతూ గత 40 సం॥లుగా ఉపాధ్యాయుల సంక్షేమానికి, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు విశేష కృషి చేసిందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడు కోవడం మనందరి బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ ఎస్.వి.సుబ్బరాజు, గంగిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వసంతకుమార్, జి.వి. టి.మురళీ తదితరులు పాల్గొన్నారు. ఈ రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది టి.ఎస్.ఇస్మాయిల్ మెడికల్ ఆఫీసరు పి.వి.నారాయణ రాజు మేనేజర్ మరియు సిబ్బంది సహకరించారు.

**చిత్తూరు**

యుటియఫ్ 40వ వార్షికోత్సవాన్ని చిత్తూరు జిల్లా కేంద్రంలోని యుటియఫ్ భవనంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు శ్రీరామమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేస్తూ అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిదన్నారు. అనంతరం యుటియఫ్ కార్యాలయం నుండి గాంధీ విగ్రహం కూడలి వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గౌరవాధ్యక్షులు పి.కోదండరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో సంఘం యొక్క నిబంధనావళి ప్రకారం పనిచేయాలని సంఘ నిర్మాణం పటిష్టత చేయాలని కోరారు. యుటియఫ్ పత్రికా జిల్లా బాధ్యులు పట్టాభి, నాయయులు క్రిష్ణమూర్తి రెడ్డి, నాగరాజు, కృష్ణయ్య, భాను ప్రకాష్ 200కుపైగా పాల్గొన్నారు.

**పుత్తూరు :** చిత్తూరు జిల్లా పుత్తూరులో యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం జిల్లాశాఖ కార్యదర్శి ఎస్.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో పుత్తూరు పట్టణంలో 100మందికి పైగా యుటియఫ్ పతాకాలు చేతబూని మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు డివిజన్ నాయకులు రాబర్ట్, జయశీలన్, వేణుగోపాల్ దశరథ, చెంగల్రాజు, మునిస్వామి, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి**

యుటియఫ్ ఆవిర్భవించి 40 సం॥లు పూర్తి అయిన సందర్భంగా తూర్పుగోదావరి జిల్లాలో ఉపాధ్యాయులు 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని అత్యుత్సాహంగా నిర్వహించారు. జిల్లా మొత్తంగా 55 కేంద్రాల్లో యుటియఫ్ పతాకావిష్కరణలు జరిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఉద్యమంలో పనిచేసిన సీనియర్ కార్యకర్తలను శాలువా, మెమోంటోల తో సత్కరించారు. వివిధ మండల / పట్టణ శాఖలు 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులు, విద్యార్థుల్ని అభినందించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రాంతీయ కార్యాలయాల్లో పతావిష్కరణలు చేయడమైనది. జిల్లా వ్యాపితంగా జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమాల్లో 1018మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాకినాడ :** జిల్లా కేంద్రంలో కాకినాడ యుటియఫ్ హోమ్‌నందు జిల్లా అధ్యక్షులు జి.ప్రభాకరవర్మ యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 40 సం॥ల కాలంలో మన సీనియర్ నాయకులు అనేక సౌకర్యాల్ని ఉద్యమాల ద్వారా సాధించారు. వాటిని నేటితరం ఉపాధ్యాయులు అనుభవిస్తున్నారు. కాని నేటి పాలకవర్గ విధానాల వలన సాధించిన సౌకర్యాలు ఒక్కొక్కటి రద్దు చేయబడుతున్నాయి. వీటికి వ్యతిరేకంగా ఉపాధ్యాయులు ఐక్యంగా పోరాడవలసి యున్నది. నేటితరం ఉపాధ్యాయులు మరింత చైతన్యం పెంచుకోవాలన్నారు. పతాకావిష్కరణల కార్యక్రమంలో కాకినాడ నగరం, కరప, కాజులూరు, తాళ్ళరేవు, పేదపూడి మండలాల నుండి కార్యకర్తలు, మాజీ జిల్లా కార్యదర్శి సిహెచ్.సత్యనారాయణరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, జిల్లా కార్యదర్శులు చక్రవర్తి, జె.అప్పారావు, ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు మొ॥ వారు పాల్గొన్నారు. అనంతరం మిఠాయిలు పంచడమైనది.

**అమలాపురం :** అమలాపురం ఎంప్లాయీస్ హోమ్‌నందు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. సీనియర్ నాయకులు డి.శ్రీరామమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సందేశమిస్తూ సంఘం ఏర్పడిన వెంటనే 23 జిల్లాలకు సంఘాన్ని విస్తరింపచేయటం, ప్రాంతం, కేడర్, మేనేజ్‌మెంట్ ఉపాధ్యాయుల అందరిని కలుపుకొని ఐక్యంగా ఉద్యమించడం, ఎమర్జెన్సీని ఎదుర్కొవడం, పని గంటల పెంపుని అడ్డుకోవడం, ఎయిడెడ్ సమస్యల పరిష్కారం, రీగ్రూపింగ్ స్కేళ్ళు రూపకల్పన తొలినాటి విజయాలను, ఈ 40 యేండ్ల కాలంలో స్వతంత్రంగా, ఐక్యంగా లెక్కలేనన్ని పోరాటాలు నిర్వహించి, మరచిపోలేని విజయాలను సాధించమన్నారు. అందుకే ఉపాధ్యాయులు యుటియఫ్‌ను పెద్ద సంఘంగా అదరించారని ఈ కాలమంతా నాయకులు, కార్యకర్తల త్యాగం, నిజాయితీ, ఆర్థిక క్రమశిక్షణ ఎన్నదగ్గినవన్నారు. అమలాపురం రూరల్, టౌన్, ఐనవిల్లి, అల్లివరం, ఉప్పలగుప్తం శాఖలు నుండి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సీనియర్ కడలి సత్యన్నారాయణ, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి టి.కామేశ్వరరావు, సుబ్బారావు మొ॥ వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు కార్యకర్తలను ద్దేశించి ఉద్యమ సందేశం యిచ్చారు.

**రాజమండ్రి ప్రాంతీయ కార్యాలయం :** రాజమండ్రి కంచాల చెరువు వద్దగల యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయం వద్ద 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాశాఖ సహాధ్యక్షురాలు ఎన్.అరుణకుమారి యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఎ.షరీఫ్, ఎం.విజయగౌరి, టి.జి.వాషింగ్టన్ మరియు రాజమండ్రి రూరల్, పట్టణ శాఖల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహాధ్యక్షురాలు ఎన్.కుమారి ఉద్యమ సందేశం యిస్తూ పోరాడి సాధించిన సౌకర్యాలు నిలబెట్టుకోవడంలో నేటితరం కార్యకర్తలు మరింత ఉద్యమ స్ఫూర్తితో సంఘంలో పని చేయాలన్నారు. ఈనాడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన ప్రభుత్వ విద్యారంగం కునారిల్లు పోతున్నది. దీనిని రక్షించుకోనుటకు అంకిత భావంతో పనిచేయాలని కోరారు.

**శ్రీకాకుళం**

ఉద్యమాలతోనే ప్రభుత్వ విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారమవుతాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ఉద్యోగ, కార్మిక, ప్రజా వ్యతిరేక, తిరోగమన విధానాలను ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలని పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ యుటియఫ్ 40వ వసంతోత్సవాల సందర్భంగా జిల్లా అధ్యక్షులు గిరిధర్ అధ్యక్షతన జరిగిన సదస్సులో పాల్గొని పిలుపు నిచ్చారు. ముందుగా యుటియఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు కె.కామేశ్వర రావు ఆవిష్కరించగా, పతాక గేయాన్ని యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.మణిమాల, ధనలక్ష్మి ఆలపించారు. సదస్సులో క్రిష్ణా, గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు ప్రసంగిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ పోస్టులు, ఎంఇఓ పోస్టులు, డివై ఇఓ పోస్టులు తదితరాలు ఖాళీగా వుంటే విద్యా ప్రమాణాలు ఎలా సాధ్యమని, పర్యవేక్షణ లేకుండాపోతుందని విద్యా సంస్కరణలు తిరోగమన ఫలితాలనిచ్చే ప్రమాదముందని వారు హెచ్చరించారు.

యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్.కె.సాబ్జీ ప్రసంగిస్తూ అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజికస్పృహ లక్ష్యాలుగా ఉపాధ్యాయ సంక్షేమానికి రాజీలేని పోరాటం చేస్తున్న యుటియఫ్‌ను మరింత బలోపేతం చేయాల్సిందిగా కోరారు. టెక్కలి ఉప విద్యాశాఖాధికారి కె.అప్పారావు చేతుల మీదుగా 10వ తరగతి పరీక్షలలో 100% సాధించిన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మెమెంటోలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర, సహాధ్యక్షులు ఎస్.కిషోర్ కుమార్, కోశాధికారి పి.అప్పారావు, జిల్లా కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలు

### గుంటూరు

ఎస్‌టిఎఫ్ఐ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక యుటియఫ్ కార్యాలయం వద్ద ఆగస్ట్ 12న ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని ఎస్‌టిఎఫ్ఐ ఆడిట్ కమిటీ సభ్యులు జి.ప్రభుదాసు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల ఉపాధ్యాయులు, ఉద్యమాలతో కలిసి దేశావ్యాప్తంగా ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించినట్లు చెప్పారు. విద్యారంగ ప్రైవేటీకరణ, ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని తెలిపారు. ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఉన్నత పాఠశాలల్లో సెక్షన్ల సంఖ్యకనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని, ఎయిడెడ్ సంస్థల్లో పనిచేసేవారి ఉద్యోగ విరమణ వయస్సును 60కి పెంచాలని, పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని కోరారు. సీనియర్ నాయకుల త్యాగాలను నేటి తరం గుర్తుచేసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాని కి జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు స్వాగతం పలుకగా కార్యాలయం వద్దగల చెన్నుపాటి విగ్రహానికి తొలుత లక్ష్మణరావు పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్ వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం. కళాధర్, ప్రభుజీ, మేరీ, బాజీబాబా, సాయిబాబు, మురళీకృష్ణ పాల్గొన్నారు.

### కడప

యుటియఫ్ జిల్లా కార్యాలయంనందు ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మిరాజ ఎస్‌టిఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయటానికి కృషి చేయాలన్నారు. విద్య ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. రక్షణశాఖ రైల్వే, లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పోరేషన్ (ఎల్ఐసి) ప్రైవేటీకరణకు పూనుకోవటం మోడీ నియంతృత్వ ధోరణికి నిదర్శనమన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎస్‌టిఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ ఎస్.వి.సుబ్బరాజు, ఆడిట్ కన్వీనర్ ఏడి దేవదత్త, జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి, శంకర్, గంగిరెడ్డి, హరినాథ్‌బాబు, కె.గంగన్న, పి.నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

### తూర్పుగోదావరి

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) 15వ ఆవిర్భావ దినోత్సవం 2014 ఆగస్ట్ 12న తూర్పుగోదావరి జిల్లాలో డివిజన్ కేంద్రాలో జెండా ఆవిష్కరణలు జరిగాయి. రాజమండ్రి ప్రాంతీయ కార్యాలయం వద్ద యుటియఫ్ సీనియర్ కార్యకర్త మరియు మాజీ ఎస్‌టిఎఫ్ఐ నాయకులు పి.పుల్లయ్య ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటియఫ్ జాతీయ ఉపాధ్యాయ ఉద్యమాలలో చురుకైన పాత్ర నిర్వహించింది. 2000 సం॥లో ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భవించింది. జాతీయ స్థాయిలో విద్యారంగ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు ఎన్.అరుణకుమారి, జిల్లా కార్యదర్శి ఎ.షరీఫ్, జి.వాషింగ్టన్, ఎం.విజయగౌరి, రాజమండ్రి రూరల్, టౌన్ రాజానగరం బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమలాపురం ప్రాంతీయ కార్యలయం ఎంప్లాయీస్ హోమ్ నందు జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు కాకినాడ జిల్లా కార్యాలయం వద్ద జిల్లా ప్రధానకార్యదర్శి కె.సత్తిరాజు ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని ఎగుర వేశారు.

### తాడేపల్లి

ఎన్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం, యుటియఫ్ 40వ వార్షికోత్సవం సందర్భంగా మండల యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద 2014 ఆగస్ట్ 12 ఎస్‌టిఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ఎస్‌టిఎఫ్ఐ, యుటియఫ్ మాత్రమే పోరాడు తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు జి.శివనాగేశ్వర రావు, కార్యదర్శి జి.శ్రీనివాసరావు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ యు.రాజశేఖర్, రాంబాబు, మురళిబాబు, అనంతశివ, కె.వెంకటేశ్వర రావు, ఆంజనేయు లు, ఎస్.కె.అన్వర్ పాల్గొన్నారు.

### అనంతపురం

యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఆగస్ట్ 12న జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఆర్.సుజాతమ్మ ఎస్‌టిఎఫ్ఐ ఉద్యమ పతావిష్కరణగావించారు. జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం అమలుపరచాలని అందుకోసం అన్ని రాష్ట్రాలలో ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భవించిందని, విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నందున నిధులు, విధానాలకై రాబోయే కాలంలో కేంద్రంతో పోరాడాల్సి వస్తుందన్నారు. జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్ర మాట్లాడుతూ ఎస్‌టిఎఫ్ఐ బలోపేతానికి యుటియఫ్ ఎనలేని కృషి చేయాలన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి వి.కోటేశ్వరప్ప, జిల్లా కార్యదర్శి ఎస్.వేణుగోపాల్‌రెడ్డి, నగర నాయకులు రామకృష్ణ, తిప్పయ్య, మండల నాయకులు శ్రీనివాసులు, విక్టర్ గోవిందు, శివరుద్ర, మాజీ కోశాధికారి ఈశ్వరయ్య, అనిల్, వెంకటేసు పాల్గొన్నారు.

## ప్రాంతీయ విద్యా సదస్సు విజయవంతం

యుటిఎఫ్ అనంతపురం కదిరి ప్రాంతీయ విద్యా సదస్సు జిల్లా సహాధ్యక్షులు వి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆగస్ట్ 20న మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.మహమ్మద్ జిలాన్, అధ్యక్షులు కె.నాగేంద్ర, ప్రధానకార్యదర్శి వి.కోటేశ్వరప్ప, జిల్లా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి మాట్లాడుతూ హెల్త్‌కార్డ్స్ పిఆర్‌సీ అప్‌గ్రేడేషన్ రేషనలైజేషన్, బదిలీలు, బదిలీ అయిన ఉపాధ్యాయులు రిలీవింగ్ గూర్చే క్షుణ్ణంగా వివరించారు. గౌరవాధ్యక్షులు మండల నిర్మాణం, సంఘ నిబద్ధత, విద్యా వికాస ఉద్యమం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి యుటియఫ్ కృషి గురించి వివరించారు. అధ్యక్షులు భవిష్యత్తుకర్త నాయకులను వివరించారు. ప్రధానకార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ మహిళా ఉపాధ్యక్షులు వర్క్‌షాప్‌లు, కవులు, కళాకారుల సమావేశాలపై ప్రాముఖ్యత గురించి తెలిపారు.

# వివిధ జిల్లాలలో జరిగిన సదస్సులు

## నవ్యాంధ్రప్రదేశ్

### విద్యాభివృద్ధి - అవకాశాలు అంశంపై సదస్సు

యుటియఫ్ వ్యవస్థాపక దినోత్సవం 2014 ఆగస్ట్ 10ని పురస్కరించుకొని డివిజన్ స్థాయి సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో బొబ్బిలి, రామభద్రాపురం, మక్కువ, బాడంగి, తెర్లాం, సీతానగరం, సాలూరు మండల, పట్టణ ఉపాధ్యాయులు 220మంది పాల్గొన్నారు. సదస్సుకంటే ముందు గాంధీ బొమ్మ సెంటరు నుండి ఉపాధ్యాయుల ప్రదర్శన జరిగింది. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, ర్యాలీని రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి ప్రారంభించారు. 40 వసంతాల గుర్తుగా తొలుత 40 మోటారు బైక్‌లు యుటియఫ్ పతాకాలతో పట్టణమంతా ప్రచారం చేశారు. తరువాత 93 బైక్‌లతో ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులంతా యుటియఫ్ పతాకావిష్కరణలో పాల్గొన్నారు. పతాకాన్ని సీనియర్ నాయకులు జి.వెంకటనాయుడు ఆవిష్కరించారు.

అనంతరం లోకబంధు రెసిడెన్సీలో జిల్లా కార్యదర్శి పి.మధుసూదన రావు అధ్యక్షతన సదస్సు ప్రారంభం అయింది. సదస్సుకు జిల్లా కార్యవర్గ సభ్యులు వి.ప్రసన్నకుమార్ స్వాగతం పలికారు. ముఖ్య అతిథులుగా బొబ్బిలి శాసనసభ్యులు ఆర్‌వి సుజయకృష్ణరంగరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ టి.అచ్యుతవల్లి, రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరిలు పాల్గొని ప్రసంగించారు. విద్యాభివృద్ధికి గల అవకాశాలు, ఆటంకాలపై సమగ్ర సర్వేలు చేసి పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని, ఈ ప్రాంతంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తిస్థాయి కృషి చేయాలని, ఆనాటికంటే నేడు ఉన్న కమ్యూనికేషన్ వ్యవస్థను వినియోగించుకోవాలని, ఈ ప్రాంతంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తిస్థాయి కృషి చేస్తానని ఎమ్మెల్యే సదస్సులో అన్నారు. పురపాలక చైర్మన్ టి.అచ్యుతవల్లి మాట్లాడుతూ అందరం కలిసి ఐక్యంగా కృషి చేస్తే సాధ్యంకానిది లేదని, ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని, యుటియఫ్ చేసిన కృషి, నూతన పాఠశాల ఏర్పాటుకు దోహదపడిందని అన్నారు.

రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి చర్చాపత్రాన్ని ప్రవేశపెడుతూ విద్యారంగానికి గల ఆటంకాలను, అవకాశాలను వివరించారు. విద్య అభివృద్ధికి అనుసంధానంగా బలోపేతంచేస్తే కుటుంబాలలో విద్య పట్ల ఆసక్తి మరింత పెరుగుతుందని అన్నారు. మౌలిక వసతుల కొరత, కార్పొరేట్ విద్యా సంస్థల నియంత్రణ వంటి అంశాలపై విధానపరమైన నిర్ణయాలు పాలకులు తీసుకోవాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.మురళీమోహన్, జెవిసి చైర్మన్ మహందాత నాయుడు, బొబ్బిలి, బాడంగి మండలాల విద్యాశాఖాధికారులు కె.ప్రసాద్, జి.పుష్పారావు, జనవిజ్ఞాన వేదిక జిల్లా సహాధ్యక్షులు పి.సత్యనారాయణ, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు, అన్ని మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సదస్సుకు జిల్లా కార్యదర్శి వై. స్వామినాయుడు వందన సమర్పణ చేశారు.

### యుటియఫ్ 40 వసంతాల ఉత్సవాల సందర్భంగా పార్వతీపురం డివిజన్ సదస్సు

విజయనగరం జిల్లా పార్వతీపురం డివిజన్ కేంద్రంలో "నవ్యాంధ్ర ప్రదేశ్ – అభివృద్ధికి అవకాశాలు" అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సు జిల్లా కార్యదర్శి టి.రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ప్రధాన వక్తగా యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అప్పటికీ, ఇప్పటికీ యుటియఫ్‌నే టీచర్లకు రక్షణనిస్తుందని అన్నారు. యుటియఫ్ లక్ష్యాలు, ఆశయాలు, సమరశీల పోరాటాలే. అతి చిన్న సంఘంగా 1974లో ఏర్పడిన రాష్ట్రంలోనే అతిపెద్ద సంఘంగా తన కార్యకలాపాలను కొనసాగిస్తుందన్నారు. ఐక్య ఉద్యమాల కు ప్రాధాన్యతమిస్తూ ఆందోళనలు చేపట్టిన చరిత్ర వుందని, బడి పంతుళ్ళ జీవన స్థితి గతులను మెరుగుపరచడంలో యుటియఫ్ బాధ్యతగా వ్యవహరించిందన్నారు. ప్రస్తుతం విద్యారంగంను బలోపేతం చేయడానికి తన భుజంపై కర్తవ్యాన్ని తీసుకుందని అన్నారు. గిరిజన విద్యపై యుటియఫ్ ప్రత్యేక విజన్ ఉందన్నారు.

సదస్సులో మున్సిపల్ చైర్‌పర్సన్ డి.శ్రీదేవి మాట్లాడుతూ ఇప్పటి పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలంటే విస్తృత ప్రచారం జరగాలని అన్నారు. ట్రైటా రాష్ట్ర అధ్యక్షులు పి.లక్ష్మణరావు మాట్లాడుతూ ఇప్పటికీ విద్యలో వెనుకబడిన ప్రాంతాలు వెనుకబాటులోనే ఉన్నాయని, ప్రభుత్వాలు సమగ్ర సర్వేలు నిర్వహించి క్షేత్రస్థాయి సమస్యలపై దృష్టిపెట్టాలని అన్నారు.

యుటియఫ్ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఎస్.మురళీమోహన్ చర్చాపత్రాన్ని ప్రవేశపెడుతూ ఆ ప్రాంతం విద్యలో సమగ్రాభివృద్ధి జరగాలం టే నిధులు కేటాయింపు పెంచాలని, గిరిజన విద్యాభివృద్ధికి ఆటంకాలు తొలగించాలని, అవకాశాలను వినియోగించుకోవాలని, ఉపాధ్యాయుల పని సంస్కృతిని మెరుగుపరుచుకోవాలన్నారు. యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఇప్పటికే విద్యారంగం పట్ల యుటియఫ్‌గా వుండే వైఖరులను, జిల్లా వ్యాప్తంగా విద్యావికాస ఉద్యమ కార్యక్రమాల ను, ఆందోళనల వలన సాధించే విజయాలను తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి.రాము, సహాధ్యక్షులు జి.నిర్మల, కొమరాడ, గుమ్మల లక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి, పార్వతీ పురం పట్టణ, మండల శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, ఉపాధ్యాయులు దాదాపు 270మంది పాల్గొన్నారు.

అనంతరం సభలో పదవ తరగతి ఫలితాలలో శతశాతం సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, 10/10 గ్రేడులను సాధించిన విద్యార్థులను, ట్రిపుల్ ఐటిలు సాధించిన పాఠశాలలను ఘనంగా సత్కరించారు. ఈ సత్కార కార్యక్రమం పార్వతీపురం మున్సిపల్ చైర్ పర్సన్ డి.శ్రీదేవి, యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి చేతుల మీదుగా జరిగాయి.

### 40 వసంతాల ఆవిర్భావ దినోత్సవ సదస్సు

యుటియఫ్ ఆవిర్భవించి 40 సం॥లు అయిన సందర్భంగా ప్రకాశం జిల్లా కనిగిరిలో ఆగస్ట్ 10న ఆవిర్భావ సదస్సు జిల్లా అధ్యక్షులు పిల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దాచూరి రామిరెడ్డి, యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.శ్రీనివాసరరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కె.కృష్ణమూర్తి హాజరయ్యారు. జిల్లా కార్యదర్శి నల్లపు రామచంద్రారెడ్డి

కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కనిగిరి ప్రాంతీయ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎందరో త్యాగజీవుల కృషి ఫలితంగా రాష్ట్రంలో సంఘం అగ్రగామిగా నిలిచిందని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, విద్యారంగాభివృద్ధికి రాజీలేని పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం యుటియఫ్ మాత్రమేనని ఉపాధ్యాయులందరూ సంఘ అభివృద్ధికి కృషి చెయ్యాలన్నారు. ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన వల్ల అన్ని సమస్యలతోపాటు విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలు తీవ్ర తరమవుతాయని భవిష్యత్‌లో చేపట్టే ఉద్యమాల్లో ఉపాధ్యాయులందరూ భాగస్వాములు కావాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ దాచూరి రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర యుటియఫ్‌లో ప్రకాశం జిల్లాకు ఉన్న ప్రత్యేకతను కాపాడాలని అన్నారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి బదిలీలు, ప్రమోషన్లు, పీఆర్‌సీ రేషనలైజేషన్ మొ॥ విషయాలను వివరణ యిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు జిల్లాలో పెండింగ్‌లో వున్న ప్రమోషన్లు, రెగ్యులరైజేషన్ మొ॥ విషయాల గురించి జిల్లా రిపోర్టును అందజేశారు. రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై యుటియఫ్ కృషి చేస్తున్నదన్నారు. యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ కె.కృష్ణమూర్తి, యుటియఫ్ సీనియర్ నాయకులకు ఎమ్మెల్సీల చేతుల మీదుగా ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది.

### ప్రాంతీయ కార్యాలయ ప్రారంభోత్సవం

ప్రకాశం జిల్లా కనిగిరిలో యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయాలన్న చిరకాలకోరిక ఆగస్ట్ 10న యుటియఫ్ 40 వసంతాల ఆవిర్భావ సదస్సు రోజున సాకారమయ్యింది. దాదాపు 30లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కనిగిరి ప్రాంతీయ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్సీ దాచూరి రామిరెడ్డి, సమావేశపు హాలును స్థానిక మున్సిపల్ చైర్మన్ షేక్ మస్తాన్, కంప్యూటర్ గదిని ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం గెస్ట్‌రూమ్‌ను ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిలు ప్రారంభించారు. ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు చెన్నుపాటి లక్ష్మయ్య చిత్రపటానికి మాజీ మంత్రివర్యులు ముక్కు కాశిరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. స్థానిక మండల పరిషత్ అధ్యక్షులు నంబురి వెంకటేశ్వర్లు అప్పారి వెంకటస్వామి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

భవన ప్రారంభం అనంతరం జరిగిన బహిరంగ సభకు అధ్యక్షత వహించిన జిల్లా కార్యదర్శి నల్లపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సంఘం ఆవిర్భవించిన 40 సం॥కు శాశ్వత భవన నిర్మాణం జరిగి నందుకు హర్షం వ్యక్తం చేశారు. భవన నిర్మాణానికి సహకరించిన వారందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియపరచారు. మాజీ ఎమ్మెల్సీ రామిరెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా యుటియఫ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేవిధంగా భవన నిర్మాణంగావించిన కనిగిరి యుటియఫ్ ప్రాంతీయ మండలాల బాధ్యులను అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలో ఇలాంటి భవనాలు నిర్మించాలని సూచించారు. ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రకాశం జిల్లా యుటియఫ్‌లో కనిగిరికి ప్రత్యేక స్థానముందని అందుకు తగినట్లుగా భవన నిర్మాణం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి అన్ని వసతులలో జిల్లా రాష్ట్ర కార్యాలయాలకు ధీటుగా కనిగిరిలో యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయము గావించినందులకు యుటియఫ్ బాధ్యులను అభినందించారు. ఉపాధ్యాయులకు మంచి సేవలు అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.రమణారెడ్డి, కె.శ్రీనివాసరావు, జిల్లా సహాధ్యక్షులు డి.వీరాంజనేయులు గౌరవాధ్యక్షులు పి.జాన్‌విలియం, కోశాధికారి జి.హరిబాబు, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ కె.కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం
### సదస్సులో యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి

2014 ఆగస్ట్ 17వ తేదీన విజయనగరం జిల్లా సాలూరు డివిజన్ కేంద్రంలో లయన్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాలల ఆవరణలో సాలూరు మండల ప్రధానకార్యదర్శి జి.విజయ్‌కుమార్ అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్యవక్తగా ఏపియుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలపట్ల నిరంతరం పోరాటాలు నిర్వహించి ఉపాధ్యాయులకు వేగుచుక్కగా నిలిచిందని, ఐక్య ఉద్యమాలతో అనేక ఫలితాలను సాధించామని, అటువంటి మన సంఘం ఆవిర్భవించి 40 సంవత్సరాలు నిండిందని, ఈ 40 యేళ్ళలో మన సంఘ నిర్మాణాన్ని లక్ష సభ్యత్వానికి పెంచుకున్నాం.

విజయనగరం జిల్లాలో విద్యావికాస వేదిక కార్యక్రమాలు, స్థానిక పోరాటాలు రాష్ట్రానికే ఆదర్శంగా ఉన్నాయని, కొనసాగింపు మరింత ఉత్సాహవంతంగా జరపాలన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి విద్యారంగాని కి సంబంధించిన స్థితిగతులను గురించి, సమగ్ర సర్వేలు, విద్యాభివృద్ధికి ఆటంకాలు, అవకాశాలు, స్థానిక పోరాటాల గురించి వివరించారు. జిల్లా అధ్యక్షులు డి.రాము మాట్లాడుతూ ఆ ప్రాంతంలో ఉద్యమ పరిస్థితిని గురించి మాట్లాడారు. 25 సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సాలూరు డివిజన్ నాయకులు రాష్ట్ర ప్రధానకార్యదర్శికి అందివ్వగా సమస్యలపై కృషిని, ప్రస్తుత పరిస్థితిని వివరించారు.

### ప్రభుత్వ బడులు బ్రతికించుకుందాం - కడప

యుటియఫ్ ఏర్పాటు చేసి నాలుగు దశాబ్దాలు అయిన సందర్భంగా "ప్రభుత్వ బడులు బలోపేతం - ఉపాధ్యాయుల పాత్ర" అనే అంశం మీద డిసిఐబి హాట్‌లో జిల్లా అధ్యక్షుడు ఎస్.ఓబుల్ రెడ్డి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడులు బలోపేతం చేయుటానికి ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వ విధానాల వలన ప్రభుత్వ బడులు బలహీన పడుతున్నాయన్నారు. విద్యారంగాన్ని ప్రైవేటీకరణ చేయుటానికి ప్రభుత్వాలు చాపక్రింద నీరులా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల తో, స్థానిక ప్రజలు, నాయకులు అవినాభావ సంబంధం పెంచుకొని ప్రభుత్వ పాఠశాలల నమోదు మెరుగు పడటానికి వీలవుతుంది. పాఠశాలలోని విద్యార్థుల పట్ల సహృద్భావ వాతావరణం కల్గించటం వలన ప్రభుత్వ పాఠశాలలు బలపడుతాయన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మీరాజ మాట్లాడుతూ విద్యాశాఖ పాఠశాలల పని గంటలు పెంచి, ఆర్ట్, క్రాఫ్ట్, వర్క్ ఎడ్యుకేషన్ తదితర ఉపాధ్యాయుల నియామకం చేయకుండా ఉన్నత పాఠశాలల సమయం పెంచటం హాస్యాస్పదమన్నారు. 2014 డిఎస్‌సి ఆర్ట్స్, క్రాఫ్ట్, వర్క్ ఎడ్యుకేషన్ తదితర పోస్టులు నియామకం తరువాత పాఠశాల సమయాలు మార్చాలని డిమాండ్ చేశారు. ఈ విద్యా సదస్సులో జిల్లా గౌరవాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి, సహాధ్యక్షులు ఆర్.ఉషాతులసి, ట్రెజరర్ ఎస్.వి.సుబ్బరాజు, కార్యదర్శి రూతు ఆరోగ్యమేరి, మహేష్‌బాబు, జయచంద్ర వివిధ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యారంగంలో నాణ్యత సమానత్వం రాకుండా అభివృద్ధి అసాధ్యం

నెల్లూరు ఎన్‌జిఓ హోమ్‌నందు యుటియఫ్ ఆధ్వర్యంలో "నవ్యాంధ్రప్రదేశ్ - ప్రభుత్వ విద్యారంగాభివృద్ధి"పై జరిగిన విద్యా సదస్సులో విద్యారంగంలో నాణ్యత సమానత్వం రాకుండా రాష్ట్ర అభివృద్ధి అసాధ్యమని శాసన మండలి సభ్యులు విఠపు బాల సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 7 శ్వేతపత్రాలు విడుదల చేసిందని అందులో విద్యకూడా ఒకటని దీనికి సంబంధించి విధాన పత్రం రావాలసి ఉన్నదని తెలియజేశారు. రాబోయే 15 సం॥ల కాలంలో దేశంలోనే మొదటి మూడు రాష్ట్రాలలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం తెలియజేస్తుందని విద్య-నైపుణ్యాలు పెంపొందించడంలో తద్వారా ఉపాధి కల్పించడం ద్వారా మాత్రమే సాధ్యమని అందుకు నాణ్యత సమానత్వం విద్య అవసరమని తెలియజేశారు.

మన రాష్ట్రంలో తల్లిదండ్రులు సంవత్సరానికి 8863 కోట్ల రూపాయలు విద్య కోసం ఖర్చు పెట్టుచున్నారని అజీంప్రేమ్‌జీ సర్వే ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో విద్యా ప్రమాణాలు ప్రభుత్వ పాఠశాలల కంటే తక్కువగా ఉన్నాయని మన రాష్ట్రంలో 150మందికిపై విద్యార్థులు, 6 గదులు, 6మంది ఉపాధ్యాయులు ఉండే మంచి పాఠశాలలు 1234 మాత్రమే ఉన్నాయని అదే కేరళలో 98% ఇలాంటి పాఠశాలలు ఉన్నాయని, ఇలాంటి ప్రైమరీ స్కూల్స్ మండలానికి 10 పెట్టాలని మంచి విద్యనందించాలని సూచించారు. విద్యా వికాస ఉద్యమాన్ని యుటియఫ్ నిరంతరం కొనసాగించాలని పిలుపునిచ్చారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ పాఠశాలలకు కనీస వసతులు కూడా ఏర్పాటు చేయకుండా ఉపాధ్యాయ ఎంఇఓ, డివైఇఓ లాంటి పోస్టులు భర్తీ చేయకుండా ఉపాధ్యాయులపై నెపంమోపి బయోమెట్రిక్ విధానంతో అంతా సరిచేస్తామన్నట్లు ప్రభుత్వ విధానం ఉందని ఇది ఆచరణలో సాధ్యం కాదని, మంచి పాఠశాలలు మాత్రమే నిలబడతాయని మన కార్యకర్తలంతా పాఠశాలల బలోపేతాని కి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఎల్ఐసి డివిజన్ నాయకులు నగేష్, జిల్లా అధ్యక్షులు సిహెచ్.శ్రీహరి, ప్రధానకార్యదర్శి కె.పరంధామయ్య, గౌరవాధ్యక్షులు జానకిరాం, సహాధ్యక్షులు గోపాల్, రమాదేవి, కోశాధికారి నాగిరెడ్డి, హెచ్ఎం సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.వి.చలపతి, యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, శ్రీదేవి, జిల్లా కార్యదర్శులు మస్తానయ్య, తులసీ రాంబాబు, సుబ్బారావు, జనార్ధనం, చలపతిశర్మ, నవకోటేశ్వర రావు, చిరంజీవి, శేషులు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యావికాస ఉద్యమం రౌండ్‌టేబుల్ సమావేశం

నెల్లూరు జిల్లా కావలి ప్రాంతీయ మండలశాఖ ఆధ్వర్యంలో విద్యా వికాస కార్యక్రమంలో భాగంగా ఆగస్ట్ 24న పెన్షనర్స్ భవనం, కావలినందు "ప్రభుత్వ విద్య - అవశ్యకత" - "ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుత పరిస్థితులు - మెరుగుపరచుకోవడం ఎలా?" అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించబడినది. దీనికి జిల్లా గౌరవాధ్యక్షు లు పి.జానకీరామ్ సమన్వయ కర్తగా వ్యవహరించారు. చర్చా వేదికలో కావలి, జలదంకి, కొండాపురం, వరికుంటపాడు మండలాల విద్యాశాఖాధికారులు టి.సత్యనారాయణ, ఎం.భాస్కర్, ఎస్.అబ్దుల్ రజాక్, జయంతిబాబు మరియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపైన వున్నదని అందరికి అందుబాటులో విద్య ప్రభుత్వ బాధ్యత న్నారు. ఉపాధ్యాయులు పనిచేసే ప్రాంతం ప్రజలతో సత్సంబంధాలు వుండాలని తల్లిదండ్రులను పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములను చేయాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రం బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించింతే ఆ రాష్ట్రం ఆర్థికంగా విద్యావంతుల శాతంలో ముందుం టుందని పేర్కొన్నారు. 2001 నుండి 2011 వరకు ఎస్ఎస్ఏ ద్వారా 18వేల కోట్లు ఖర్చుపెట్టి 17% నుండి 47%కి ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులు పెరిగారని, తరగతికొక గది, ఒక ఉపాధ్యాయుడు లేకుండా గుణాత్మక విద్య ఎలా సాధిస్తామన్నారు. అదే కేరళలో 98% పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు వుంటే మన రాష్ట్రంలో 6% పాఠశాలల్లో ఈ పరిస్థితి వున్నదని రాష్ట్రంలో 7700 పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలేనని, 40000 పాఠశాలలు ఇద్దరు ఉపాధ్యాయు లతో నడుస్తున్నవేనని, ఇవి కొద్ది రోజులు ఏకోపాధ్యాయ పాఠశాలగానే వుంటాయన్నారు. మండలానికి ఒక మోడల్ స్కూల్ అన్ని మౌలిక వసతులతో కామన్ స్కూల్ పద్ధతిలో ఏర్పాటు చేయాలన్నారు. అన్ని మండల శాఖలు విద్యా వికాస కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు దత్తత తీసుకోవాలని నిర్ణయించారు.

ఈ చర్చా వేదికలో ఎన్‌జిఓ నాయకులు ఆర్‌వి నరసారెడ్డి, ప్రధానో పాధ్యాయుల సంఘం కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వర్లు లోక్‌సత్తా నాయకులు సతీష్‌రెడ్డి, జనవిజ్ఞాన వేదిక నాయకులు ఎ.రమణయ్య, రెడ్‌క్రాస్ కార్యదర్శి రవిప్రకాష్, మహిళా సంఘం నాయకురాలు సి. శారద, పూర్ పీపుల్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు చేవూరి చిన్నా, పెన్షనర్స్ సంఘం కార్యదర్శి మల్యాద్రి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళరేవులో విద్యావికాస ఉద్యమం

విద్యావికాస ఉద్యమం యుటియఫ్ జిల్లా శాఖ పిలుపు మేరకు బడిఈడు కల్గిన పిల్లలు అందర్నీ బడిలో చేర్పించి నిలకడగా ఉంచాలని ఉపాధ్యాయ కార్యకర్తలు అందరూ సమిష్టిగా ఆయా గ్రామాలలోని పెద్దలందరినీ కలిసి తల్లిదండ్రులకు విద్యా ప్రాధాన్యతను గురించి తెలియజేయడం, సమావేశాలు నిర్వహించడం జరిగింది.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కృతనిత్యంతో విద్యావికాస ఉద్యమాలను తాళ్ళరేవు మండలంనందు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు తాళ్ళరేవు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు టి.అనంతలక్ష్మి లక్ష్మణరావు, వాసంశెట్టి శ్రీనివాస్, ఎంపిటిసి వాణి, ఎంపిడిఓ రామశివార్జీ, ఎంఇఓ మందాల వీరభద్రరావు, మండలంనందలి జెడ్‌పిహెచ్ఎస్ జిహెచ్ఎంఎస్ మరియు పాఠశాల ఉపాధ్యక్షులు విచ్చేసి ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రధానోపాధ్యాయులను సన్మానించడం, విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవంలను నిర్వహించడం జరిగింది.

పేద మధ్య తరగతి పిల్లలకు కులం, పేదరికం వెనుకబాటు తనం శాపం కాకూడదని ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దడానికి పాఠశాలలను దత్తత తీసుకొని ఆ పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలతోపాటు విద్యార్థులకు కావాల్సిన నోట్‌బుక్స్, పెన్నులు, వర్క్‌బుక్స్ మొ॥ కార్యకర్తలు సిహెచ్ త్రిమూర్తులు, ఎం. గోవిందరాజులు ఆయా పాఠశాలలో పంపిణీ చేశారు.

విద్యార్థులలో విజ్ఞానం, విద్యా సముపార్జనలో పోటీ తత్వాన్ని పెంపొందించడానికి సమాజానికి ఉత్తమ ప్రమాణాలు కల్గిన విద్యావంతులను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలనే తపనతో కార్యకర్తలు వివిఎస్ఎన్ రాజు మరియు దుర్గారావు 10/10 జిపిఏ పాయింట్స్‌తో పాస్ అయిన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందజేశారు.

# 10వ తరగతి విద్యార్థుల అభినందన సభ

## గుంటూరు

యుటియఫ్ మద్దతుతో శాసనమండలిలో ఆరుగురు సభ్యులు గెలిచారని, దీనిద్వారా యుటియఫ్ పట్ల ఉపాధ్యాయుల్లో ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. యుటియఫ్ 40వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలో 10వ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయులకు అభినందన సభ జరిగింది. స్థానిక పాతబస్టాండ్ వద్ద గల పరీక్షా భవన్‌లో జరిగిన ఈ సదస్సుకు ఎమ్మెల్సీలు కె.ఎస్.లక్ష్మణరావు, బొడ్డు నాగేశ్వరరావు, పాఠశాల విద్య ఆర్జేడీ పి.పార్వతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జి.ప్రభుదాసు అధ్యక్షతన జరిగిన సభలో లక్ష్మణరావు మాట్లాడుతూ 1974వ సంవత్సరంలో ఒక చారిత్రాత్మకమైన అవసరం దృష్ట్యా యుటియఫ్ ఆవిర్భవించింద న్నారు. 66 ప్రభుత్వ పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయుల్ని అభినందిస్తున్నామని తెలిపారు. ఈసారి పదిలో 10/10 గ్రేడ్లు సాధించిన వారు రాష్ట్రంలో జిల్లా 563 మందితో ముందు స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నేడు విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీల కృషి మేరకు జిల్లాకు 150 హైస్కూల్స్‌లో 600 తరగతి గదులు రూ.40 కోట్ల నిధులతో మంజూరు అయ్యాయన్నారు. జిల్లా పరిషత్ నిధుల నుండి ఇప్పటివరకు 100 పాఠశాలల్లో వాచ్‌మెన్లను ఏర్పాటు చేయించాల న్నారు. ప్రతి పాఠశాలకు త్వరలో మంచినీటి ఆర్వో పాయింట్లు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కొన్ని అసంబద్ధ నిర్ణయాలు తీసుకోవటం వల్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పదవ తరగతిలో నూతన సిలబస్‌కను గుణంగా పరీక్షా విధానం కూడా నూతన పద్ధతిలో జరపాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ నిరంతరం శిక్షణ ద్వారానే ఉద్యమం అభివృద్ధి చెందుతుందన్నారు. పాఠశాల విద్య ఆర్‌జెడి పి.పార్వతి మాట్లాడుతూ విద్య నేడు ప్రాథమిక అవసరంగా అందరూ గుర్తిస్తున్నారన్నారు. అందువల్లనే విద్యాహక్కు చట్టం వచ్చిందని చెప్పారు. డిఇఓ డి.ఆంజనేయులు యుటియఫ్‌కి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి

యుటియఫ్ 40వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరిగిన కారక్రమానికి జిల్లా అధ్యక్షులు జి.ప్రభాకరవర్మ అధ్యక్షత వహించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులకు, విద్యార్థులను జిల్లా పరిషత్ చైర్మన్ నామన రాంబాబు అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ జిల్లాను 10వ తరగతి ఫలితాలలో అగ్రగామిగా నిల్పిన ఉపాధ్యాయులను, వారికి తోడుగా నిలిచిన యుటియఫ్ సంఘాన్ని ప్రశంసించారు. ఈ కృషి భవిష్యత్‌లో కొనసాగాలని చెప్పారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు జెఎసి సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల సాధనలో కృషి చేసిన ఉపాధ్యాయుల, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. మరిన్ని ఉత్తమ ఫలితాల సాధన దిశగా ఉపాధ్యాయులు శ్రమించాలని పోటీ పడాలని ఆకాంక్షిం చారు. మారిన సిలబస్, మూల్యాంకనానికనుగుణంగా ఉపాధ్యాయులు కష్టపడాలని, విద్యార్థులను తయారు చేయాలని అన్నారు. ఈ నాలుగు దశాబ్దాల ఫలితాలు మన నాయకుల త్యాగఫలమని వారి సేవలను కార్యదీక్షను కార్యకర్తలకు వివరించారు. రాబోయే కాలంలో మరిన్ని పోరాటాలు సాగించి సిలబస్, పనివేళలు, పీఆర్‌సీ అప్‌గ్రేడేషన్, ఎయిడెడ్ సమస్యల సాధనకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ గుణాత్మక విద్యను అందించేందుకు ఉపాధ్యాయు లు కృషి చేయాలని సూచించారు.

మాజీ శాసనమండలి సభ్యులు కె.జార్జివిక్టర్ విద్యార్థులు బట్టీ విధానం ద్వారా కాకుండా నూతన మూల్యంకన విధానానికనుగుణంగా స్వశక్తితో ఆలోచించి జవాబులు వ్రాయగలిగేలా విద్యార్థులను తీర్చి దిద్దాలని ఉద్బోధించారు. రాష్ట్ర కార్యదర్శి కెఎన్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ నూతన సిలబస్‌కనుగుణంగా ఉపాధ్యాయులకు శిక్షణ యివ్వాల్సి వుందన్నారు.

ఈ కార్యక్రమంలో 169 హైస్కూళ్ళ నుండి ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు 10 జిపిఏ సాధించిన విద్యార్థులు పాల్గొన్నారు. 100% సాధించిన ప్రధానోపాధ్యాయులను సన్మానించడంతోపాటు 10 జిపిఏ సాధించిన విద్యార్థులకు రూ.2000/–లు క్యాష్‌ప్రైజ్‌గా యిచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి కె.సత్తిరాజు, జిల్లా కార్యదర్శులు జోగా అప్పారావు, బి.శ్రీనివాస్, ఎం.వెంకటేశ్వర రావు, ఎన్.విశ్వనాథ్, ఎన్.అరుణకుమారి, ఎన్.వి.ప్రసాద్‌బాబు, చక్రవర్తి తదితరులు పాల్గొన్న ఈ సదస్సులో పెద్ద ఎత్తున ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

## కావలి

ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేయుటకు యుటియఫ్ చేపట్టిన విద్యావికాస కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా కావలి రూరల్ మండలశాఖ మరియు జెవివి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల అభినందన సభ మండల శాఖ అధ్యక్షులు ఎస్‌డి ఫయాజ్ అధ్యక్షతన పెన్షనర్స్ భవనం కావలినందు జరుపబడినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల, విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని, గ్రామాలలో విద్యార్థులు మట్టిలో మాణిక్యాలు లాగా తమ ప్రతిభను కనపరచుచు న్నారని, దేశాభివృద్ధికి విద్య ఎంతో అవసరమని, ప్రపంచంలోని ఎన్నో పేద దేశాలు తమ బడ్జెట్‌లో విద్యారంగానికి మన దేశంకన్న ఎక్కువ నిధులు కేటాయించాయని, ప్రజల చదువుపట్ల

శ్రద్ధ వహించని ఏ దేశము అభివృద్ధి చెందని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగానికి ఎక్కువ బడ్జెట్ కేటాయించి, పాఠశాల విద్యాభివృద్ధికి దోహద పడాలన్నారు. రాష్ట్రంలో ఒకవైపు బడి పిలుస్తున్నది అనే పేరుతో మొక్కు బడి కార్యక్రమము నిర్వహిస్తూ మరోవైపు రాష్ట్రంలో 1448 ప్రాథమికోన్నత పాఠశాలలను స్థాయి తగ్గించడం, ఉపాధ్యాయుల క్రమ బద్ధీకరణ పేరుతో అనేక పాఠశాలలను మూసివేయడం సరికాదన్నారు. ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాల్లో వున్న వారు శంకరన్ ఐఎఎస్‌ని ఆదర్శంగా తీసుకొని తమ బాధ్యతగా కొంత పేద విద్యార్థుల చదువుకు చేయుతనందించాలని కోరారు.

జెవివి రాష్ట్ర ప్రధానకార్యదర్శి శంకరయ్య మాట్లాడుతూ సైన్స్ అందరికి అందుబాటులో వుండాలని, వాటి ఫలితాలను సామాన్య ప్రజలకు అందించగల్గితే కొంత అభివృద్ధి సాధించనట్లేనని, మంచి ఫలితాలు సాధించిన బాల మేధావులను అభినందించడం చాలా సంతోషం అన్నారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి పరంధామయ్య మాట్లాడుతూ ఏ ప్రైవేట్, కార్పొరేటు పాఠశాలలకు తీసిపోకుండ ప్రభుత్వ పాఠశాలలు మంచి ఫలితాలు సాధిస్తున్నామని, అందుకు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 7 ఉన్నత పాఠశాలల నుండి 8 పాయింట్స్‌పైన వచ్చిన 42మంది విద్యార్థులను బహుమతులతో ఎమ్మెల్సీ చేతుల మీదుగా అభినందించారు. అట్లాగే తమ సబ్జెక్ట్‌లో 100% ఉత్తీర్ణత సాధించిన 52మంది ఉపాధ్యాయులను, ప్రధానోపా ధ్యాయులను మండలశాఖ సత్కరించినది. ఈ కార్యక్రమమునకు బిఎంఆర్ ట్రస్ట్ వారు ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి టి.సత్యనారాయణ 50, గోగుల ప్రసాద్ (బిఎంఆర్ ట్రస్ట్) మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు యుటియఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఆర్‌టిల రెన్యువల్ ఉత్తర్వులు

విజయనగరం జిల్లా పార్వతీపురం ఐటిడిఏ పరిధిలో దాదాపు 17 రోజుల పాటు చేసిన పోరాట ఫలితంగా సిఆర్‌టిలు విజయం సాధించారు. యుటియఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో 167మంది సిఆర్‌టిలు మాకు ఉద్యోగంలో చేరేందుకు రెన్యువల్ ఉత్తర్వులు యివ్వాలని చేసిన పోరాటం చేశారు. జులై 25 నుండి ఆగస్ట్ 9వ తేదీ వరకు రిలే నిరాహారదీక్షలు చేపట్టిన నేపథ్యంలో మొత్తం సిఆర్‌టిలు అందరికీ ఉత్తర్వులు ఇచ్చారు. ఆశ్రమ పాఠశాలల్లో 158 సబ్జెక్ట్ టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, గిరిజన విద్యలో బలోపేతం కావాలంటే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్, జిల్లా అధ్యక్షులు డి.రాము, ప్రధానకార్యదర్శి కె.శేషగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శేషగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.శ్రీరాములు, టి. రమేష్, పి.మధులతోపాటు సిఆర్‌టిలు మురళి, ఈశ్వరరావు 150 మంది ఈ ఆందోళనలో పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ సర్వీస్ రూల్స్ విడుదల చేయాలి - APMSTF డిమాండ్

ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్‌లో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ త్వరగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని **APMSTF** అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆర్.ఈశ్వరరావు, ఎన్.బోసుబాబు డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల పలు సమస్యలపై పాఠశాల విద్యా డైరెక్టర్ మరియు కమీషనర్ యు.ఉషారాణిని సెప్టెంబర్ 2న కలిసి మెమోరాండం సమర్పించారు. ఉపాధ్యాయులకు సిపిఎస్‌ను వర్తింపజేయాలని, మధ్యంతర భృతి మరియు కరువు భత్యం బకాయిలు వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న ప్రసూతి మరియు పితృత్వ సెలవులకు సంబంధించిన జీతాలు చెల్లించాలని కోరారు. ఏప్రిల్ 2014 నుంచి పెండింగ్‌లో ఉన్న ఔట్‌సోర్సింగ్ జీతాలు విడుదల చేయాలని మరియు పూర్తిస్థాయి పిజిటి మరియు టిజిటి నియామకాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయుటకు, సర్వీస్ రూల్స్ విడుదలతోపాటు ఐఆర్, డిఏ చెల్లిస్తామని అన్ని సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని కమీషనర్ సానుకూలంగా స్పందించారు.

## పశ్చిమగోదావరి జిల్లాలో 15 నెలలు తర్వాత ప్రమోషన్లు

నెలనెలా ప్రమోషన్లు యివ్వాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలున్నా అధికారుల అలసత్వం కారణంగా ప్రమోషన్లు అమలు చేయబడలేదు. యుటియఫ్ ధర్నాలు, నిరాహారదీక్షలు జరిపిన తర్వాత ప్రమోషన్లు యిస్తామని హామీచ్చి కూడా జిల్లా కలెక్టర్ అమలు పరచలేదు. ఎన్నికల కోడ్ అమలులోనికి రావడంతో మరింత ఆలస్యమైంది. చివరకు ఎన్నికలు జరిగి ప్రజాప్రతినిధులు వచ్చిన తర్వాత వారికి చేసిన ప్రాతినిధ్యం ఫలితంగా ముఖ్యంగా జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు చొరవతో ఎట్టకేలకు 42మంది గ్రేడ్-2 హెచ్ఎంలుగాను, 164మందికి స్కూల్ అసిస్టెంట్లుగాను ప్రమోషన్లు కల్పించినందుకుగాను యుటియఫ్ జిల్లాశాఖ జిల్లా పరిషత్ చైర్మన్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నది. ఈ ప్రమోషన్లు అమలు జరుపడంతో ఉపాధ్యాయుల్లో ఆనందం వెల్లివిరిసింది.

## శంకరం బాడి సేవలు చిరస్మరణీయం

రాష్ట్ర గీతం మా తెలుగు తల్లి మల్లెపూవుదండి గేయరచయిత శంకరం బాడి సుందరాచారి 2014 ఆగస్టు 10న శతజయంతి వేడుక తూర్పుగోదావరి జిల్లా పి.గన్నవరం (మండలం, మెయిన్) ప్రాథమిక పాఠశాలనందు జరిగింది. ముందుగా శంకరంబాడి చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కత్తుల ఆనందరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాపోలు డిగ్రీ కాలేజీ తెలు అధ్యాపకుడు గుర్రం ధర్మాజీ మాట్లాడుతూ శంకరంబాడీ ఉపాధ్యాయుడుగా, పాఠశాల పర్యవేక్షణ అధికారిగా, సాహితీవేత్తగా, పాటల రచయితగా, కళాకారుడుగా రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు.

ఈ కార్యక్రమంలో మండలశాఖ యుటియఫ్ గౌరవాధ్యక్షులు గెద్దం ఆనందరావు, అధ్యక్షులు కె.సురేషకుమార్, ప్రధానకార్యదర్శి వరిగేటి రత్నం, ఉపాధ్యక్షులు పి.వి.చంద్రరావు, నక్కా ప్రసాదరావు, పి. జనార్ధన రావు, ఎ.ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

**రెగ్యులర్ ఖాళీలలో 7671 అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియాకపు ఉత్తర్వులు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**SCHOOL EDUCATION (EXAMS) DEPARTMENT**

School Education Department – engagement of 7671 Academic Instructors against the regular vacancies of School Assistants / Language Pandits / Secondary Grade Teachers for a period 3 months at a remuneration of Rs. 5000/ per month in Primary Schools and Rs. 7000/ per month in High Schools – Orders – Issued.

**SCHOOL EDUCATION (EXAMS) DEPARTMENT**

**G.O. Rt No.214 Dt. 28/8/2014**

**Read the following:**

1. From the C&DSE, AP, Hyderabad, letter Rc No 66/ TRC 1/2012, dt 21/7/2014.
2. From the C&DSE, AP, Hyderabad, Letter Rc No 875/ PS III 1(B4 2) Dt 4/8/2014 & 19/8/20134.

***

ORDER:

In the reference 1st read above, the C&DSE has submitted proposals for permission to notify 10603 vacancies of Teacher posts in the Category of School Assistants / Language Pandits / Secondary Grade Teachers / Physical Education Teachers, for direct recruitment in DSC 2014.

2. As the schedule for conducting DSC 2014 to fill up vacancies is being issued separately and requires some time for its completion, therefore, in view of the academic interest of the students, the C&DSE in the reference 2nd read above, requested the Government to accord permission to engage Academic Instructors who have the requisite qualification D.Ed. / B.Ed. for SGTs and School Assistants as the case may be on a consolidated monthly remuneration of Rs. 5000/ in Primary Schools and Rs. 7000/ in High Schools, initially for a period of three months only.
3. In the circumstances stated by the Commissioner and Director of School Education, AP, Hyderabad, Government after careful examination, hereby permit the C&DSE to engage Academic Instructors for three months against the regular vacancies of School Assistants / Language Pandits / Secondary Grade Teachers.
4. The C&DSE shall take necessary action to engage Academic Instructors duly following the rules, norms relating to engaging Academic Instructors, remuneration etc., without giving scope for any legal problems.
5. The C&DE is also requested to furnish compliance report with necessary budget requirements as per norms.
6. These orders are issued with the concurrence of Finance (HR.I) Department vide UO No 2267/119/A3/HR.I/2014, Dt 26/8/2014.

**ADHAR SINHA**
PRINCIPAL SECRETARY TO GOVERNMENT FAC

***

**రాష్ట్ర విభజన తర్వాత పెన్షనర్ల మెడికల్ రీయింబర్స్‌మెంట్ చెల్లింపు వివరణ**

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**A B S T R A C T**

HM&FW Dept., - Medical reimbursement to the pensioner after bifurcation of the State of Andhra Pradesh - Certain clarification orders – Issued.

**HEALTH MEDICAL AND FAMILY WELFARE (I.1) DEPT**

**G.O.Ms.No. 121 Dated. 25-08-2014**

**Read the following:**

1. G.O.Ms.No.16, HM&FW (K1) Dept., dt.10-1-2001
2. G.O.Ms.No.74, HM&FW (K1) Dept., dt.15-3-2005
3. G.O.Ms.No.180, HM&FW(K1) Dept.,dt.11-5-2006
4. G.O.Ms.No.105, HM&FW (K1) Dept.,dt.9-4-2006
5. G.O.Ms.No.68, HM&FW (K1) Dept., dt.28-3-2011
6. G.O.Ms.No.103, HM&FW(K2) Dept.,dt.31-05-2014

***

**ORDER:**

In the Government order 1st read above, permission was accorded for all the retired Government employees and their dependents to avail the option of drawing medical reimbursement amount in the office where the employee last worked or in the District Office of the Department concerned where the retired employee has settled after his retirement.

2. Keeping in view the bifurcation, Government have issued orders, in the Government order 6th read above wherein it was ordered to adopt the following procedure in the matter of medical reimbursement of pensioners:-
   1. The medical reimbursement of pensioners shall be drawn from the HOD of the Sate where he is drawing his pension.
   2. After disbursement of medical reimbursement, the amount may be apportioned between the two States as was done in the case of pension and pensioner benefits.
3. Keeping in view of the above circumstances, Government after careful examination of the matter, hereby order that all the HODs of Andhra Pradesh and A.P. Secretariat, departments have to present the Medical Reimbursement bills to the Head Quarters Treasury of A.P. at Hyderabad in respect of pensioners of Andhra Pradesh who retired after appointed day of 02-06-2014 i.e., Class-IV employees and family pensioners of the deceased employees of Andhra Pradesh, while working after appointed day at Hyderabad. In respect of pensioners drawing pensions in districts, the earlier procedure as envisaged in para 5 of G.O.Ms.No.16, HM&FW (K1) Dept., dt.10-1-2001 shall be continued.
4. All Andhra Pradesh Secretariat Departments and all the Heads of the Departments shall take action accordingly in the matter.
5. This order issues with the concurrence of the Finance Department vide their U.O.No.34/Budget.II/2014, dated. 13-08-2014.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**L.V. SUBRAHMANYAM**
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

***

## ఉద్యోగుల బదిలీలపై నిషేధం సడలిస్తూ ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

PUBLIC SERVICES – Transfers of employees – Lifting of ban on transfers upto 30th September, 2014 – Instructions/ guidelines - Orders – Issued.

**FINANCE (DCM-II) DEPARTMENT**

**G.O.Ms.No.175 Dated: 19.08.2014**

**Read the following:-**

1) G.O.Ms.NO.119,Finance(DCM-III)Dept.,dt.17-5-2013.
2) Representation of A.P.N.G.O's Association, dt.5-8-2014 received on 16-8-2014.

* * *

ORDER

In the reference 1st read above, orders were issued imposing the ban on transfers except in respect of certain cases referred therein.

2. The Government after careful consideration hereby relax the ban on transfers immediately, subject to the following conditions.
   i) The departments are free to transfer all executive functionaries.
   ii) Those Ministerial staff who have completed 3 years at a Station be transferred. Station means place (City, Town, and Village) of actual working for the purpose of transfers and not office or institution.
   iii) Secretariat staff are excluded from the above.
   iv) The transfers of Teachers be done by following the method of counselling.
   v) The process of transfers shall be completed by 30th September.
   vi) Separate guidelines will be issued by the Medical &Health Department, Collegiate Education Department and Intermediate Education Department in case of transfer of specialist Doctors and Lecturers.
   vii) The ban on transfers will come into force with effect from 1st October,2014.
3. This order is available in the internet and can be accessed at the address http://www.goir.ap.gov.in

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**AJEYA KALLAM**

PRINCIPAL SECRETARY TO GOVERNMENT

***

## సిఆర్‌పిల మానిటరింగ్ సూచనలు

**PROCEEDINGS OF THE STATE PROJECT DIRECTOR, SARVA SHIKSHA ABHIYAN ANDHRAPRADESH,HYDERABAD**

**Present : Smt. V .Usha Rani, I.A.S.**

**Rc.No. 646/SSA/AP/AS/2014 Dt. 4-8-2014**

**Sub :** SSA-Andhra Pradesh, Hyderabad - Online monitoring of School visit report by CRPs, Sectorals, Child Info & Child Tracking System and other filed level functionaries - Certain Instructions for the year 2014-2015 - Issued - Reg.

** *

All the Project Officers of Sarva Shiksha Abhiyan and District Educational Officers in the state are informed that it is decided to monitor the Schoo Visit report, Child Info & Child Tracking System and other filed ievel functionaries by the Cluster Resource Persons, Sectorals tbrough onlioe from August, 20 14 onwards.

The daily visit report of DEO/MEOs, CRPs and Sectoral Officers is prepared. and annexed to these proceedings. The same are hosted in the web-site (childinfo.ssa.nic.in).

Accordingly, the Cluster Resource persons should visit the schools every day as ·per their job chart and complete all
schools in a month and they should upload their visit report ever); day. Further in Child In fo & Child Tracking System certain following new modules have been added in the Child Info Web Si te. All the concerned school HMs have to update the data emry in I st class· and TC issue process. These reports shall b"e monitored at mandai level by the concerned MEO and School Complex HM.

I. In School/New Admission
2. Out of School
3. Search for child (TC issued/dropout)
4. TC issue
5. Dropout
6. Update the student details (Class,Promotion,Medium etc.)

Similarly District Sectoral officers and other field level functionaries have to visit the schools as per their job chart. They should submit their visit report in the Web Site. These reports shall be monitored at District by the Project Officer. Based on the reports, the Project Officers should monitor the Sarva Shiksha Abhiyan activities under RTE Act. 2009.

Therefore the Project Officers are requested to issue necessary instructions to the Mandai Educational Officers and Cluster Resource Persons to follow the above guidelines and complete the data entry in I st class in Child Tracking System by lOth August 2014.

**Encl : Profonnas**

**For State Project Director**

***

## విద్యార్థులందరికీ ఆధార్‌తో అనుసంధానం గుర్తి

**PROCEEDINGS OF THE STATE PROJECT DIRECTOR, SARVA SHIKSHA ABHIYAN ANDHRA PRADESH, HYDERABAD**

**Present : Smt. V. Usha Rani, IAS**

**Rc.No. 646/SSA/AP/A8(C2)/2014 Dt. 6-8-2014**

**Sub :** SSA, Andhra Pradesh, Hyderabad - Updation of Aadhaar UID Number in Child Info web site- Certain Instructions - Issued - Reg.

* * *

A statement showing district wise and class wise data entry status.as on 6-8-20 14.(Child Info Web Site) js enclosed herewith. As per the status, the details of 54,98,548 children studying up to I Oth class were entered in Child Info Web Site.

It is noticed that Aadhaar UID Number was not entered in some cases. In view of this, all the District Educational Officers and Project Officers of Sarva Shiksha Abhiyan in the state are requested to issue necessary instructions to all the Mandai Educational Officers/Head Masters and other field level functionaries concerned to get Aadhaar UID Number entered for all children and complete the data entry of all new admissions of all schools in the state by the end of August, 2014.

They are further requested to personally supervise the · data entry and have a through review on this item of work in regul ar intervals so as to ensure completion of entry of

Aadhaar UID Number by this month end. They are also requested to monitor the implementation of various Government schemes viz. , Mid-Day-Meal, Distribution of Uniforms, Distribution of Text Books etc ., through child Info Web Site link, as a lot of misuse can be avoided in irnplementation.

**Encl : District wise and class wise data entry status report as on 6.8.20 14**

**State Project Director**

***

### పాఠశాలల నూతన టైమింగ్స్‌పై డైరెక్టర్ గారి ఉత్తర్వులు

| From | To |
|---|---|
| Smt. V.Usha Rani, IAS<br>State Project Director<br>APSSA and Commissioner &<br>Director of SE (FAC) AP Hyd. | All the District Educational Officer, All Regional Joint Directors, A.P. State |

**Lr.No.141/B1/SECRT/2014** **Dt.11.08.2014**

**Sub :** School Education - RTE - New School Timings - Certain Instruction issued to follow strictly to function schools as per new timings - Orders issued - Reg.

**Ref :** 1. Lr.No.1/D1/C&T/SCERT/2013, Dt.16.04.2013 of the Director SCERT/AP, Hyd.

2. High Court directions regarding school timings during Sept.25th, 2013.

****

In the reference cited the Director, SCERT has submitted school timings and details of the periods for Primary, Upper Primary and High Schools in terms of the propositions of RTE Act. All the DEOs are hereby instructed to adapt the school timings and also academic calendar proposed by Director, SCERT. As per the provisions of the RTE Act it shall be ensured that no school works beyond school hours. It shall also be ensured that private schools do not function more than working hours prescribed by the Director SCERT though the timings can vary depending on the local situation. In case of any difficulty in maintaining the school timings prescribed for Government / ZP Schools, specific proposals can be submitted by the DEO for relaxing. In case of any specific reasons like non-availability of APSRTC buses or remotness of the area etc., such proposals can be separately examined.

**Yours faithfully**

**State Project Director, SSA & Commissioner & Director of SE (FAC), A.P.Hyd.**

***

# Annexure

## Time Table suggested as per RTE

1. Primary: From 9.00 AM to 4.00 PM
2. Upper Primary: From 9.00 AM to 4.30 PM (Primary School children will leave by 4.00PM)
3. High Schools : From 9.00 AM to 4.30 PM

The Headmasters should follow the timetable given below.

**1. Primary Schools**

| Prayer | I Period | II Period | Interval | III Period | IV Period | Lunch | V Period | VI Period | Interval | VII Period | VIII period |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 9.00 - 9.15 | 9.15 - 10.00 | 10.00 - 10.40 | 10.40 - 10.50 | 10.50 - 11.30 | 11.30 - 12.10 | 12.10 - 1.10 | 1.10 - 1.50 | 1.50 - 2.30 | 2.30 - 2.40 | 2.40 - 3.20 | 3.20 - 4.00 |

**2. Upper Primary schools**

| Prayer | I Period | II Period | Interval | III Period | IV Period | Lunch | V Period | VI Period | Interval | VII Period | VIII period | IX period |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 9.00 - 9.15 | 9.15 - 10.00 | 10.00 - 10.40 | 10.40 - 10.50 | 10.50 - 11.30 | 11.30 - 12.10 | 12.10 - 1.10 | 1.10 - 1.50 | 1.50 - 2.30 | 2.30 - 2.40 | 2.40 - 3.20 | 3.20 -4.00 | 4.00 – 4.30 |

**3. High Schools**

| Prayer | I Period | II Period | III Period | Interval | IV Period | V Period | Lunch | VI Period | VII period | Interval | VIII period | IX period |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 9.00 - 9.15 | 9.15 - 10.00 | 10.00 - 10.40 | 10.40 - 11.20 | 11.20- 11.30 | 11.30 - 12.10 | 12.10 - 12.50 | 12.50 - 1.40 | 1.40 - 2.20 | 2.20 - 3.00 | 3.00 - 3.10 | 3.10 – 3.50 | 3.50 – 4.30 |